


'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 300

ఆదివారం   21-1-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




రంగనాథుని సేవలో మోదీ

తమిళనాడు శ్రీరంగంలోని ప్రఖ్యాత రంగనాథ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ప్రధాని. -6లో



సోరెన్‌పై ఈడీ ప్రశ్నల వర్షం

మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ సీఎంను 7 గంటలపాటు ప్రశ్నించిన అధికారులు. -6లో


శ్రీరాముడికి పలుకుదాం స్వాగతం
అయోధ్యలోని ప్రతీ వీధిని అలంకరిద్దాం
శిరస్సు వంచి నమస్కరిస్తాడు
దేశంలోని ప్రతీ బాహుబలి
దేశ ప్రజలందరికీ హృదయపూర్వక
అభినందనలు మరియు శుభాకాంక్షలు
A quality product from
PAN BAHAR
Bahubali
PAN MASALA
NO TOBACCO NICOTINE
www.panbahar.in
CHEWING OF PAN MASALA IS INJURIOUS TO HEALTH. NOT FOR MINORS

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

'ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలి. అందుకు సంక్షేమ పథకాలు పెద్దన్న పాత్ర పోషించాలి'

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 7.00   సంపుటి: 16   సంచిక: 300

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

అయోధ్య భక్తజన సంద్రం

బాలరాముడి ప్రాణప్రతిష్ఠ రేపే



అయోధ్య.... ఆ పేరు వింటేనే ఆధ్యాత్మిక పరవశం... భవ్యమైన దివ్య మందిరంలోకి రామచంద్ర ప్రభువు వేంచేయబోతున్నాడు. భక్తకోటి ఆర్తి తీరేలా రేపు బాలరాముడిగా తొలి దర్శనభాగ్యం కలిగించబోతున్నాడు.

'సాక్షి' ప్రత్యేక కథనాలు - ఫ్యామిలీ పేజీల్లో



శోభాయమానం.. రామమయం 6లో

మసకబారిన 'చంద్రుడు'

- చంద్రబాబు నాయకత్వ పటిమపై టీడీపీ నాయకులు, కేడర్‌లో తగ్గిన నమ్మకం
- జనసేనతో పొత్తూ ఫలించని వైనం
- అభ్యర్థులు దొరక్క చంద్రబాబు మల్లగుల్లాలు 4లో

ఫ్యాక్ట్‌చెక్

రామోజీ గొంతులో చేప ముల్లు 10లో

- పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా ఫిష్ ఆంధ్ర ఔట్‌లెట్స్
- అయినా.. రామోజీ కబోది రాతలు



ఆర్థిక చక్రానికి ఆసరా

చేయూత, ఆసరా, సున్నా వడ్డీ పథకాలతో అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబన



- పాడి పశువులు, కిరాణ, ఫ్యాన్సీ, వస్త్ర దుకాణాలతో స్వయం ఉపాధి
- పేద మహిళలకు ఆత్మగౌరవం.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకూ ఊతం
- 79 లక్షల మంది పొదుపు మహిళల జీవితాల్లో సమూల మార్పులు
- 2019 అసెంబ్లీ ఎన్నికల నాటికి పొదుపు సంఘాల అప్పులు రూ.25,570.80 కోట్లు
- ఆ మొత్తం 4 విడతల్లో మహిళలకు నేరుగా అందజేసిన సీఎం వైఎస్ జగన్
- 99.83% మంది సకాలంలో రుణాల చెల్లింపు.. తద్వారా మరింత ఎక్కువ రుణాలిచ్చిన బ్యాంకులు
- గత 56 నెలల్లో రూ.1,54,929.92 కోట్ల రుణాలు
- ఈ రుణాలపై వడ్డీ భారం కూడా భరిస్తున్న ప్రభుత్వం
- వెరసి కుటుంబాల ఆదాయం పెంచుకోవడంపై మహిళల దృష్టి
- 54 శాతం పొదుపు మహిళలకు ఏటా రూ.60 వేలు అదనపు ఆదాయం
- చంద్రబాబు మోసంతో చతికిలపడిన డ్వాక్రా వ్యవస్థ.. తిరిగి గాడిలో పెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- ఎల్లుండి నాలుగో విడత ఆసరా పంపిణీ

2లో

ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

మేకల పెంపకంతో చక్కని ఉపాధి



ఒకప్పుడు మా లాంటి గిరిజన మహిళలు వ్యవసాయ పనులతో పాటు కొండలపై నుంచి తెచ్చుకునే కర్రలను అమ్ముకొని కుటుంబానికి ఆసరాగా నిలిచేవాళ్లం. భర్త సంపాదన చాలక కుటుంబం పోషణ ఎంతో భారంగా ఉండేది. ఇంటిల్లిపాదీ కష్టపడినా ఆదాయం మాత్రం కష్టానికి తగినట్లుగా ఉండేది కాదు. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఏటా రూ.18,750 వస్తోంది. ఈ పథకం మా కుటుంబానికి ఎంతో మేలు చేసింది. మూడేళ్లుగా వస్తున్న సాయంతో మేకలు కొనుగోలు చేసి, శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం నవరగోపాలపురంలో వాటిని పెంచుతున్నా. దీనికి తోడు వైఎస్సార్ ఆసరా కింద ఇప్పటి వరకు రూ.36 వేలు వచ్చింది. ఈ సొమ్ము కూడా పెట్టుబడికి ఉపయోగపడింది. మేకల పెంపకం వల్ల ఆదాయం బాగుంది. వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500 చొప్పున అందుతోంది. దీనిని వ్యవసాయానికి పెట్టుబడిగా వాడుకుంటున్నాం. నాకో కుమారుడు. వాడు వ్యవసాయ కూలి. వాడి కుమార్తె టెక్కలి జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. ఆమెకు అమ్మ ఒడి పథకం కింద ఏటా రూ. 15 వేల వంతున మా కోడలు ఖాతాలో జమవుతోంది. నా భర్తకు వృద్ధాప్య పింఛన్ వస్తోంది. నా కోడలి పేరున జగనన్న కాలనీలో ఇల్లు మంజూరైంది. ఇల్లు నిర్మాణ దశలో ఉంది. ఇప్పుడు మా కుటుంబం హాయిగా జీవనం సాగిస్తోంది.

– చింతపల్లి పెంటమ్మ, నవరగోపాలపురం
(ఎల్.వి.రమణ, విలేకరి, టెక్కలి)

ప్రభుత్వ పథకాలే మా జీవనాధారం



దివ్యాంగురాలినైన నాతో పాటు 70 ఏళ్ల వయస్సున్న మా అమ్మ ఉంటోంది. ఏలూరు జిల్లా నూజివీడులో చిన్నపాటి కూలి పనులు చేసుకుంటూ మా అమ్మను కంటికి రెప్పలా చూసుకోవడానికి చాలా అవస్థలు పడుతున్నా. ఈ సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మాలాంటి పేదలను ఆదుకుంటోంది. నాకు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఏటా రూ.18,750 చొప్పున అందిస్తోంది. దీంతో కుటుంబ అవసరాలను తీర్చుకుంటున్నాం. జీవనానికి ఈ పథకం ద్వారా వస్తున్న డబ్బు ఎంతో తోడ్పడుతోంది. దీనికి తోడు ప్రభుత్వం నాకు దివ్యాంగ పింఛన్ కింద రూ.3 వేలు ఇస్తుండగా, మా అమ్మకు వద్ధాప్య పింఛను వస్తోంది. రేషన్‌కార్డు ద్వారా ఇద్దరికీ అవసరమైన బియ్యం, ఇతర సరుకులు అందుతున్నాయి. మా అమ్మకు అవసరమైన బీపీ, సుగర్ మందులతో పాటు బీ కాంప్లెక్స్, మోకాళ్ల నొప్పులకు సంబంధించిన మందులు ప్రతి నెలా విలేజ్ క్లినిక్‌లో ఉచితంగా అందిస్తున్నారు. అవసరమైనప్పుడు రక్త పరీక్షలను సైతం చేస్తున్నారు. ఇప్పుడు మా జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేదు.

– జె.రమాప్రభ, నూజివీడు, ఏలూరు జిల్లా
(ఉమ్మా రవీంద్రరెడ్డి, విలేకరి, నూజివీడు)

జగనన్న దీవెన వల్లే ఉద్యోగం



ఈ రోజు నేను బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం చేస్తున్నానంటే ఈ ప్రభుత్వం దయే. మా నాన్న ఇప్పిలి అప్పారావు ఆటో డ్రైవర్. అమ్మ గృహిణి. తమ్ముడు మురళీకృష్ణ ఐటీఐ చదువుతున్నాడు. నాన్న విశాఖ జిల్లా పెందుర్తిలో ఆటో నడుపుతూ మా కుటుంబాన్ని పోషిస్తున్నారు. మా చదువులు, ఇతరత్రా అవసరాలకు దాదాపు రూ.5 లక్షల వరకు అప్పులు చేయాల్సి వచ్చింది. అదే సమయంలో నా డిప్లమో పూర్తయింది. ఈ–సెట్‌లో 600వ ర్యాంక్ సాధించాను. రెండో కౌన్సెలింగ్‌లో సీటు వచ్చింది. అయితే ఫీజు ఎక్కువ కట్టాల్సి రావడం.. చంద్రబాబు ప్రభుత్వం తీరు వల్ల రూ.35 వేలు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామనడంతో ఇక చదువు మానేద్దామని నిర్ణయించుకున్నా. అదే సమయంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడం.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా చెల్లిస్తామని ప్రకటించడంతో 2019లో బీటెక్‌లో చేరాను. అనుకున్నట్లుగానే సమయానికి జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా దాదాపు రూ.2.50 లక్షలు అందించారు. సొంత అన్నయ్యే నా చేయి పట్టుకుని చదివించిన అనుభూతి కలుగుతోంది. ఇప్పుడు ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. రానున్న రోజుల్లో గ్రూప్స్/సివిల్స్‌కి ప్రిపేర్ అవుతాను. వైఎస్ జగన్ సీఎంగా దీర్ఘకాలం కొనసాగితే మాలాంటి వారు ఎంతో మంది ఉన్నత స్థాయికి చేరుకోగలమన్న నమ్మకాన్ని కలిగించారు. మా అమ్మకు ఆసరా, నాన్నకు వాహన మిత్ర పథకం ద్వారా లబ్ధి కలిగింది.

– ఇప్పిలి అప్పలరాజు, ఇప్పిలివానిపాలెం, పెందుర్తి
(నమ్మంగి భాస్కర్, విలేకరి, పెందుర్తి)

ఆర్థిక చక్రానికి ఆసరా

చేయూత, ఆసరా, సున్నా వడ్డీ పథకాలతో అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబన

'మహిళ బాగుంటే కుటుంబం బాగుంటుంది. కుటుంబం బాగుంటే గ్రామం బాగుంటుంది. గ్రామం బాగుంటే రాష్ట్రం బాగుంటుంది' అనే సూత్రంపైనే ఏ రాష్ట్ర ప్రగతి అయినా ఆధారపడి ఉంటుంది. 2019 ఎన్నికలకు ముందే ప్రతిపక్ష నేతగా ఈ సూత్రాన్ని బలంగా నమ్మిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే ఆ దిశగా వడివడిగా అడుగులు ముందుకు వేశారు. నా అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారతే ప్రధాన లక్ష్యమని చెబుతూ మేనిఫెస్టోలో చెప్పినట్లు వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారు. ఈ మూడు పథకాల ద్వారా అందిన రూ.38,273.95 కోట్ల (తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు) సొమ్ముతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు సొంత వ్యాపారాలు ప్రారంభించి, ఆర్థిక కష్టాల సుడిగుండం నుంచి తమ కుటుంబాలను ఒడ్డున పడేశారు. వెరసి బ్యాంక్ లావాదేవీలు ఊపందుకున్నాయి. గ్రామీణ ఆర్థిక చక్రం వేగంగా తిరిగింది. రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకుపోతోంది.

ఎల్లుండి నుంచి ఆఖరి విడత 'వైఎస్సార్ ఆసరా'

గత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగిన 2019 ఏప్రిల్ 11 తేదీ నాటికి రాష్ట్రంలో 78,94,169 మంది పొదుపు మహిళల పేరిట బ్యాంకుల్లో రూ.25,570. 80 కోట్లు అప్పు ఉండగా.. అందులో ఇప్పటికే మూడు విడతల్లో రూ.19,175.97 కోట్లు వైఎస్ జగన్ ప్రభుత్వం ఆయా మహిళలకు చెల్లించింది. మిగిలిన రూ.6,394.83 కోట్ల మొత్తాన్ని ఆఖరి నాలుగో విడతగా మంగళవారం నుంచి నేరుగా వారికే చెల్లించబోతోంది. అనంతపురం జిల్లా ఉరవకొండ కేంద్రంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

సాక్షి, అమరావతి : వెయ్యి కాదు.. లక్ష కాదు.. ఏకంగా 79 లక్షల మంది పొదుపు సంఘాల మహిళల జీవితాల్లో సమూల మార్పులకు, వారి ఆత్మగౌరవానికి వైఎస్ జగన్ ప్రభుత్వం బాసటగా నిలిచింది. వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ పథకాల ద్వారా వారి ఆర్థిక కష్టాలు తీర్చింది. అంతటితో ఆగకుండా వారు సొంతంగా వివిధ వ్యాపారాలు ప్రారంభించేలా చేయి పట్టుకుని నడిపించింది. పాడి పశువులు, మేకలు, గొర్రెల పెంపకానికి ఊతం అందించింది. అన్ని రకాలుగా ప్రభుత్వం నుంచి అందిన సహకారంతో అక్కచెల్లెమ్మలు సొంత కాళ్లపై నిలబడగలిగారు. సరిగ్గా 2019 ఎన్నికలకు ముందు వరకు రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళల పరిస్థితి అగమ్యగోచరం. డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు.. తీరా గద్దెనెక్కాక ఆ హామీని తుంగలో తొక్కారు. దీంతో ఆ సంఘాలన్నీ అప్పుల్లో కూరుకుపోయాయి. వీరి దుస్థితిని తన పాదయాత్రలో గమనించిన వైఎస్ జగన్.. గత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగిన 2019 ఏప్రిల్ 11 తేదీ నాటికి



రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళల పేరిట బ్యాంకుల్లో ఉన్న రూ.25,570.80 కోట్ల అప్పును మనందరి ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు. 'ఆసరా' పథకం పేరుతో నాలుగు విడతల్లో చెల్లిస్తామని చెప్పారు. ఆ మాట మేరకు ఇప్పటికే మూడు విడతలుగా రూ.19175.97 కోట్ల సొమ్ము చెల్లించారు. దీనికి తోడు చేయూత పథకం కింద రూ.14,129 కోట్లు లబ్ధి చేకూర్చారు. సున్నా వడ్డీ పథకం కింద రూ.4,969 కోట్లు ఇచ్చారు. మొత్తంగా రూ.38,274 కోట్లు లబ్ధి కలిగించారు. తద్వారా ఇప్పుడు ఆ పేదింటి పొదుపు సంఘాల మహిళలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకే ఆసరాగా నిలిచే స్థాయికి ఎదిగారు. ఐదేళ్ల క్రితం బ్యాంకుల వద్ద ఎన్‌పీఏలుగా ముద్రపడిన లక్షలాది పొదుపు సంఘాలు నేడు బలపడ్డాయి. గత చంద్రబాబు ప్రభుత్వం మధ్యలో ఆపేసిన సున్నా వడ్డీ పథకాన్ని తిరిగి అమలు చేస్తూ.. సకాలంలో బ్యాంకులకు రుణాలు చెల్లించే పొదుపు సంఘాల రుణాలపై వడ్డీ డబ్బులను ప్రభుత్వమే ఏ ఏడాదికి ఆ ఏడాదే చెల్లిస్తుండడంతో ఇప్పుడు వందకు 99.83 శాతం పొదుపు మహిళలు అప్పును సకాలంలో చెల్లిస్తున్నారు. దీంతో పొదుపు సంఘాల మహిళలకు చాలా తక్కువ వడ్డీకే ఎంతైనా రుణం ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తున్నాయి. 2019 జూన్ నుంచి ఇప్పటి వరకు గత 56 నెలల కాలంలో రూ.1,54,929.92 కోట్లు బ్యాంకులు పొదుపు సంఘాల మహిళలకు రుణాలుగా అందజేశాయి. 83 శాతం సంఘాలు రూ.ఐదు లక్షలకు పైబడే రుణాలు తీసుకోగలిగాయి. అంటే దాదాపు ప్రతి పొదుపు సంఘం మహిళ గత 56 నెలల కాలంలో ఏడాదికి దాదాపు రూ.50 వేల చొప్పున కొత్త రుణం అందుకోగలిగారు. తీసుకున్న అప్పును కూడా మహిళలు తమ కుటుంబ ఆదాయాలు పెంచుకోవడానికే ఉపయోగించుకుంటున్నారు.

54 శాతం మందికి అదనంగా రూ.60 వేల ఆదాయం

పొదుపు సంఘాల మహిళల ఐదేళ్ల క్రితం నాటి మొత్తం అప్పు రూ.25,570.80 కోట్ల అప్పును వైఎస్సార్ ఆసరా పథకంలో నాలుగు విడతల్లో నేరుగా అందజేయడంతో పాటు ఆ డబ్బులను మహిళలు దేనికైనా ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించింది. దీనికి తోడు అదనంగా పెద్ద ఎత్తున బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడంతో రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో గత 56 నెలల కాలంలో వ్యాపారాలు బాగా పెరిగాయి. పేద కుటుంబాల్లో టర్నోవర్ పెరిగింది. దీంతో గ్రామాల్లో రూ.వందకు నెలకు రూ.2 లేదా రూ.3 వడ్డీ వ్యాపారాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. లక్షల పేద కుటుంబాల్లో ఇటీవల కొత్తగా ఎలాంటి అప్పులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ పిల్లలకు మంచి ఉన్నత చదువులు చెప్పిస్తున్నారు. చాలా కుటుంబాలు అప్పు తీసుకొనే అవసరం లేకుండానే వ్యవసాయ పెట్టుబడులు మ కూర్చుకోగలుగుతున్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 89.29 లక్షల మంది మహిళలు పొదుపు సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతుండగా.. వారిలో సగానికి పైగా అంటే 54 శాతం మంది మహిళల నెల వారీ సరాసరి స్థిర ఆదాయం రూ.5 వేలకు పైనే అదనంగా పెరిగింది. అంటే ఏడాదికి రూ.60 వేలకు పైబడి అదనపు ఆదాయం చేకూరుతోంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఇటీవల దేశ వ్యాప్తంగా పొదుపు సంఘాల మహిళల జీవనోపాధుల స్థితిగతులపై నిర్వహించిన ఓ సర్వేలోనే ఈ విషయాలు వెలుగు చూశాయి. రాష్ట్రంలో 14,01,519 మంది పేదింటి పొదుపు సంఘాల మహిళలు ఏటా కనీసం లక్ష రూపాయల చొప్పున స్థిర ఆదాయం పొందుతూ కొత్తగా లక్షాధికారులుగా మారిపోయారు. 31,04,314 మంది పేదింటి పొదుపు మహిళలు నెలవారీ రూ.5 వేల నుంచి రూ.8 వేల మధ్య ఆదాయం పొందుతూ ఏడాదికి రూ.60 వేల నుంచి రూ.లక్ష మధ్య ఆదాయం పొందుతున్నారు.

పెట్టుబడి పెట్టగలిగేలా ప్రోత్సాహం

ప్రపంచంలోనే ఎక్కువ జనాభాకు తోడు పేదరికం కలిగిన మన దేశం ఆర్థికాభివృద్ధిలో ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడే స్థాయికి చేరుకోవాలంటే ప్రజల్లో పెట్టుబడి పెట్టగలిగే స్థాయి పెరగాలి. అంటే ఆ పెట్టుబడి ఏదో రూపంలో వారికి అందాలి. తద్వారానే దేశ ఆర్థికవృద్ధి చక్రం ముందుకు కదులుతుంది. ఈ ప్రక్రియలో ప్రభుత్వాల నుంచే ప్రత్యేకించి పేద ప్రజలకు రకరకాల రూపాల్లో డబ్బులు చేరాల్సి ఉంటుంది. ఈ పరంపరలోనే రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మహిళలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుస్తున్నారు. తద్వారా వారు ఆ డబ్బులను పూర్తి స్థాయిలో తమ కుటుంబ ఆదాయం పెంచే మార్గాల్లో తిరిగి పెట్టుబడి పెట్టేలా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుంటూ తమ కుటుంబ స్థిర ఆదాయాలు పెంచుకోవడానికి వినియోగించుకుంటున్నారు. వెరసి రాష్ట్ర ఆర్థికాభివృద్ధి పెరుగుదలలో భాగస్వాములవుతున్నారు.

– ఆచార్య ఎం.ప్రసాదరావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్

స్థిర ఆదాయం పొందేలా జీవనోపాధి

వ్యాపారం	కుటుంబాల సంఖ్య
కిరాణా దుకాణాలు	1,27,174
బట్టలషాపులు	56,580
డెయిరీ (గేదెలు, ఆవులు)	3,80,466
మేకలు, గొర్రెల పెంపకం	1,34,514
కోళ్ల పెంపకం	1,37,826
చేయూత మార్టులు భాగస్వాములు	3,60,000
చేపల పెంపకం	10,580
ఫుడ్ ప్రాసెసింగ్, సంబంధిత వ్యాపారాలు	20,989
వ్యవసాయ అనుబంధ యూనిట్లు	3,95,469
ఇతర జీవనోపాధులు	2,13,970

నాడు బాబు హామీ నమ్మి దివాలా

2014 అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళల పేరిట బ్యాంకుల్లో రూ.14,203.58 కోట్ల మేర అప్పులున్నాయి. ఆ ఎన్నికలకు నాలుగైదు నెలల ముందు నుంచే.. 'తెలుగుదేశం పార్టీ డ్వాక్రా రుణ మాఫీ చేస్తుంది.. బ్యాంకుల్లో డ్వాక్రా రుణాలను ఎవరూ చెల్లించొద్దు.. బ్యాంకుల్లో కుదువ పెట్టిన మీ బంగారాన్ని విడిపించేస్తాం' అని చంద్రబాబు ఊరూరా ప్రచారం చేశారు. అంతకు ముందు వరకు కిస్తీల రూపంలో సకాలంలో బ్యాంకులకు రుణాలు చెల్లించే అలవాటు ఉన్న లక్షలాది మంది మహిళలు చంద్రబాబు మాటలు నమ్మి బ్యాంకులకు కిస్తీలు చెల్లించడం మానేశారు. మాయ మాటలు చెప్పిన అధికారంలోకి వచ్చాక ఐదేళ్ల కాలంలో చంద్రబాబు ఒక్క రూపాయి కూడా రుణ మాఫీ చేయలేదు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో సంబంధిత శాఖ మంత్రిగా ఉన్న పరిటాల సునీతనే అసెంబ్లీలో తమ (టీడీపీ) ప్రభుత్వం డ్వాక్రా రుణ మాఫీ అమలు చేయలేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా వెల్లడించారు. దీంతో పొదుపు సంఘాల మహిళలందరూ అప్పట్లో తీసుకున్న బ్యాంకు రుణాలకు వడ్డీలపై వడ్డీలు పెరిగిపోయాయి. పేద మహిళలందరూ కోలుకోలేనంతగా అప్పుల ఊబిలో కూరుకుపోయారు. సాధారణంగా గ్రామాల్లో ఎవరి దగ్గరైనా అప్పు తీసుకుని చెల్లించకపోతే దివాలా తీశారని ప్రచారం చేస్తుంటారు.. అలా, అప్పుడు బ్యాంకుల్లో అప్పులు ఉన్న మహిళలు ప్రతి ఐదుగురిలో ఒకరిని బ్యాంకులు ఎన్‌పీఏ (నాన్ పెర్‌ఫార్మింగ్ అసెట్ – ఒక రకంగా దివాలా) జాబితాలో పెట్టాయి.

ఓటు ఫ్రమ్ హోం

80 ఏళ్లు పైబడిన వారు, దివ్యాంగులకు వెసులుబాటు

- పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని వారికి అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం
- ఇప్పటికే పలు రాష్ట్రాల ఎన్నికల్లో విజయవంతంగా అమలు
- ఇప్పుడు ఏపీలోనూ అమలుకు చర్యలు



సాక్షి, నరసరావుపేట: చేతికర్ర సాయంతో ఓ దివ్యాంగుడు.. ఆటోలో ఓ ముసలవ్వ.. ఇలా అనేక మంది ఎన్నికల కేంద్రాలకు వచ్చి ఓటు వేసేందుకు పడే తిప్పలు గతంలో కనిపించేవి. కేంద్ర ఎన్నికల సంఘం ఇలాంటి వారి కష్టాలకు చెక్ పెట్టింది. 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40%కి మించి వైకల్యం ఉన్న వారు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని సీఈసీ ఇప్పటికే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేసింది. ఇప్పుడు ఏపీలోనూ అమలుకు చర్యలు చేపట్టింది. పోస్టల్ బ్యాలెట్ తరహాలోనే.. ఇంటి నుంచి ఓటు వేయడానికి కూడా ముందుగానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 80 ఏళ్ల పైబడి వయసు ఉన్నవారు, దివ్యాంగులు ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ఐదు రోజుల ముందే 12డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వీటిని ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు పరిశీలిస్తాయి. అర్హులైన వారికే 'ఓటు ఫ్రమ్ హోం'కు అవకాశం కల్పిస్తాయి. బూత్ లెవల్ అధికారి కూడా ఇంటి నుంచే ఓటు వేయడానికి అర్హులైన వారిని సంప్రదించి.. వారి ఆసక్తికి అనుగుణంగా దరఖాస్తు చేయిస్తారు.

పోలింగ్ బూత్ తరహా ఏర్పాట్లు

ఇంటి నుంచే ఓటు వేసే కార్యక్రమానికి కూడా సాధారణంగా పోలింగ్ కేంద్రంలో మాదిరిగానే జాగ్రత్తలు తీసుకుంటారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేస్తారు. ఓటు ఎవరికి వేశారో బయటకు రాదు. పోలింగ్ సిబ్బందితో పాటు ఆయా పార్టీలకు సంబంధించిన ఏజెంట్లు కూడా వారి వెంట ఉంటారు. ఇంటి నుంచి ఓటు వేయటానికి ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు, ఎంత మందికి ఓటు హక్కు కల్పించారనే వివరాలను అన్ని రాజకీయ పార్టీలతో పాటు పోటీలో ఉన్న అభ్యర్థులకు కూడా ఎన్నికల సిబ్బంది సమాచారమిస్తారు. వయో వృద్ధులు, దివ్యాంగులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారులు కోరారు.

మంచి అవకాశం...



80 ఏళ్లు నిం.డిన మా లాంటి వారు పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేయాలంటే ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని గుర్తించి ఎన్నికల సంఘం ఇంటి వద్ద నుంచే ఓటు వేయడానికి అవకాశం కల్పించడం సంతోషంగా ఉంది. దీని వల్ల ఓటింగ్ శాతం కూడా పెరిగే అవకాశముంది.

– యెన్నం వెంకట నర్సిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఉప్పలపాడు, పల్నాడు జిల్లా

విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం



పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేక కొంత మంది తమ విలువైన ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నారు. దీనిని సరిచేసేందుకు ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పించింది. ఈ విధానం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయవంతమైంది. మన రాష్ట్రంలో అమలు చేసేందుకు కూడా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ విధానాన్ని అర్హులైన వారు వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం.

– ఎల్ శివశంకర్, పల్నాడు జిల్లా కలెక్టర్

ఏపీలో సచివాలయ వ్యవస్థ అద్భుతం

- ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రశంసనీయం
- ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో ఉన్నాయి
- సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న పథకాలు చాలా బాగున్నాయి
- మా రాష్ట్రాల్లోనూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తాం
- చంద్రగిరి నియోజకవర్గంలో పలు రాష్ట్రాల అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యటన



ఏపీలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్న ఆనంద్

చంద్రగిరి(తిరుపతి జిల్లా): 'దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ ఒక అద్భుతం. ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లకుండా తమ గ్రామ పరిధిలోనే... అది కూడా ఇంటి వద్దనే ప్రభుత్వ సేవలు అందిస్తున్న సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం. మా రాష్ట్రాల్లో కూడా ఇలాంటి వ్యవస్థల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందిస్తాం..' అని వివిధ రాష్ట్రాల అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పారు. 'హెల్తీ విలేజ్' కార్యక్రమంలో భాగంగా పలు రాష్ట్రాలు, కేంద్ర ప్రాంత పాలితాల అధికారులు, ప్రజాప్రతినిధులు 3 బృందాలుగా ఏర్పడి శనివారం చంద్రగిరి నియోజకవర్గంలో పర్యటించారు. చంద్రగిరి మండలంలోని తొండవాడ పంచాయతీలో ఛండీగఢ్, జమ్ము–కశ్మీర్, పంజాబ్, హరియాణ, రాజస్థాన్, కేరళకు చెందిన 49 మంది ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించారు. వారికి స్థానిక సర్పంచ్ మల్లం దీపిక, సింగల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి స్వాగతం పలికారు. తిరుపతి రూరల్ మండలం తనపల్లిలో అస్సోం, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, త్రిపుర, కర్ణాటక, సిక్కిం రాష్ట్రాల ప్రతినిధులు 47మంది, చెర్లోపల్లి గ్రామంలో ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్ , తెలంగాణకు చెందిన 48మంది ప్రతినిధులు పర్యటించారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకే సెంటర్, వెల్‌నెస్ సెంటర్ ఎస్‌డబ్ల్యూపీసీ, ప్రభుత్వ పాఠశాలలు వంటి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు చాలా బాగున్నాయని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారని, మౌలిక సదుపాయాలతోపాటు డిజిటల్ క్లాసులు, ట్యాబుల ద్వారా విద్యాబోధన ఒక అద్భుతమని చెప్పారు. అమ్మఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో ప్రతి ఏడాది నగదు జమ చేసి విద్యను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్‌వాడీలు, పాఠశాలలు ఆరోగ్య కేంద్రాల పనితీరు చాలా గొప్పగా ఉందని చెప్పారు. తొలుత నిర్వహించిన సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఆనంద్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. తొండవాడ పంచాయతీలో పర్యటించిన బృందం వెంట ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రాను అనుసరిస్తాం

- ఇక్కడ అమలవుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం
- బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం ప్రశంస



ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న బృందం

సాక్షి, అమరావతి: ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహారం, ఆహార భద్రత, మహిళా, రైతు సాధికారతకు ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం ప్రశంసించింది. ఇక్కడ అమలవుతున్న కార్యక్రమాల నుంచి తాము ఎంతో స్ఫూర్తి పొందామని, తమ దేశంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు అమలు చేస్తామని ప్రకటించింది. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల అమల్లో మహిళా సంఘాలు పోషిస్తున్న పాత్ర అద్భుతమని తెలిపింది. రాష్ట్ర పర్యటనలో భాగంగా బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం సభ్యులు మొహమ్మద్, రఫీకుల్ ఇస్లాం, తాఫిక్ హుస్సేన్ షా చౌదురి, ఆఫ్రిన్ సుల్తానా, కపిల్‌కుమార్ పాల్, శంసాద్ ఫర్హానా, ఏకేఎం జహీరుల్ ఇస్లాంలు శనివారం ఏలూరు జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటించారు. న్యూట్రీ గార్డెన్స్, కిచెన్ గార్డెన్స్‌ను సందర్శించారు. పెదవేగి మండలం జనార్దనవరంలో మిచాంగ్ తుపానుపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. చిరుధాన్యాలు, పోషక విలువలు కలిగిన దినుసులతో తయారు చేసిన పిండి పదార్థాలతోపాటు, ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన ఆకుకూరలు, కాయగూరలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, వాటి తయారీ గురించి తెలుసుకున్నారు. రైతు సాధికార సంస్థ థిమాటిక్ లీడ్ అరుణ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల అర్జీలు సకాలంలో పరిష్కారం


ఉత్తర్వులు జారీ చేసిన ఆర్టీసీ



సాక్షి, అమరావతి: ఆర్టీసీ ఉద్యోగుల సర్వీసు నిబంధనలు, క్రమశిక్షణ చర్యలపై అప్పీళ్ల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగుల డిమాండ్లపై సానుకూలంగా స్పందిస్తూ వారి అర్జీల పరిష్కారానికి విధి విధానాలను ఖరారు చేసింది. ఈమేరకు ఆర్టీసీ రీజినల్ మేనేజర్లకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జారీ చేసిన ఆదేశాలిలా ఉన్నాయి..

- ▲ ఉద్యోగులకు ఇంక్రిమెంట్లను సకాలంలో మంజూరు చేయాలి
- ▲ క్రమశిక్షణ చర్యలపై అర్జీలను వెంటనే పరిష్కరించాలి
- ▲ సిక్ లీవుకు సంబంధించిన జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా మంజూరు చేయాలి
- ▲ ఉద్యోగులపై దాడికి పాల్పడ్డవారిపై సత్వరం కఠిన చర్యలు తీసుకునేలా పర్యవేక్షించాలి
- ▲ కేఎంపీఎల్, ఈపీకేలపై ఉద్యోగులను కౌన్సెలింగ్‌కు పంపించడం నిలిపివేయాలి
- ▲ తక్కువ రాబడి వచ్చే బస్ షెడ్యూళ్లను రీ షెడ్యూల్ చేయాలి
- ▲ బీఎస్ 4, బీఎస్ 6 వాహనాల వీల్‌బోల్ట్ మెషిన్లు, మయాటిక్ గన్స్, ఎలక్ట్రికల్ పరికరాలను అన్ని గ్యారేజీలలో అందుబాటులో ఉంచాలి
- ▲ ఉద్యోగులు పనిచేసే ప్రదేశాలు, భోజనశాలలు పరిశుభ్రంగా ఉంచాలి
- ▲ మూడు, నాలుగు షెడ్యూళ్లను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలి
- ▲ వైఫల్యాలను కారణంగా చూపుతూ గ్యారేజ్ ఉద్యోగులను బదిలీ చేయకూడదు
- ▲ తగిన శిక్షణ లేకుండా డ్రైవర్లకు టిమ్ డ్యూటీలను అప్పగించకూడదు
- ▲ జీతాల కోత విధిస్తూ సెలవులు మంజూరు చేయకూడదు.

పొత్తులమారి నక్క!



ఉత్తరాంధ్రలో జనసేనకు టీడీపీ ఝలక్!

35 సీట్లలో విదిల్చేది ముష్టి మూడేనట!

- అంతర్గతంగా తేల్చిచెబుతున్న టీడీపీ నేతలు
- బలం ఉందని చాటుకునేందుకు జనసేన యత్నాలు

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: సహచర పక్షాలను మోసగించే 'పొత్తులమారి నక్క' తెలుగుదేశం పార్టీ ఎప్పటిలానే ఈసారి జనసేనకు ఝలక్ ఇచ్చేందుకు వ్యూహం పన్నుతోంది. ఉత్తరాంధ్రలో ఉన్న 35 సీట్లలో కేవలం విశాఖ దక్షిణ, భీమిలి నియోజకవర్గాలతోపాటు పెందుర్తి/యలమంచిలిలో ఏదో ఒక స్థానాన్ని కలిపి మొత్తం మూడు మాత్రమే జనసేనకు కేటాయించేందుకు సిద్ధమవుతోందని తెలుస్తోంది. ఈ విషయాన్ని అంతర్గతంగా టీడీపీ అధినాయకత్వం ఆ పార్టీ నేతలకు చెబుతుండటం గమనార్హం. సర్వేల సాకుతో పొత్తు ధర్మానికి తూట్లు పొడిచేందుకు కుట్ర పన్నుతున్నట్టు సమాచారం. టీడీపీ ఎత్తులను పసిగట్టిన జనసేన తన బలం పెంచుకునేందుకు కొత్త నేతలకు ఆహ్వానం పలుకుతోంది. పెద్దగా ప్రజాబలం లేకున్నా.. గతంలో ఎన్నడో రాజకీయాలు చేసిన వారిని పార్టీలో చేర్చుకుంటోంది. దీనిలో భాగంగానే ఇప్పటికే పడాల అరుణను చేర్చుకుంది. తాజాగా అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణను ఆహ్వానిస్తోంది. తమ వద్ద బలమైన నేతలు ఉన్నారని చూపించుకునేందుకు తహతహలాడుతోంది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య 'సీట్ల ముడి' అంత సులువుగా వీడేలా కనిపించడం లేదు.

నాలుగు జిల్లాల్లో జనసేనకు 'సున్న'ం!

ఉత్తరాంధ్ర జిల్లాల పునర్విభజన తర్వాత శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాలుగా రూపాంతరం చెందింది. ఈ ఆరు జిల్లాల్లో 35 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిల్లో విశాఖ జిల్లాలో రెండు సీట్లు, అనకాపల్లి జిల్లాలో ఒక్క సీటు మాత్రమే జనసేనకు ఇవ్వాలని టీడీపీ యోచిస్తోంది. అంటే నాలుగు జిల్లాల్లో జనసేనకు మొండిచేయి చూపనుందన్నమాట. దీంతో జనసేన నేతలు రగిలిపోతున్నారు.

ఎందరికో మొండిచేయేనా..!

- శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల నుంచి విశ్వక్‌సేన్, పాతపట్నం నుంచి గేదెల చైతన్య జనసేన తరఫున సీట్లను ఆశిస్తున్నారు. ఈ రెండు స్థానాల్లో కాపు ఓటు బ్యాంకు అధికంగా ఉంది.
- విజయనగరం జిల్లాలో నెల్లిమర్ల నుంచి లోకం మాధవి, గజపతినగరం నుంచి పడాల అరుణ జనసేన తరఫున పోటీ చేయాలని భావిస్తున్నారు. ఆమె జనసేన పొలిటికల్ కమిటీ మెంబర్‌గా కూడా ఉన్నారు.
- పార్వతీపురం జిల్లాలో సాలూరు సీటును తమకు కేటాయించాలని జనసేన నేతలు కోరుతున్నారు.
- అయితే, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం జిల్లాల నుంచి ఒక్క సీటు కూడా జనసేనకు కేటాయించే అవకాశం లేదని తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి.
- విశాఖ జిల్లాలో భీమిలి, విశాఖ దక్షిణంలో ఏదో ఒక సీటును జనసేన తరఫున వంశీకృష్ణ యాదవ్ ఆశిస్తుండగా.. పెందుర్తి సీటు తనదే అన్న రీతిలో పంచకర్ల రమేష్‌బాబు మొన్నటివరకు కార్యక్రమాలు చేశారు. గట్టి హామీ లేకపోవడంతో ఆయన సందిగ్ధంలో పడిపోయారు.
- యలమంచిలి నుంచి జనసేన తరఫున సుందరపు విజయ్‌కుమార్ పోటీకి యత్నిస్తున్నారు. అనకాపల్లి నుంచి పరుచూరి భాస్కర్‌రావు రేసులో ఉన్నారు. విశాఖ దక్షిణం నుంచి కందుల నాగరాజు, సాదిక్‌లు, విశాఖ ఉత్తరం నుంచి ఉషాకిరణ్, భీమిలిలో పంచకర్ల సందీప్ జనసేన తరఫున సీటు కోసం యత్నాలు చేస్తున్నారు. వీరిలో ఇప్పటివరకు తమకు కచ్చితంగా సీటు వస్తుందని బలంగా నమ్ముతున్న నేతలు ఒక్కరూ లేకపోవడం గమనార్హం.
- కొత్తగా చేరుతున్న కొణతాల రామకృష్ణ తనకు అనకాపల్లి ఎంపీ సీటు ఇస్తారని చెబుతున్నా.. ఇప్పటికే టీడీపీ నుంచి ఆర్థికంగా బలంగా ఉన్న ఒకరికి హామీ ఇచ్చారని తెలుస్తోంది.



సీఎం జగన్ నేతృత్వంలో అంబేడ్కర్ రాజ్యాంగం నడుస్తోంది

- అంబేడ్కర్ ఆశయాలకు తిలోదకాలిచ్చిన వ్యక్తి చంద్రబాబు
- వాటన్నింటినీ నెరవేరుస్తున్న సీఎం జగన్
- అంబేడ్కర్ విగ్రహాన్ని తాకే అర్హత లోకేశ్‌కు లేదు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు చెప్పారు. లవంగం నాయుడు, ఖర్జూర నాయుడు, కిస్మిస్ నాయుడు రాజ్యాంగం ఇప్పుడు నడవదని స్పష్టంచేశారు. అంబేడ్కర్ ఆశయాలకు చంద్రబాబు తిలోదకాలిస్తే, సీఎం వైఎస్ జగన్ వాటిని భుజస్కంధాలపై వేసుకొని, వాటన్నింటినీ నెరవేరుస్తున్నారని చెప్పారు. శ్రీనివాసులు శనివారం తాడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ లోకేశ్‌కు అసలు అంబేడ్కర్ విగ్రహాన్ని తాకే అర్హతే లేదని చెప్పారు. దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారంటూ లోకేశ్ తండ్రి చంద్రబాబు దళితులను అవహేళన చేశారని అన్నారు. దళితులకు లోకేశ్ తండ్రి రెండు మంత్రి పదువులు ఇస్తే.. సీఎం జగన్ ఐదు ఇచ్చారని తెలిపారు. దళితులకు హోంమంత్రి పదవి, ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దని చెప్పారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న మహిళా ఎమ్మార్వో వనజాక్షిని ఇసుకలో వేసి మీ టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని కొడితే మీ బాబు సమర్థించారని, ఇదేమి రాజ్యాంగం లోకేశ్ అని నిలదీశారు. సీఎం జగన్ గురించి అవాకులు చవాకులు మాట్లాడితే నమ్మే స్థితిలో ప్రజలు లేరని తెలిపారు. దళితజాతి యావత్తూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మహా కార్యక్రమం అంబేడ్కర్ విగ్రహావిష్కరణ అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మహాయజ్ఞంలా మొదలుపెట్టి పూర్తిచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు దక్కిందన్నారు. ఇందుకు దళిత జాతి మొత్తం సీఎం జగన్‌కు రుణపడి ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవంలా అందరూ గర్వపడేలా నిలువెత్తు అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన విధానాన్ని మనం చూశామన్నారు. అణగారిన వర్గాలకు సీఎం జగన్ భరోసా ఇస్తున్నారని తెలిపారు. డీబీటీ ద్వారా ఆ వర్గాల పేద ప్రజలకు నేరుగా రూ.2.46 లక్షల కోట్లను అందించిన అంబేడ్కర్ వారసుడు సీఎం జగన్ అని చెప్పారు. పేదవర్గాలు సీఎం జగన్‌ని భుజానికెత్తుకుని ఈయనే అంబేడ్కర్ వారసుడని చెప్పుకొనే రోజులొచ్చాయని అన్నారు.

సామాజిక న్యాయ సారథి సీఎం జగన్

1,210వ రోజు రిలే దీక్షల్లో బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపించిన ఏకైక వ్యక్తి ప్రపంచంలో ఒకే ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 1,210వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తయినా బహుజనులకు సామాజిక న్యాయం అందని ద్రాక్షగానే మిగిలిందని, పలు పార్టీలు, ముఖ్యమంత్రులు ఎంతమంది వచ్చి వెళ్లినా బహుజనులకు మాత్రం ఒరిగిందేమీ లేదన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం సూచనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు నామినేటెడ్ పదవులు, సీట్ల కేటాయింపు, మంత్రులుగా, వివిధ కార్పొరేషన్ చైర్మన్లుగా అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించిన సీఎం వైఎస్ జగన్ ఒక్కరేనని చెప్పారు. తాత్కాలిక రాజధాని పేరుతో రూ.లక్షల కోట్లు దోచుకున్న చంద్రబాబు చివరకు దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను సైతం అవమానించారని చెప్పారు. నాయకులు పులి దాసు, ఈపూరి ఆదాం, మాదిగాని గురునాథం, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ మహాశిల్పం చరిత్రాత్మకం

మంత్రి మేరుగు నాగార్జున



చీమకుర్తి: సీఎం వైఎస్ జగన్ విజయవాడలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం చరిత్రాత్మకమైన నిర్ణయమని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తిలో శనివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల పరిచయ కార్యక్రమానికి మంత్రితోపాటు జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్‌సీపీ దర్శి ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌గా చరిత్రలో నిలిచిపోయేలా అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అంబేడ్కర్ చిత్రపటాలకు వారు క్షీరాభిషేకం చేశారు. మేరుగు నాగార్జునను బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



అంబేడ్కర్, జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన నేతలు

సాక్షి, అమరావతి: విజయవాడలో సామాజిక న్యాయమహాశిల్పం (స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్) డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించడాన్ని పురస్కరించుకుని దుబాయ్‌లోని షరాఫ్ డీజీ మెట్రో ఎగ్జిట్ వన్‌లోని వెస్ట్ జోన్ పార్క్‌లో అంబేడ్కర్, వైఎస్ జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూఏఈ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సమితి నాయకులు తరపట్ల మోహన్, చిల్లే తాతాజీ, పాస్టర్ యోహాను, కొల్లే రవికుమార్ మాట్లాడుతూ ఏపీలోని విజయవాడలో దేశంలోనే అతి ఎత్తయిన 206 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలుగా సీఎం జగన్ ప్రభుత్వం అంబేడ్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా నవరత్నాలు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. అంబేడ్కర్ యూఏఈ సేవా సమితి సభ్యులు కలిసిపూడి కళ్యాణ్ బాబు, కాటికిదల ప్రకాష్, కొప్పే ప్రసాద్, మేడిది శ్యామ్, ముకేశ్ మద్దాల, సురేష్, విజయరాజు, సూర్య, రాజేష్, యేసు, సూరి, రాము, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం



నెహ్రూనగర్: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్ విజయవాడ నడిబొడ్డులో ఆవిష్కరించడం యావత్ దళిత, గిరిజన, మైనార్టీలకు గర్వకారణమని మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు ప్రశంసించారు. ఆయన గుంటూరులో శనివారం విలేకరులతో మాట్లాడుతూ అంబేడ్కర్ కోరుకున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలను రూపుమాపడానికి నేటి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ప్రోత్సహించాలని కోరారు.

అంబేడ్కర్ విగ్రహంపైనా ఏడుపేనా?



గుంటూరులో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేస్తున్న నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు



కడపలో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



విశాఖలో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేస్తున్న దళితులు

- ఎందుకు విషం చిమ్ముతున్నారు.. మీకొచ్చిన నష్టమేంటి?
- ఎల్లోమీడియాపై దళితులు, దళిత సంఘాల నాయకుల ఆగ్రహం
- ఈనాడు, ఆంధ్రజ్యోతి ప్రతులు దహనం

నెహ్రూనగర్(గుంటూరు)/తిరుపతి సిటీ/కర్నూలు(సెంట్రల్)/కంచరపాలెం(విశాఖ ఉత్తర)/కడప కార్పొరేషన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణపైనా ఏడుపేనా... అని ఎల్లో మీడియాపై దళితులు, దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు వల్ల మీకొచ్చిన నష్టమేంటి? అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా చేసిన కార్యక్రమంపైనా విషపు రాతలేనా.. అని మండిపడ్డారు. శనివారం రాష్ట్రంలో పలుచోట్ల దళిత నాయకులు ఈనాడు, ఆంధ్రజ్యోతి ప్రతులను దహనం చేసి తమ నిరసన తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం ద్వారా సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆత్మగౌరవం పెంచారని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు మాదిగ అన్నారు. సీఎం జగన్‌కు వస్తున్న ప్రశంసలను జీర్ణించుకోలేని చంద్రబాబు.. ఈనాడు, .ఆంధ్రజ్యోతిలో విషపు రాతలు రాయించడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. గుంటూరు లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేసి నిరసన తెలిపారు. గతంలో చంద్రబాబు అమరావతిలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి.. ఊరు చివరన శంకుస్థాపన చేసి గాలికొదిలేసిశారని మండిపడ్డారు. అంబేడ్కర్‌ను అంటరాని వ్యక్తిగా చూసింది టీడీపీ ప్రభుత్వం కాదా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై అనుచిత వ్యాఖ్యలు చేసినా.. విషపు రాతలు రాసినా ఉద్యమిస్తామని హెచ్చరించారు. విశాఖపట్నంలోని కంచరపాలెం ధర్మానగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు క్షీరాభిషేకం చేసి, ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేశారు. వచ్చే ఎన్నికల్లో దళితుల పవరేంటో టీడీపీకి చూపిస్తామన్నారు. నిరసనలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీశ్, దళిత సంఘాల నాయకులు ఐ.రవికుమార్, సుకుమార్, కోరిబిల్లి విజయ్, కంటిపాము గురువోజీ తదితరులు పాల్గొన్నారు. కర్నూలు కలెక్టరేట్ వద్ద ఈనాడు ప్రతులను దళితులు దహనం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీహెచ్ మద్దయ్య, వైఎస్సార్‌సీపీ దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాట ఓబులేసు మాట్లాడుతూ విజయవాడలో అంబేడ్కర్ విగ్రహం పెట్టడమే తప్పన్నట్లుగా వార్తలు ఎందుకు ప్రచురిస్తున్నారని మండిపడ్డారు. అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ పాలన చేస్తుంటే ఓర్వలేకపోతున్నారా? అని నిలదీశారు. నిరసనలో దళిత, వైఎస్సార్‌సీపీ నాయకులు నవీన్, కేదార్‌నాథ్, డీకే రాజశేఖర్, సూర్యుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కోసం ఎల్లో మీడియా పాట్లు

తిరుపతి ఎస్వీయూలో అంబేడ్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు ఆంధ్రజ్యోతి, ఈనాడు ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్వీయూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షు0డు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. దళిత వ్యతిరేకి అయిన చంద్రబాబు, ఎల్లో మీడియా.. అంబేడ్కర్ విగ్రహం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయమంటూ విషం చిమ్మిందని మండిపడ్డారు. దళితులుగా ఎవరైనా పుడుతారా అంటూ గతంలో చంద్రబాబు చేసిన అవహేళనను దళితులు ఇంకా మర్చిపోలేదన్నారు. ఎన్నికల్లో చంద్రబాబుకు దళితులు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. నిరసనలో విద్యార్థి సంఘం నాయకులు యుగంధర్, ముని, నరేష్, మనోజ్, శ్రీను, బోస్, అజిత్, సుకుమార్, మధుసూదన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. టీడీపీని అధికారంలోకి తేవడానికి రామోజీ అనేక పాట్లు పడుతున్నారని వైఎస్సార్ జిల్లాలో దళితులు మండిపడ్డారు. కడప అంబేడ్కర్ కూడలిలో వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ ఆధ్వర్యంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేశారు. అవాస్తవాలు ప్రచురిస్తున్న ఎల్లోమీడియాను, వాటిని ప్రోత్సహిస్తున్న టీడీపీని కాలగర్భంలో కలిపేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, నాయకులు ఎస్.సుబ్బారెడ్డి, వీరారెడ్డి, నాగమల్లారెడ్డి, షఫీవుల్లా, సింధు, గోపాలక్రిష్ణ, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అప్పట్లో 'అవ్వ'స్థలెన్నో



ఈ చిత్రంలో ఉన్న ఈమె పేరు పేడాడ సన్యాసమ్మ. ఊరు శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం వీఆర్ గూడెం గ్రామం. టీడీపీ ప్రభుత్వంలో ఏ కారణం చెప్పకుండానే పింఛన్ తీసేశారు. అధికారులను అడిగితే జన్మభూమి కమిటీలను అడగాలని చెప్పారు. పింఛన్ ఇప్పించాలని ఎన్నిసార్లు అడిగినా అదే చెప్పారు. సన్యాసమ్మ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. వైఎస్సార్ సీపీ సాయంతో తనతోటి వృద్ధులతో కలిసి కోర్టును ఆశ్రయించారు. చివరకు న్యాయం గెలిచింది. రూ.49 వేల బకాయిలతో సహా తిరిగి పింఛన్ పొందింది.



చంద్రబాబు పాలనలో పింఛను కోసం పడిగాపులు

అది దురా'గత పాలన'

బాబు దయ చూ'పింఛనే'లేదు

- టీడీపీ హయాంలో అవ్వాతాతల ఉసూరు
- జన్మభూమి కమిటీల అరాచకాలు
- కక్ష సాధింపుతో అర్హుల పింఛన్లు తొలగింపు
- బతికున్నోళ్లను చంపేసిన పచ్చమూకలు
- శ్రీకాకుళం జిల్లాలో 74 వేల మంది బలి
- లోకాయుక్తను ఆశ్రయించినా చలించని వైనం
- కోర్టు ధిక్కరణ కేసులు పెట్టాక పింఛన్ల పునరుద్ధరణ
- బాధితుల తరఫున అలుపెరగని పోరాటం చేసిన వైఎస్సార్‌సీపీ

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దౌర్జన్యాలకు, రాజకీయ కక్ష సాధింపులకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అష్టకష్టాలు పడ్డారు. ఉన్న పింఛన్లు కోల్పోయి సతమతమయ్యారు. 2014 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటేశారన్న కారణంతో జన్మభూమి కమిటీ సభ్యులు కక్షగట్టి రాష్ట్రవ్యాప్తంగా భారీస్థాయిలో అర్హుల పింఛన్లు తొలగించారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే 74,194 మందిని బలిచేశారు. పొందూరు మండలంలో 960 పింఛన్లు అన్యాయంగా తొలగించారు. ఎన్నిసార్లు వేడుకున్నా చంద్రబాబు ప్రభుత్వం దయ చూపించలేదు. వైఎస్సార్ సీపీ అండగా నిలబడడంతో 800 మంది బాధితులు లోకాయుక్తను ఆశ్రయించారు. రెండునెలల్లోపు పింఛన్లు పునరుద్ధరించాలని లోకాయుక్త ఆదేశించినా టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో బాధితులు వైఎస్సార్ సీపీ సాయంతో హైకోర్టులో పిటిషన్లు వేసి సుమారు ఏడాదిన్నరపాటు సుదీర్ఘ న్యాయ పోరాటం సాగించి అనుకూల తీర్పు తెచ్చుకున్నారు. అయినా అప్పటి ప్రభుత్వం కరుణించలేదు. ఫలితంగా బాధితులు మళ్లీ కోర్టు ధిక్కరణ కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమ పింఛన్లను బకాయిలతో సాధించుకున్నారు. వైఎస్సార్ సీపీ వల్లే తమ పింఛన్లు పునరుద్ధరణ అయ్యాయని ఇప్పటికీ పింఛన్ లబ్ధిదారులు కృతజ్ఞత చూపిస్తున్నారు. తెలుగుదేశం పాలనలో చాలా ఇబ్బందులు పడ్డామని, జీవితంలో ఆ పార్టీని నమ్మలేమని కరాఖండీగా చెబుతున్నారు.

ఈ గణాంకాలే సాక్ష్యాలు

2014లో చంద్రబాబు సీఎం అయ్యేనాటికి శ్రీకాకుళం జిల్లాలో పింఛన్లు మొత్తం 2,99,925 ఉంటే నాలుగునెలలు తిరిగే సరికి అవి 2,25,732కు తగ్గిపోయాయి. దీన్నిబట్టి పండుటాకులకు బాబు ప్రభుత్వం ఎంత నరకయాతన చూపిందో అర్థమవుతోంది.

బతికున్నా చంపేశారు



నాకు టీడీపీ హయాంలో రూ.1,000 వితంతు పింఛన్ వచ్చేది. జన్మభూమి కమిటీ సభ్యులు దానిని తీసేశారు. నేను బతికుండగానే చనిపోయానని అధికారులకు తప్పుడు సమాచారమిచ్చారు. నేను బతికే ఉన్నానని మండలాధికారులకు, జిల్లా అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదు. కోర్టుకెళ్లడంతో బకాయితో కలిపి పింఛన్ ఇచ్చారు.

– కొంచాడ అమ్మన్నమ్మ, రాపాక, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా

ఫ్యాన్‌కు ఓటేశానని కక్షగట్టి..



నేను 2014 ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేశానని కక్షగట్టిన జన్మభూమి కమిటీ సభ్యులు నా పింఛన్ తొలగించేశారు. ఎంపీడీఓ కార్యాలయానికి పదుల సార్లు వెళ్లినా ఎవ్వరూ పట్టించుకోలేదు. పింఛన్ కావాలంటే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలని చెప్పేవారు. అక్కడికి వెళ్లినా ఫలితం లేదు. కోర్టుకెళ్లి న్యాయ పోరాటం చేసి ఎట్టకేలకు రూ.49 వేల బకాయిలతో పింఛన్ సాధించుకున్నాం.

– సువ్వారి సన్యాసప్పడు, వీఆర్ గూడెం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా

ఇంటికి తాళం వేసి ఉందని..



పొలం కూలి పనులు చేసుకుని జీవించే మాకు పింఛన్ కొంత ఆధారంగా ఉండేది. అలాంటి పింఛన్‌ను టీడీపీ ప్రభుత్వం అప్పట్లో తీసేసింది. పనులకు వెళ్తే కొన్ని నెలలుగా ఇంటికి తాళం వేసి ఉందని సాకు చూపారు. ఎన్నిసార్లు వేడుకున్నా కనికరించలేదు. వైఎస్సార్ సీపీ నాయకుల ప్రోత్సాహంతో కోర్టుకు వెళ్లి రూ. 49 వేల బకాయిలతో పింఛన్ సాధించుకున్నాను.

– పేడాడ వైకుంఠం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా

గుంటూరు తూర్పుపై గందరగోళం

- సరైన అభ్యర్థి కోసం తెలుగుదేశం వెతుకులాట
- నియోజకవర్గం ఇన్‌చార్జి నసీర్ అహ్మద్‌కి సీట్ లేనట్లేనా
- ఇప్పటికే నూరి ఫాతిమాని ప్రకటించిన వైఎస్సార్‌సీపీ

సాక్షి ప్రతినిధి, గుంటూరు: ఎన్నికలు దగ్గర పడుతున్నా తమ అభ్యర్థి విషయంలో తెలుగుదేశం పార్టీ ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇప్పటికే వరుసగా 2014, 2019లో ఓటమి చవిచూడటంతో సరైన కేడర్ లేని పరిస్థితిలో ఉంది. గుంటూరు నగరం తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా కుమార్తె నూరీఫాతిమాని సమన్వయకర్తగా ప్రకటించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కదనరంగంలో ముందుంది. ఫాతిమా ప్రజల్లో మమేకం అవుతూ, అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ కూడా మైనారిటీ మహిళ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు యోచిస్తోంది. సర్వేల ద్వారా ప్రాచుర్యంలో ఉన్న ఆరా మస్తాన్ భార్యను రంగంలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. ప్రస్తుతం ఇన్‌చార్జిగా ఉన్న నసీర్ అహ్మద్ అభ్యర్థిగా ఉండాలంటే ఒకటి నొక్కండి, ఆరా మస్తాన్ కుటుంబ సభ్యులు కావాలనుకుంటే రెండు నొక్కండి అంటూ పార్టీ సభ్యుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా సర్వేను చేపట్టింది. వారం రోజుల క్రితం నసీర్ అహ్మద్ కావాలా వద్దా అని మాత్రమే సర్వే చేసిన పార్టీ ఇప్పుడు ఇద్దరు అభ్యర్థుల మధ్య పోటీ పెట్టింది. గుంటూరు తూర్పులో నియోజకవర్గ ఇంఛార్జ్‌గా మహ్మద్ నసీర్ ఉండగా, అతనికి పోటీగా గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్, సయ్యద్ ముజీబ్ సొంతంగా కార్యక్రమాలు చేస్తున్నారు. నసీర్, ముజీబ్ వర్గాల మధ్య గొడవలు పెరిగి పోలీసు స్టేషన్ మెట్లెక్కే పరిస్థితి నెలకొంది. మరోవైపు తూర్పు నియోజకవర్గ ఇంఛార్జ్ నసీర్ అహ్మద్ తీరుపై కార్యకర్తలు, నాయకుల్లో పూర్తి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. డేగల ప్రభాకర్ కాపు కోటాలో సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ముజీబ్ వర్గం కూడా సీరియస్‌గా ప్రయత్నిస్తోంది. వీరందరిని కాదని ఆరా మస్తాన్ కుటుంబం నుంచి గాని, ఎస్ఆర్ఐ కుటుంబం నుంచిగాని అభ్యర్థిని తీసుకురావాలన్నది తెలుగుదేశం పార్టీ ఆలోచనగా ఉంది. ఇప్పటి వరకూ పార్టీ జెండా మోసిన వారికి కాకుండా కొత్తవారికి ఇస్తే ప్రత్యామ్నాయం చూసుకుంటామని నియోజకవర్గ నేతలు చెబుతున్నారు.

నారాయణకు ఇప్పుడు గుర్తొచ్చామా!

- కరోనా సమయంలో ఎక్కడికి పోయారు
- నెల్లూరులో టీడీపీ నేతలను నిలదీసిన మహిళ వీడియో వైరల్

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మాకు అన్ని సంక్షేమ పథకాలు వచ్చాయి. అమ్మ ఒడి పథకం ద్వారా లబ్ధి పొంది మా పిల్లలను చదివించుకుంటున్నాం. మాజీ మంత్రి నారాయణకు కరోనా సమయంలో మేం గుర్తుకు రాలేదా. ఎన్నికలప్పుడే మేం గుర్తొచ్చామా. ఎన్నికల సమయంలో నారాయణ పేరు వింటున్నామే తప్ప మిగిలిన సమయాల్లో ఆ పేరే వినలేదు' అంటూ నెల్లూరు 54 డివిజన్‌కు చెందిన మహిళ టీడీపీ నేతలను నిలదీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెల్లూరు నగర నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉంటానంటూ ప్రచారం చేసుకుంటున్న మాజీ మంత్రి పి.నారాయణ అనుచరులకు సామాన్య మహిళ దిమ్మదిరిగే షాక్ ఇచ్చింది. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం కోసం నారాయణ ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. తన విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఉద్యోగులను పంపించి డివిజన్ల వారీగా ప్రచారం జరిపిస్తున్నారు. ఈ క్రమంలో 54 డివిజన్ పరిధిలో ఓ ఇంటికి వెళ్లిన టీమ్ సభ్యులకు ఆ ఇంటి మహిళ షాక్ ఇచ్చింది. వైఎస్ జగన్ మాకు అమ్మ ఒడి వేయడం వల్లే మా పిల్లలకు చదువులు చెప్పించుకుంటున్నామని ఆయనకే మా ఓటు అంటూ చెప్పడంతోపాటు మాజీ మంత్రి నారాయణకు ఎన్నికలప్పుడే తాము గుర్తుకొస్తామా అంటూ నిలదీసింది. కరోనా కాలంలో నారాయణ ఎక్కడకు వెళ్లారని నిలదీయడంతో ఆ మహిళకు సమాధానం చెప్పుకోలేని టీమ్ సభ్యులు పరారయ్యారు. ఈ వీడియో సోషల్ మీడియోలో వైరల్ అవుతుండగా.. నారాయణకు సాధారణ మహిళ భలే గుణపాఠం చెప్పిందని నెల్లూరు నగర వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నారాయణ టీమ్ సభ్యులను నిలదీస్తున్న మహిళ

చంద్రబాబు ప్రజావిశ్వాసాన్ని కోల్పోయారు

- ఎంత తంటాలుపడ్డా కమలాపురం సభకు జనం కరువు
- ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు క్రైం: మాజీ సీఎం చంద్రబాబు ప్రజావిశ్వాసాన్ని కోల్పోయారని వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. ఏడు నియోజకవర్గాల నుంచి జనాన్ని తరలించినా కమలాపురంలో 'రా కదలిరా' పేరిట నిర్వహించిన సభ విఫలమైందని, చంద్రబాబుపై ప్రజలు నమ్మకం కోల్పోవడమే ఇందుకు కారణమని చెప్పారు. స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబర్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మందు, డబ్బు పంపిణీ చేసినా కమలాపురం సభలో జనం కరువయ్యారన్నారు. చంద్రబాబు ప్రసంగం సంతలో మూలికలు విక్రయించే వారిలా ఉందని ఆయన ఎద్దేవాచేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి గురించి చంద్రబాబు ఎక్కడా చెప్పలేదన్నారు. అధికారంలోకి రాగానే తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్‌లు ఫ్రీ తదితర పథకాలు ఇస్తామంటూ ప్రజలను మరోసారి వంచించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేల గురించి ఆయా నియోజకవర్గాల టీడీపీ ఇన్‌చార్జిలు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చంద్రబాబు సభలో చదివారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై టీడీపీ నాయకులు, చంద్రబాబు చేస్తున్న ఆరోపణలకు 2024 ఎన్నికలే సమాధానం చెబుతాయని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి స్పష్టంచేశారు. చంద్రబాబు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన విషయాన్ని రైతులు, మహిళలు, ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదని, రానున్న ఎన్నికల్లో ఆయనకు తగిన బుద్ధి చెబుతారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఎన్నికల వేళ దొంగలంతా ఏకం

- పందుల్లా గుంపులు కడుతూ నీతిమాలిన రాజకీయం చేస్తున్నారు
- మంత్రి ఆర్కే రోజా మండిపాటు



సాక్షి, అమరావతి/భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్నికల వేళ దొంగలంతా ఏకమవుతూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. పందుల మాదిరిగా గుంపులు కడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనపై కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రజలకు అన్యాయం చేసే ప్రతిపక్షాల దుశ్చర్యలను కళాకారులు తమ ప్రదర్శనలతో పటాపంచలు చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ.. ప్రజా చైతన్యాన్ని రగిలిస్తూ కళాకారుల ఆట, పాటలు ప్రతిపక్షాల గుండెల్లో తూటాల్లా పేలాలన్నారు. ప్రతిపక్ష నాయకులు హైదరాబాద్‌లో నివాసం ఉంటూ.. అప్పుడప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చుట్టం చూపుగా వచ్చి సీఎం జగన్‌పై విషం చిమ్మడం సిగ్గుచేటన్నారు. అధికారం కోసం అర్రులుచాస్తున్న ప్రతిపక్షాలను హైదరాబాద్‌కు ప్యాక్ చేయాలన్నారు. 'గతంలో మహానేత రాజన్న సుపరిపాలనను చూశాం. ఇప్పుడు జగనన్న సంక్షేమ పాలనలో సంతోషంగా ఉన్నాం. మళ్లీ దొంగలు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఉండవు. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందదు. కళాకారులకు పొట్ట కూడా గడవని పరిస్థితి వస్తుంది. అందుకే ఒక్కటవుతున్న ప్రతిపక్షాలపై కళాకారులు కదం తొక్కాలి. 2024లో జగనన్న వన్స్‌మోర్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అని మంత్రి కోరారు.

పచ్చ మీడియాకు కడుపుమంట

డా.బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర, ఆలోచనలు, పోరాట స్ఫూర్తి భావితరానికి తెలియచేయాలన్న ఉద్దేశంతో నాలెడ్జ్ హబ్‌గా అంబేడ్కర్ స్మృతివనాన్ని విజయవాడ నడిబొడ్డున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించారని మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. శనివారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడారు. అంగరంగ వైభవంగా జరిగిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చూసి పచ్చ చానళ్లు, పత్రికలు కడుపు మంటతో రగిలిపోయాయని అన్నారు. సీఎం జగన్‌పై విషం చిమ్మటమే పనిగా పెట్టుకున్న పచ్చ పత్రికలకు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చూపించటానికి మనసు రాలేదా అని మండిపడ్డారు. అంబేడ్కర్‌ను తాకే మొదటి అర్హత దేశంలోని ముఖ్యమంత్రుల్లో సీఎం జగన్‌కే ఉందని రోజా చెప్పారు. అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాలకు అద్దంపట్టే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపి వారందరినీ సమసమాజం వైపు నడిపిస్తున్న జగన్‌కు కాకుండా ఆ అర్హత ఇంకెవరికి ఉందని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అండగా నిలబడిన జగన్‌ను వారందరూ నిజమైన అంబేడ్కర్ వారసుడిగా అభివర్ణిస్తుంటే పచ్చ దండుకు కడుపు మంట అని ఎద్దేవా చేశారు.

సీబీఐ విచారణ కోరతావా చంద్రబాబు? : కాకాణి



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: 'చంద్రబాబూ.. నీపై ఎన్నో అవినీతి అభియోగాలు వచ్చాయి. దమ్ముంటే వాటిపై సీబీఐ విచారణ కోరగలవా?' అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుకు సవాల్ విసిరారు. శనివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వెంకటగిరిలో జరిగిన బాబు సభలో కొత్తదనమేమీ కనిపించలేదన్నారు. చెన్నై, నెల్లూరు, తిరుపతిలలో హబ్‌లు ఏర్పాటు చేయాలని మాట్లాడిన బాబు... 14 ఏళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. కోర్టులో ఫైళ్లు మాయం చేశారని తనపై ఆరోపించారని, ఈ అంశంపై సీబీఐ విచారణ చేయాలని తాను కోరానన్నారు. బాబుకు దమ్మూ, ధైర్యం, ఉంటే ఆయనపై వచ్చిన అభియోగాలకు సీబీఐ విచారణ కోరాలని సవాల్ విసిరారు. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ తొలగిస్తున్నారనే విషయంపై అధికారులతో ఇప్పటికే చర్చించామని చెప్పారు.

బాబుకు భంగపాటు



చంద్రబాబు ప్రసంగం ముగియక ముందే సభలో ఖాళీ కుర్చీలు

- దుంబ్రిగూడ, మండపేట సభల్లో మధ్యలోనే వెనుదిరిగిన జనం
- జగన్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది
- త్వరలోనే టీడీపీ–జనసేన ఉమ్మడి మేనిఫెస్టో
- 'రా... కదలి రా' కార్యక్రమాల్లో చంద్రబాబు

సాక్షి, పాడేరు/సాక్షి అమలాపురం/గోపాలపట్నం (విశాఖ పశ్చిమ) : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుకు అటు గిరిజనులు, ఇటు కోనసీమ మండపేట వాసులు ఝలక్ ఇచ్చారు. రెండుచోట్లా ఆయన మాట్లాడుతుండగానే నిన్ను నమ్మం బాబు అనుకుంటూ అత్యధికులు అక్కడ నుంచి వెళ్లిపోయారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం అరకు సంతబయలు.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలో శనివారం రా.. కదలిరా.. ఎన్నికల శంఖారావం బహిరంగ సభలు పేలవంగా జరిగాయి. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అరకు కాఫీని ప్రమోట్ చేసింది టీడీపీయేనని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజనుల పొట్టకొట్టిందని, గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రోడ్డు వేశారా అన్న చంద్రబాబు మాటలకు గిరిజనుల నుంచి స్పందన కరువైంది. గిరిజనులకు నూరు శాతం ఉద్యోగాలు కల్పించేందుకు తాను జీఓ–3ని తీసుకొచ్చానని, అయినా ఇక్కడ గిరిజనులంతా వైఎస్సార్‌సీపీకే ఓటు వేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేశారు. 'రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యాపారులు, మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు.. ఇలా అన్ని వర్గాల వారూ ఈ ప్రభుత్వంలో బాధితులుగా మారారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మారిస్తేనే కానీ మనకు మంచి రోజులు రావు'.. అని చంద్రబాబు అన్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు సబ్‌ప్లాన్ తీసుకొస్తానని చెప్పారు. 'జగన్ తన పార్టీకి చెందిన 90 మంది ఎమ్మెల్యేలను తీసేస్తానంటున్నారు. మీరు చేసిన నేరాలను ఎమ్మెల్యేలపై నెడితే అయిపోతుందా? ఇక్కడ చెత్తను మరోచోటకు తరలిస్తే బంగారం అవుతుందా? అనే దానికి జగన్ సమాధానం చెప్పాల'ని చంద్రబాబు అన్నారు. త్వరలోనే టీడీపీ–జనసేన ఉమ్మడి మేనిఫెస్టో తీసుకొస్తామని ఆయన చెప్పారు.



డుంబ్రిగూడ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

బాబు మాట్లాడుతుండగానే..

ఇక డుంబ్రిగూడ సభలో నిల్చున్న గిరిజనులు తొలుత బయటకు రాగా.. ఆ తరువాత కుర్చీల్లో కూర్చున్న వారు తిరుగుముఖం పట్టారు. చంద్రబాబు ప్రసంగం ముగియక ముందే చాలా కుర్చీలు ఖాళీ అయ్యాయి. అలాగే, మండపేట సభను విజయవంతం చేసేందుకు టీడీపీ నేతలు అష్టకష్టాలు పడినా ఆశించిన స్థాయిలో జనం రాలేదు. చంద్రబాబు మాట్లాడుతున్న సమయంలోనే జనం తిరుగుముఖం పట్టారు. బాబు తన ప్రసంగంలో ఎప్పటిలాగే మరోసారి తడబడ్డారు. గంజాయి తాగిన వాళ్లకు తల్లికి.. పెళ్లానికి తేడా తెలీదు అని అనాల్సింది పోయి 'భార్యకు.. పెళ్లానికి' తేడా తెలీదని అనడంతో తమ్ముళ్లు నవ్వుకున్నారు.

దారితప్పిన బాబు హెలికాప్టర్

మరోవైపు.. చంద్రబాబు అరకు టూర్ కొద్దిసేపు గందరగోళం సృష్టించింది. ఆయన ప్రత్యేక విమానంలో గన్నవరం నుంచి శనివారం మ.11.59 గంటలకు విశాఖ చేరుకున్నారు. ఇక్కడ నుంచి హెలికాప్టర్‌లో అరకు బయలుదేరాల్సి ఉండగా ఏటీసీ అనుమతి లేకపోవడంతో 30 నిమిషాలు రన్‌వేపై నిలిచిపోయింది. ఆ తరువాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ ఇచ్చిన కోడ్‌ను పైలట్ సరిగ్గా ఫీడ్ చేయకపోవడంతో విజయవాడ దిశగా హెలికాప్టర్ ప్రయాణించింది. ఇది గమనించిన 17 నిమిషాల తరువాత విశాఖ విమానాశ్రయానికి తిరిగి వచ్చి ల్యాండ్ అయింది. అధికారులు ఇచ్చిన కోడ్‌ను సరిగ్గా ఫీడ్‌చేశాక 12.33 గంటలకు హెలికాప్టర్ తిరిగి బయలుదేరింది.

మసకబారిన 'చంద్రుడు'

- చంద్రబాబు నాయకత్వ పటిమపై నాయకులు, కేడర్‌లో తగ్గిన నమ్మకం
- జనసేనతో పొత్తు ఫలించని వైనం
- పనిచేసే నాయకులే కరువు

సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయకత్వం మసకబారుతోంది. ఇప్పటికే చంద్రబాబు సీఎంగా పనిచేసిన సమయంలో ప్రజలను వంచించిన తీరు, ఆయనలో నాయకత్వ పటిమ తగ్గడంతో ప్రజల్లో పార్టీపై నమ్మకం విపరీతంగా తగ్గిపోయింది. ఇటీవలి కాలంలో ఆయన నిర్వహిస్తున్న బహిరంగ సభలు, కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనకపోవడం, కార్యకర్తలు కూడా అంతంతమాత్రంగా ఉండటంతో ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులే కరువయ్యారు. ఒంటరిగా పోటీ చేస్తే పార్టీ గల్లంతేనన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చిన చంద్రబాబు.. జనసేన పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. ఈ పార్టీలు రెండూ దొందు దొందే కావడంతో ప్రజాదరణ కనీస మాత్రంగా కూడా లేదు. దీంతో రూపాయి ఖర్చు పెట్టినా వృథాయేనన్న ఆలోచన నాయకుల్లో వేళ్లూనుకుపోయింది. టీడీపీకి ఎక్కడా సరైన అభ్యర్థులు దొరక్క చంద్రబాబు మల్లగుల్లాలు పడుతున్నారు. ఓ వైపు సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఎంపికను చకచకా పూర్తి చేస్తుంటే.. చంద్రబాబు మాత్రం ఎటూ తేల్చుకోలేక.. నాన్చివేత ధోరణి అవలంభిస్తున్నారు. ఇది పార్టీలో అసంతృప్తిని రగిలిస్తోంది. వైఎస్సార్‌సీపీ దూకుడు చూసి త్వరలో అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేస్తామని ఇటీవల చంద్రబాబు ప్రకటించారు. సంక్రాంతి పండుగ తర్వాత 25 మంది అభ్యర్థులతో జనసేన, టీడీపీ అభ్యర్థుల తొలి ఉమ్మడి జాబితా ఇవ్వాలని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు ముందడుగు పడలేదు. ప్రస్తుతం పార్టీ ఉన్న దైన్య స్థితిలో అది వెంటనే సాధ్యమవదని టీడీపీ నేతలే చెబుతున్నారు. బాబు నాన్చుడు ధోరణిపై టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇటీవల బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నా ఇంకా అభ్యర్థులను తేల్చకుండా 'చెబుతా.. చెబుతా.. చెబుతా' అంటున్నారని, ఎప్పుడు చెబుతారని వ్యంగ్యంగా ప్రశ్నించారు. తిరగడానికి, నియోజకవర్గంలో ప్రజల్ని కలవడానికి సమయం ఉంటుందా అని ప్రశ్నించారు. జేసీ బహిరంగంగా చెప్పిన ఈ విషయాన్ని నేతలు చర్చిస్తూనే ఉన్నారు.

అనేక స్థానాలకు దొరకని అభ్యర్థులు

అధికారంలోకి వచ్చేస్తున్నామని ఎల్లో, సోషల్ మీడియాలో ప్రచారం చేయిస్తున్నా, నియోజకవర్గాల్లో మాత్రం అందుకు విరుద్ధమైన వాతావరణం కనిపిస్తోంది. అనేక నియోజకవర్గాలకు పూర్తి స్థాయిలో ఇన్‌ఛార్జిలు కూడా లేరు. ఉన్న ఇన్‌ఛార్జిలు కూడా పోటీ చేసే పరిస్థితిలో లేరు. లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులు దొరకడమే టీడీపీకి గగనంగా మారింది. మరోపక్క ఎన్నికలు దగ్గరకు వస్తున్నకొద్దీ సీనియర్లు పార్టీకి దూరమవుతున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని ఉదంతమే ఇందుకు నిదర్శనం. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ కూడా టీడీపీకి దూరంగా జరిగినట్లేనని చెబుతున్నారు. ఇలా అనేక చోట్ల పార్టీకి నాయకులు దొరకని పరిస్థితి నెలకొంది.

పొత్తులతో తంటా!!

మరోవైపు పొత్తులు ఉంటే గానీ వైఎస్సార్‌సీపీని ఎదుర్కోలేని దీనావస్థ కూడా బాబును అడుగు ముందుకు వేయనీయడంలేదు. ఇప్పటికే జనసేనతో పొత్తు కుదుర్చుకున్నారు. సీట్ల సర్దుబాటు ప్రక్రియ రెండు నెలలుగా కొలిక్కి రావడంలేదు. జనసేన 50 సీట్లు అడుగుతున్నట్లు వినికిడి. అన్ని సీట్లు ఇస్తే పార్టీలో తిరుగుబాటు వస్తుందనే భయం చంద్రబాబును వెంటాడుతోంది. మరోవైపు బీజేపీతోనూ పొత్తు కోసం పాకులాడుతున్నారు. పొత్తు కుదిరితే ఆ పార్టీకి ఏ సీట్లు కేటాయించాలనే దానిపైనా గందరగోళం నెలకొంది. కుదరకపోతే సీపీఐ, సీపీఎంతోనైనా పొత్తు పెట్టుకుని వెళ్లే ఆలోచనలో బాబు ఉన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీతోనూ తెర వెనుక మంత్రాంగం నడుపుతున్నారు. లోపాయికారీగా కొన్ని సీట్ల విషయంలో ఒప్పందాలు చేసుకునేందుకు సిద్ధపడ్డారు. ఇలా అన్ని పార్టీలతో పెట్టుకున్న లింకులు బాబునే చుట్టుకొన్నాయి. దీంతో పార్టీలో ప్రస్తుతం ఉన్న నేతలకు కూడా ఎప్పుడు ఎవరి సీటు గల్లంతవుతుందన్న ఆందోళన నెలకొంది. ఈ పరిణామాలన్నీ టీడీపీలో బాబుపై నమ్మకం తగ్గిపోయేందుకు కారణమయ్యాయి. క్రమంగా అందరూ పార్టీని వీడిపోతున్నారు. అభ్యర్థులు, పనిచేసే నాయకులే కరువయ్యారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ రెబల్‌గా పోటీ చేస్తా

మాజీ ఎమ్మెల్యే సోమ కుమారుడు సివేరి అబ్రహం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సోమ భార్య ఇచ్ఛావతి, కుమారుడు అబ్రహం, వారి అనుచరులు

అరకులోయ రూరల్ (అల్లూరి సీతారామ రాజు జిల్లా) : అన్ని విధాలుగా అండగా ఉంటానని నమ్మించి టీడీపీ అధినేత చంద్రబాబు తమను మోసం చేశారని దివంగత మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ కుమారుడు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ రెబల్‌గా పోటీ చేస్తానని ప్రకటించారు. అరకులోయలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు అరకులోయ అసెంబ్లీ అభ్యర్థిగా దొన్నుదొరను ప్రకటించడం పై అబ్రహం తన నివాసంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసి పార్టీనే నమ్ముకున్న తమను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల రాజకీయాలు చేస్తున్న దొన్నుదొరను టీడీపీ అభ్యర్థిగా ప్రకటించడం అన్యాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఓటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సోమ భార్య ఇచ్ఛావతి, సివేరి సురేష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నయా ఆతిథ్యం

స్టార్ హోటళ్లకు దీటుగా హరిత హోటళ్ల ఆధునికీకరణ

- సుమారు రూ.140 కోట్లతో అత్యాధునిక హంగులు
- తొలి దశలో 16 హోటళ్లలో పనులకు శ్రీకారం
- స్విమ్మింగ్ పూల్, స్పా, జిమ్, రెస్టారెంట్లు, బ్యాంకెట్ హాళ్లతో సకల సదుపాయాలు
- పులివెందులలో రూ.23.50 కోట్లతో 4 స్టార్ హోటల్
- ఇప్పటికే విశాఖలోని యాత్రీనివాస్‌లో చురుగ్గా ఆధునికీకరణ పనులు


విశాఖలోని యాత్రీ నివాస్ నమూనా చిత్రం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఆతిథ్య రంగం బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దేశ, విదేశీ పర్యాటకుల అభిరుచులకు తగ్గట్టుగా 'ఆతిథ్య' మౌలిక వసతులను కల్పిస్తోంది. ఇందులో భాగంగా పర్యాటకాభివృద్ధి సంస్థ హరిత హోటళ్లను ఆధునికీకరించేందుకు కార్యాచరణ రూపొందించింది. సుమారు రూ.140 కోట్లతో తొలి దశలో 16 హోటళ్ల ఆధునికీకరణకు శ్రీకారం చుట్టింది. నిర్మాణ రంగంలో అనుభవజ్ఞులైన ఆర్కిటెక్చర్లతో హోటళ్లకు హంగులు అద్దుతోంది.

విశాఖ నుంచి ప్రారంభం..

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఈ-టెండరింగ్ ప్రక్రియ ద్వారా హరిత హోటళ్ల అప్‌గ్రేడ్, పునర్నిర్మాణ పనులు చేపడుతోంది. ఇప్పటికే 16 హోటళ్ల పనులకు పరిపాలన అనుమతులు వచ్చాయి. విశాఖలోని యాత్రీనివాస్ హోటల్‌లో పనులు చురుగ్గా సాగుతున్నాయి. అరకులోని హరిత వ్యాలీ రిసార్టు, నెల్లూరు, ద్వారకాతిరుమలలోని హోటళ్ల పనులు చేపట్టేందుకు టెండర్లు ఖరారయ్యాయి. ఒకట్రెండు రోజుల్లో ఒప్పంద ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించనున్నారు. మరో వారంలోగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని టైడా జంగిల్ బెల్స్ రిసార్టు, విజయపురిసౌత్, శ్రీశైలం, సూర్యలంక, కడప, అరకులోని మయూరి, హార్సిలీహిల్స్, కర్నూలు, గండికోట హోటళ్లతో పాటు నెల్లూరు మైపాడు బీచ్ రిసార్టు, దిండి కోకోనట్ రిసార్టు, అనంతగిరి హిల్ రిసార్టులకు టెండర్లు పిలవనుంది.

అత్యాధునిక సౌకర్యాలతో..

ఆతిథ్య రంగంలోని ప్రైవేటు హోటళ్లకు దీటుగా ఏపీటీడీసీ హరిత హోటళ్లను తీర్చిదిద్దుతోంది. ప్రతి హోటల్‌లో లగ్జరీ ఫర్నీచర్ నుంచి గోడలకు పెయింటింగ్, ఇంటీరియర్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. రెస్టారెంట్, స్పా, మోడ్రన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, సావనీర్ షాపు, మినీ బ్యాంకెట్/సమావేశ మందిరం, టెర్రాస్ ఫ్లోర్, గ్రౌండ్ ఫ్లోర్, టీవీ యూనిట్, హై స్పీడ్ ఇంటర్నెట్, ఉడెన్ ర్యాక్స్, టేబుల్ విత్ మిర్రర్, లైటింగ్, డ్రై-వెట్ ఏరియా ఉండేలా టాయిలెట్ల నిర్మాణం చేపడుతోంది. పార్కింగ్ సౌకర్యం, ల్యాండ్ స్కేపింగ్, పచ్చదనాన్ని పెంచనుంది.

సౌకర్యాల కల్పనలో రాజీపడం

పర్యాటకుల అభిరుచులకు తగ్గట్టుగా సేవలందించేందుకు చర్యలు చేపడుతున్నాం. తొలుత హరిత హోటళ్లను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. అత్యధిక పర్యాటకులు వచ్చే హోటళ్లను ఎంపిక చేసి పనులు ప్రారంభిస్తున్నాం. దశల వారీ అన్ని హోటళ్లలో మార్పులు చేస్తాం. నాణ్యమైన సౌకర్యాల కల్పనలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తి లేదు. స్టార్ హోటళ్లకు దీటుగానే మా రిసార్టులు, హోటళ్లను తీర్చిదిద్దుతాం

– కె.కన్నబాబు, ఎండీ, పర్యాటకాభివృద్ధి సంస్థ

నిర్ణీత కాల వ్యవధిలో..

హోటళ్ల ఆధునికీకరణలో భాగంగా ఈ-టెండర్ల ద్వారా ఎంపిక చేసిన కాంట్రాక్టర్లు, అనుభవం కలిగిన ఆర్కిటెక్చర్ల సమన్వయంతో పని చేస్తున్నాం. సుదీర్ఘ అధ్యయనం తర్వాతే ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాం. పర్యాటక సీజన్ ప్రారంభమయ్యే లోగా పనులు పూర్తి చేసేలా కసరత్తు చేస్తున్నాం. అనుకున్న కాల వ్యవధిలో పూర్తి స్థాయిలో హోటళ్లను అప్‌గ్రేడ్ చేసేలా పర్యవేక్షిస్తున్నాం.

– మల్‌రెడ్డి, ఈడీ (ప్రాజెక్ట్స్), పర్యాటకాభివృద్ధి సంస్థ

పులివెందులలో 4స్టార్ హోటల్

పులివెందులలో రూ.23.50 కోట్లతో 4స్టార్ హోటల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మధ్యలో నిర్మాణం నిలిచిపోయిన 1.71 ఎకరాల్లోని ఓ భవనాన్ని గుర్తించి కొనుగోలు చేసింది. ఇందులో వసతి గదులు, కన్వెన్షన్ సెంటర్ (క్లబ్ హౌస్), జిమ్, పిల్లల ఆటస్థలం, ఎలివేటర్స్, సర్వైలెన్స్ సిస్టమ్, సౌర విద్యుత్ స్టేషన్‌తో పాటు ఇతర ముఖ్యమైన మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయనుంది.

విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు రద్దు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో చేపట్టనున్న ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లు పూర్తిగాను, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేసి, కొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు విజయవాడ డివిజన్ పీఆర్‌వో నుస్రత్ మండ్రుప్కర్ శనివారం తెలిపారు. ఈ నెల 29- ఫిబ్రవరి 25 వరకు గుంటూరు-విశాఖ (17239/17240), కాకినాడ పోర్టు-విశాఖ (17267/17268), మచిలీపట్నం-విశాఖ (17219/17220), గుంటూరు-రాయగఢ్ (17243/ 17244), బిట్రగుంట-విజయవాడ (07977/ 07978) రైళ్లు రద్దయ్యాయి. బిట్రగుంట-చెన్నై సెంట్రల్ (17237/17238) రైళ్లు ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు, 5 నుంచి 9 వరకు, 12 నుంచి 16 వరకు, 19 నుంచి 23 వరకు రద్దు చేశారు. అలాగే, ఈ నెల 29- ఫిబ్రవరి 25 వరకు మచిలీపట్నం-విజయవాడ (07896/07769), నర్సాపూర్-విజయవాడ (07863), విజయవాడ-మచిలీపట్నం (07866), మచిలీపట్నం-విజయవాడ (07770), విజయవాడ-భీమవరం జంక్షన్ (07283), మచిలీపట్నం-విజయవాడ (07870), విజయవాడ-నర్సాపూర్ (07861) రైళ్లు రామవరప్పాడు నుంచి బయలుదేరి, తిరుగు ప్రయాణంలో కూడా ఈ స్టేషన్ వరకే నడవనున్నాయి.

రాహుల్‌ను ప్రధాని చేయడమే లక్ష్యం: షర్మిల


వైఎస్సార్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న షర్మిల

వేంపల్లి: రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఏపీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. ఏపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు శనివారం ఆమె వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలో వైఎస్సార్ సమాధి వద్ద మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, కాంగ్రెస్ నేతలు తులసిరెడ్డి, రఘువీరారెడ్డి, శైలజానాథ్, అహ్మదుల్లాలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు తండ్రి ఆశీర్వాదం కోసం ఇడుపులపాయకు వచ్చినట్లు చెప్పారు. వైఎస్సార్ అడుగుజాడల్లో నడిచేందుకు కాంగ్రెస్‌లో చేరినట్లు చెప్పారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పాలనలో సెక్యులర్ అనే పదానికి అర్థం లేకుండా పోయిందన్నారు. మాజీ మంత్రి అహ్మదుల్లాకు షర్మిల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నా జీవిత చరిత్రను యండమూరి రాస్తున్నారు

- మెగాస్టార్ చిరంజీవి వెల్లడి
- యండమూరికి లోక్‌నాయక్ సాహిత్య పురస్కారం ప్రదానం
- ఇండ్ల రామసుబ్బారెడ్డి, విల్సన్ సుధాకర్, రాధాకృష్ణంరాజుకు జీవన సాఫల్య పురస్కారాలు అందజేత


యండమూరికి పురస్కారం అందజేస్తున్న చిరంజీవి, జస్టిస్ శేష సాయి, యార్లగడ్డ, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

సాక్షి, విశాఖపట్నం/విజయవాడ: సమకాలీన రచయితల్లో ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన యండమూరి వీరేంద్రనాథ్ తన జీవిత చరిత్ర (బయోగ్రఫీ) రాసేందుకు ఆసక్తి చూపించడం అంతులేని సంతోషాన్ని కలిగిస్తోందని సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఎన్టీఆర్ 28వ పుణ్యతిథి, ఏఎన్నార్ శతజయంతి ఉత్సవాలతో పాటు లోక్‌నాయక్ ఫౌండేషన్ 20వ వార్షిక పురస్కారాల ప్రదానోత్సవం సంస్థ వ్యవస్థాపకుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో విశాఖలోని రుషికొండలో శనివారం నిర్వహించారు. ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు రూ.2 లక్షల నగదు బహుమతితో సాహిత్య పురస్కారాన్ని ముఖ్యఅతిథి చిరంజీవి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ప్రముఖ మనో వైద్యుడు ఇండ్ల రామసుబ్బారెడ్డి, అంతర్జాతీయ పర్యాటక శాఖ నిపుణుడు విల్సన్ సుధాకర్ తుల్లుమిల్లి, బెంగళూరు తెలుగు సమాఖ్య అధ్యక్షుడు రాధాకృష్ణంరాజుకు జీవన సాఫల్య పురస్కారాలు అందజేశారు.

ఎన్టీఆర్, ఏఎన్నార్ నుంచి ఎన్నో నేర్చుకున్నా

చిరంజీవి మాట్లాడుతూ.. యండమూరి రాసిన నవలల ఆధారంగా తీసిన చిత్రాలే తనను మెగాస్టార్‌గా చిత్రసీమలో నిలబెట్టాయన్నారు. తెలుగు సినీ పరిశ్రమలో దైవ సమానులైన ఎన్టీఆర్, ఏఎన్నార్‌లతో కలిసి నటించిన సందర్భాలలో వారి నుంచి ఎన్నో జీవిత పాఠాలు నేర్చుకున్నానని చెప్పారు. యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ.. తనకు వచ్చిన నగదు పురస్కారాన్ని అనాథల ఆకలి తీరుస్తున్న అభయ ఫౌండేషన్, వెంకటేశ్వర అకాడమీ నిర్వాహకులకు అందజేస్తున్నానని ప్రకటించి నగదును చిరంజీవి, యార్లగడ్డ చేతుల మీదుగా ఆ సంస్థలకు అందించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి మాట్లాడుతూ.. తెలుగు భాషా వ్యాప్తికి యార్లగడ్డ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.

23 నుంచి అనంతపురంలో లఘు చిత్రోత్సవం

అనంతపురం కల్చరల్: అనంతపురంలో ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు ఆరవ అనంత లఘు చిత్రోత్సవం (షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్) జరుగనుంది. హెచ్‌డీ విజన్ ఇండియా ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు నిర్వహించడానికి నగరంలోని విద్యుత్ కళా వేదికలో ఏర్పాట్లు చేస్తున్నారు. అనంత ప్రాచీన చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టే లఘు చిత్రాలకు ఈ చిత్రోత్సవంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ హీరో, హీరోయిన్, విలన్..ఇలా 14 కేటగిరీల్లో అవార్డులు ఇవ్వనున్నట్లు రషీద్ బాషా తెలిపారు.

పార్థసారథి వ్యాఖ్యలు అవాస్తవం

డీసీఎంఎస్ చైర్ పర్సన్ పడమట స్నిగ్ధ



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు నష్టపోతున్నారంటూ పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని డీసీఎంఎస్ చైర్ పర్సన్ పడమట స్నిగ్ధ ఖండించారు. పార్థసారథి పార్టీ మారుతున్నందు వల్లే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇక్కడి డీసీఎంఎస్ కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన నిజంగానే సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదని నిలదీశారు. ధాన్యం కొనుగోళ్లకు ఆన్‌లైన్ ఎందుకు ఆఫ్‌లైన్ చేయొచ్చుగా అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై ఆమె వివరణ ఇచ్చారు. అవినీతిని నిరోధించేందుకే ప్రభుత్వం ఆన్‌లైన్ విధానం పెట్టిందని, దళారులను నియంత్రించి రైతులకు మేలు చేసేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. తుపాను నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడకూడదనే కొన్ని రోజులు ఆఫ్‌లైన్ విధానం అమలు జరిగిందని గుర్తు చేశారు. తేమ శాతంతో సంబంధం లేకుండా మొలకలు వచ్చినా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. కొనుగోలు చేసిన ప్రతి గింజకు ప్రభుత్వం సొమ్ము చెల్లించిందన్నారు. వైఎస్ జగన్‌తోనే తమ కుటుంబం రాజకీయ జీవితం ప్రారంభించిందని స్నిగ్ధ అన్నారు. ఎప్పటికీ ఆయనతోనే ఉంటామన్నారు. 14 ఏళ్లుగా వైఎస్సార్ సీపీ పార్టీ కోసం పనిచేస్తున్నామని గుర్తు చేశారు. పార్టీలో తమకు న్యాయం జరగాలని మాత్రమే కోరుతున్నామన్నారు.

శోభాయమానం.. రామమయం

అభిషేకం, గర్భాలయ సంప్రోక్షణ

- అయోధ్యలో మరో ప్రధాన క్రతువు పూర్తి
- బాలరామునికి నేడు 125 కలశాలతో మంగళస్నానం
- ప్రాణప్రతిష్ట వేడుక కోసం మొదలైన వీఐపీల రాక

అయోధ్య/న్యూఢిల్లీ: రామాలయ ప్రారంభోత్సం, బాలరాముని ప్రాణప్రతిష్ఠకు ముహూర్తం సమీపిస్తున్న కొద్దీ అయోధ్య మరింత శోభాయమానంగా మారుతోంది. నగమంతటా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ఎటు చూసినా 'శుభవేళ రానే వచ్చింది', 'అయోధ్య సిద్ధమైంది' అంటూ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. ఆహూతులకు హార్దిక స్వాగతం పలుకుతున్నాయి. లౌడ్ స్పీకర్ల నిండా రామ నామం, భక్తి గీతాలు మార్మోగుతున్నాయి. అయోధ్య అణువణువూ రామమయంగా మారింది. రామాలయ ప్రారంభ సన్నాహాలు తుది దశకు చేరుతున్నాయి. గర్భాలయంలో కొలువుదీరిన బాలరాముని విగ్రహాన్ని శనివారం పవిత్ర సరయూ నదీజలాలతో అభిషేకించారు. గర్భాలయాన్ని కూడా నదీ జలాలతో సంప్రోక్షణ చేశారు. మంత్రోచ్చారణ నడుమ శుద్ధీకరణ కార్యక్రమాలు ముగిశాయి. అనంతరం శాస్త్రోక్తంగా వాస్తు శాంతి, అన్నాధివాస, పుష్పాధివాస క్రతువులు జరిపారు. దేశ నలుమూలల నుంచి వచ్చిన ప్రసాదాలు, పుష్పాలతో బాలరామునికి నివేదన జరిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలు, ప్రత్యేక విద్యుద్దీపాలతో అలంకరించారు. బాలరామునికి ఆదివారం 125 కలశాలతో మంగళస్నానం జరగనుంది...



శనివారం పుష్పాలంకరణతో మెరిసిపోతున్న అయోధ్య రామాలయం లోపలి ప్రాంగణం

యజమానులుగా 14 మంది దంపతులు

ప్రాణప్రతిష్ఠ క్రతువులో 14 మంది దంపతులు ముఖ్య యజమానులుగా పాల్గొననున్నారు. వీరిని దేశవ్యాప్తంగా తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, ఈశాన్య ప్రాంతాల నుంచి ఎంపిక చేశారు. వీరందరి సమగ్ర భాగస్వామ్యంలో పూజలు, క్రతువులు జరుగుతాయని రామ జన్మభూమి ట్రస్టు వర్గాలను ఉటంకిస్తూ ఆరెస్సెస్ నేత సునీల్ అంబేడ్కర్ వివరించారు.

జైషే బెదిరింపులు

ప్రాణప్రతిష్ఠ సమీపిస్తున్న వేళ అయోధ్యలో కల్లోలం సృష్టిస్తామంటూ పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చేసిన హెచ్చరిక అలజడి రేపుతోంది. హింసాత్మక ప్రతీకారం తప్పదని శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో హెచ్చరించడంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. నిఘా వర్గాలు పరిస్థితిని డేగ కళ్లతో గమనిస్తున్నాయి.

'రామ' రైల్వేస్టేషన్లకు విద్యుత్ వెలుగులు

రామన్నపేట్ (తెలంగాణ). రామచంద్రపురం (ఆంధ్రప్రదేశ్). రామగిరి (కర్ణాటక). ఇవన్నీ రాముని పేరుతో ఉన్న రైల్వేస్టేషన్లు. ఇలా దేశవ్యాప్తంగా మొత్తం 343 రైల్వేస్టేషన్లున్నాయి. ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఇవన్నీ విద్యుత్ వెలుగుల్లో మెరిసిపోనున్నాయి. రైల్వే శాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రాముని పేరిట ఉన్న రైల్వేస్టేషన్లలో అత్యధికంగా 55 ఏపీలో ఉండటం విశేషం!

దర్శనాలకు బ్రేక్

తాత్కాలిక మందిరంలో పూజలందుకుంటున్న ప్రస్తుత రామ్‌లల్లా విగ్రహాన్ని నూతన గర్భాలయంలోకి చేర్చే ప్రక్రియకు కూడా అర్చకులు శ్రీకారం చుట్టారు. నూతన విగ్రహంతో పాటు ఈ విగ్రహాన్ని కూడా గర్భాలయంలో ప్రతిష్ఠించనుండటం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం నుంచే తాత్కాలిక ఆలయంలో దర్శనాలు నిలిపేశారు. ఈ విగ్రహాన్ని బహుశా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వయంగా గర్భాలయంలోకి తీసుకెళ్తారని అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ అభిప్రాయపడ్డారు. గుడారం నుంచి తాత్కాలిక మందిరంలోకి కూడా ఈ విగ్రహాన్ని ఆదిత్యనాథే తీసుకెళ్లారు.

విమానాల వరద...

అయోధ్యకు వీఐపీల రాక ఇప్పటికే మొదలైంది. ఆదివారం నాటికి ఇది ఊపందుకోనుంది. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి దాదాపు 7,000 మందికి ఆహ్వానాలు అందడం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిని అయోధ్యకు చేరవేసేందుకు సోమవారం ఏకంగా 100కు పైగా చార్టర్డ్ ఫ్లైట్లు రానున్నట్టు చెబుతున్నారు. వీటి తాకిడిని తట్టుకోవడం కొత్తగా నిర్మించిన మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయానికి శక్తికి మించిన పనే కానుంది. ఇప్పటికే 40కి పైగా విమానాల ల్యాండింగ్‌కు విజ్ఞప్తులు అందినట్టు చెబుతున్నారు. కానీ నిబంధనల ప్రకారం ప్రధాని ప్రయాణించే ఎయిరిండియా వన్ ల్యాండయ్యాక విమానాశ్రయంలోకి మరే విమానాన్నీ అనుమతించరు. ఈ నేపథ్యంలో వీఐపీలు దిగీ దిగగానే వచ్చిన విమానాన్ని వచ్చినట్టే వారణాసి, లఖ్‌నవూ తదితర సమీప విమానాశ్రయాలకు పంపనున్నారు. ప్రధాని వెనుదిరిగాక వాటిని ఒక్కొక్కటిగా తిరిగి అయోధ్యకు అనుమతిస్తారు.

2 నెలలు 2 కోట్ల మంది!

రామాలయ ప్రారంభం అనంతరం అయోధ్యకు దేశ నలుమూలల నుంచీ భారీగా భక్తులను తరలించేలా బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జనవరి 25 నుంచి మార్చి 25 దాకా 2 కోట్ల మందికి దర్శనం కల్పించనుంది. ఒక్కో లోక్‌సభ నియోజవర్గం నుంచి 5 వేల మంది చొప్పున మొత్తం 543 లోక్‌సభ స్థానాల నుంచీ భక్తులను తరలించనుంది. ఇందుకోసం వందలాది ప్రత్యేక రైళ్లతో పాటు బస్సులు తదితర ఏర్పాట్లు చేస్తోంది.

ఫొటోలు లీకయ్యాయి: పూజారి

ప్రాణప్రతిష్ఠకు ముందే బాలరాముని విగ్రహం ఫొటోలు లీకవడంపై అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. దీనిపై దర్యాప్తుకు డిమాండ్ చేశారు. ''ప్రాణప్రతిష్ఠ జరగకుండా మూలవిరాట్టు ఫొటోలు విడుదల చేయడం సరికాదు. ముఖ్యంగా నేత్రాలను బహిర్గతపరచడం పూర్తిగా నిషిద్ధం. కళ్లు కనిపిస్తున్నది అసలు విగ్రహం కాదు. ఒకవేళ అది అసలు విగ్రహమే అయితే ఫొటోను లీక్ చేసిందెవరో కనిపెట్టి శిక్షించాలి'' అని కోరారు. ప్రాణప్రతిష్ఠ జరగనున్న బాలరామునికి సంబంధించి శుక్రవారం రెండు ఫొటోలు వెలుగు చూడటం తెలిసిందే. ఒకదాంట్లో కళ్లకు పసుపు వస్త్రం కట్టి ఉండగా మరొక దాంట్లో కళ్లు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాణప్రతిష్ఠకు సంబంధించి ఎలాంటి తప్పుడు కంటెంట్‌నూ వ్యాప్తి చేయొద్దని ప్రింట్, టీవీ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికలకు కేంద్రం సూచించింది.

1,265 కిలోల లడ్డూ, 400 కిలోల తాళం





అయోధ్య రామునికి దేశ విదేశాల నుంచి వినూత్న కానుకల వరద కొనసాగుతూనే ఉంది. వీటిలో భాగంగా ఏకంగా 1,265 కిలోల లడ్డూ, 400 కిలోల తాళం శనివారం అయోధ్య చేరాయి. లడ్డూను హైదరాబాద్‌కు చెందిన నాగభూషణంరెడ్డి అనే భక్తుడు, తాళాన్ని యూపీలోని అలీగఢ్‌కు చెందిన సత్య ప్రకాశ్ శర్మ దంపతులు తయారు చేయించారు. శర్మ ఇటీవలే మరణించారు. తాళాన్ని రామునికి సమర్పించాలంటూ చివరి కోరిక కోరారు. ఆ మేరకు ఆయన భార్య దాన్ని అయోధ్య చేర్చారు. దీన్ని ప్రపంచంలోకెల్లా అతి పెద్ద తాళంగా చెబుతున్నారు. తాళాల తయారీకి అలీగఢ్ దేశవ్యాప్తంగా ప్రసిద్ధి. 25 మంది 3 రోజుల పాటు శ్రమించి లడ్డూను తయారు చేసినట్టు నాగభూషణంరెడ్డి చెప్పారు. ఇది నెల రోజుల పాటు పాడవకుండా ఉంటుందన్నారు.

ప్రత్యేక ప్రసాదాలు



ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక ప్రసాదాలు అలరించనున్నాయి. టిప్లా, బాదం మిఠాయి, మటర్ కచోరీ తదితరాలను సోమవారం బాలరామునికి నివేదిస్తారు. అనంతరం వాటిని, తిరుమల శ్రీవారి లడ్డూలు, 1,265 కిలోల భారీ లడ్డూతో పాటు దేశ నలుమూలల నుంచి వచ్చిన ఇతర ప్రసాదాలను భక్తులకు అందిస్తారు. మరోవైపు బాలరాముని నివేదన కోసం లక్నో నుంచి ఛప్పన్ భోగ్ (56 రకాల భోజన పదార్థాల)తో కూడిన వెండి థాలీ కూడా అయోధ్యకు చేరింది.

రంగనాథుని సేవలో మోదీ

భజన, కంబ రామాయణ శ్రవణం • తమిళనాడులో ఆలయాల సందర్శన


సాక్షి, చెన్నై/ తిరుచిరాపల్లి: కొద్దిరోజులుగా శ్రీరాముడి జీవితంతో ముడిపడి ఉన్న ఆలయాలను సందర్శిస్తున్న ప్రధాని మోదీ అందులో భాగంగా శనివారం తమిళనాడులోని ద్వీప పట్టణం 'శ్రీరంగం'లోని ప్రఖ్యాత శ్రీ రంగనాథస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. శనివారం ఉదయం ధోతి, అంగవస్త్రం, రుద్రాక్షమాలతో తమిళ సంప్రదాయ ఆహార్యంలో ఆలయానికి విచ్చేసిన ప్రధాని మోదీకి ఆలయ నిర్వహణ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారికి వేదాలు పఠిస్తూ పండితులు తోడు వచ్చారు. మోదీ ఆ తర్వాత రంగనాథస్వామివారిని దర్శించుకున్నారు. రామానుజాచార్య, చక్రత్తాళ్వార్ సన్నిధాలను సందర్శించారు. ఆలయ ఏనుగు ఆండాళ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏనుగు మౌతార్గాన్ వాయిస్తూ ఆహ్వానం పలకడం విశేషం. భారత ప్రధాని రంగనాథ ఆలయాన్ని దర్శించుకోవడం ఇదే తొలిసారి. 12వ శతాబ్దానికి చెందిన ప్రఖ్యాత తమిళ కవి కంబ రచించిన కంబ రామాయణాన్ని ఈ సందర్భంగా మోదీ పారాయణం చేశారు. తమిళనాడులోని ప్రఖ్యాత వైష్ణవదేవాలయాల్లో రంగనాథాలయం ముఖ్యమైనది. 108 దివ్య దేశాల్లో ఒకటిగా ప్రసిద్ధికెక్కింది.

రామేశ్వరం ఆలయంలోనూ...

శనివారం మధ్యాహ్నం మోదీ రామేశ్వరం వెళ్లారు. అగ్నితీర్థం బీచ్‌లో పుణ్యస్నానం ఆచరించారు. 22 పవిత్ర తీర్థాలలో స్నానం చేశారు. ప్రాచీన శివాలయమైన ప్రఖ్యాత రామనాథ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. భక్తి, భజన కార్యక్రమాల్లో పాల్గొని భజన చేశారు. రామయణ గాథతో ఈ ఆలయానికి గాఢానుబంధం ఉంది. అనంతరం పట్టణంలోని బీజేపీ కార్యకర్తలు, స్థానికులతో మోదీ మాట్లాడారు. రాత్రి రామేశ్వరంలోని రామకృష్ణ మఠంలో బస చేశారు. ఆదివారం ఉదయం ఆయన మళ్లీ రామేశ్వరం అగ్ని తీర్థంలో పవిత్ర స్నానం చేసి మరోమారు రామనాథస్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం సమీప గ్రామంలోని కోదండరామ స్వామి దర్శనంతో మోదీ మూడు రోజుల తమిళనాడు పర్యటన పూర్తవుతుంది.

తిరుచిరాపల్లిలో రోడ్ షో

తిరుచిరాపల్లి పురవీధుల్లో జనం మోదీకి ఘన స్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపులా పూలవర్షం కురిపించారు. వారందరికీ వనక్కమ్ అంటూ మోదీ అభివాదం చేశారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆ మార్గమంతా మార్మోగిపోయింది. అక్కడి నుంచి శ్రీరంగం వైపుగా మోదీ రోడ్‌షో కొనసాగింది.



రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయంలో ప్రధాని మోదీ

రష్మిక డీప్ ఫేక్ కేసులో నిందితుడి అరెస్ట్

న్యూఢిల్లీ: సినీ నటి రష్మికా మందన్నడీప్ ఫేక్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఢిల్లీ పోలీసులు శనివారం వెల్లడించారు. అతన్ని ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ఈమని నవీన్ (23) అనే బీటెక్ గ్రాడ్యుయేట్‌గా గుర్తించారు. రష్మికను అభ్యంతరకరంగా చిత్రిస్తూ అతను రూపొందించిన ఫేక్ వీడియో బాగా వైరలవడం తెలిసిందే. దీనిపై గతేడాది నవంబర్ 10న ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేశారు. నిందితున్ని గుర్తించేందుకు మెటా సాయం తీసుకున్నారు. అతడిని ఢిల్లీకి తీసుకువచ్చి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురు నక్సల్స్ మృతి

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. బాలంనేద్ర సమీపాన బేశంగుట్టల్లో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. ఘటనాస్థలిలో రెండు తుపాకులు, ఒక పిస్టల్ లభించాయని డీఎస్పీ ఫరిమా తెలిపారు.

శబరిమల ఆలయానికి రికార్డు ఆదాయం

శబరిమల: ప్రఖ్యాత శబరిమల ఆలయానికి మండల– మకరవిలక్కు పూజల సందర్భంగా ఈసారి రికార్డు స్థాయిలో ఆదాయం లభించినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వామ్ బోర్డు(టీడీబీ) తెలిపింది. గత ఏడాది ఇదే సీజన్‌లో రెండు నెలల్లో 44 లక్షల మంది అయ్యప్పను సందర్శించుకోగా, ఈసారి 50 లక్షల మంది వచ్చారని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ చెప్పారు. రూ.357.47 కోట్ల ఆదాయం లభించిందన్నారు. ఇది గతేడాది కంటే రూ.10 కోట్లు ఎక్కువని చెప్పారు.

హాస్టల్‌లో అగ్ని ప్రమాదం.. 13 మంది సజీవ దహనం

బీజింగ్: చైనాలోని హెనాన్ ప్రావిన్సులో శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో 13 మంది బాలలు మృత్యువాతపడ్డారు. యన్‌షాన్పు గ్రామంలోని ఇంగ్‌కై ప్రైవేట్ స్కూల్ హాస్టల్‌లో ఘటన చోటుచేసుకుంది. మృతులందరూ 9, 10 ఏళ్ల మూడో గ్రేడ్ విద్యార్థులని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో హాస్టల్‌లో 30 మంది వరకు విద్యార్థులున్నారు. 13 మంది చనిపోగా మిగతా వారిని ఫైర్ సిబ్బంది రక్షించారు. తీవ్రంగా కాలిన గాయాలతో ఒక వ్యక్తి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.

మయన్మార్ సరిహద్దుల్లో కంచె

హోం మంత్రి అమిత్ షా

గువాహటి: భారత్–మయన్మార్ సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించారు. మయన్మార్‌తో సరిహద్దులకు కూడా పూర్తి స్థాయిలో ముళ్ల కంచె నిర్మిస్తామని చెప్పారు. రెండు దేశాల సరిహద్దుల్లో ప్రజలు స్వేచ్ఛగా సంచరించే వెసులుబాటును సైతం రద్దు చేసేందుకు యోచిస్తున్నామని ప్రకటించారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. భారత్–మయన్మార్ మధ్య అరుణాచల్ ప్రదేశ్, నాగాల్యాండ్, మణిపూర్, మిజోరంల రాష్ట్రాల మీదుగా 1,643 కిలోమీటర్ల పొడవైన సరిహద్దుంది. యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా 2018 నుంచి సరిహద్దులకు ఇరువైపులా 16 కిలోమీటర్ల దూరం వరకు వీసా లేకుండా ప్రజలు సంచరించేందుకు కేంద్రం వీలు కల్పించింది. ఈ వెసులుబాటును ఆసరాగా చేసుకుని మయన్మార్‌కు చెందిన వేలాది మంది భారత భూభాగంలో అక్రమంగా నివాసం ఉండటంపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. అమిత్ షా ప్రకటనతో అక్రమ చొరబాట్లతో ఇక చెక్ పడనుంది. శనివారం అమిత్ షా అయిదు అస్సాం పోలీస్ కమాండో బెటాలియన్ల మొదటి బ్యాచ్ పాసింగ్ ఔట్ పరేడ్‌నుద్దేశించి, ఆ తర్వాత సలోనిబారిలో సశస్త్ర సీమా బల్ 60వ అవతరణ దినోత్సవంలో మాట్లాడారు. సరిహద్దులను కాపాడటంతోపాటు ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా తమ విధులను ఎస్ఎస్‌బీ, ఇతర కేంద్ర బలగాలు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ హయాంలో పదేళ్లలో దేశంలో శాంతిభద్రతలు గణనీయంగా మెరుగయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై విమర్శలు సంధించారు. కాంగ్రెస్ హయాంలో ఉద్యోగాలు రావాలంటే యువత లంచాలు ఇవ్వాల్సి వచ్చేదని, నేడు బీజేపీ పాలనలో ఉద్యోగాల కోసం ఒక్క పైసా కూడా ఎవరికీ ఇవ్వాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠపై ఆయన.. దాదాపు 550 ఏళ్ల తర్వాత రామ్ లల్లా తిరిగి అయోధ్యకు రావడం యావత్ దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. మూడేళ్లలో దేశంలో నక్సల్స్ ఉనికి లేకుండా చేస్తామని చెప్పారు.




శనివారం తేజ్‌పూర్‌లో 13వ త్రైవార్షిక బథౌ సభలో దోలు వాయిస్తున్న అమిత్ షా

సోరెన్‌పై ఈడీ ప్రశ్నల వర్షం

ఏడు గంటలకుపైగా విచారణ

రాంచీ: జార్ఖండ్‌లో భూకుంభకోణం, సంబంధిత మనీ లాండరింగ్ కేసులో ఆఫీసుకొచ్చి విచారణకు హాజరుకావాలని ఏడు సార్లు సమన్లు ఇచ్చినా బేఖాతరు చేసిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు చివరకు ఆయన ఇంటికే వచ్చి విచారించారు. ఈడీ అధికారులు వస్తున్నారన్న వార్తతో జార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) కార్యకర్తలు రావడంతో ఈడీ అధికారుల రక్షణ కోసం భద్రతాబలగాలు భారీ ఎత్తున మొహరించారు. దీంతో ఇంటి పరిసరాలు ఖాకీవనాన్ని తలపించాయి. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు రాంచీలోని ఆయన నివాసానికి చేరుకున్న ఈడీ అధికారులు సోరెన్‌పై సుదీర్ఘంగా ఏడు గంటలకుపైగా ప్రశ్నలు సంధించారు. కేసుపై పలు వివరాలు అడిగారు. ఈ సందర్భంలో రాష్ట్ర మంత్రి జోబా మాంఝీ, కాంగ్రెస్ ఎమ్మెల్యే దీపికా పాండే సింగ్, రాజ్యసభ ఎంపీ మహువా మాజీ, కొందరు పార్టీ ఎమ్మెల్యేలు ఇంట్లోనే ఉన్నారు. రాష్ట్ర డీజీపీ అజయ్‌సింగ్ సైతం అక్కడే ఉన్నారు. జేఎంఎం గిరిజన కార్యకర్తలు కొందరు విల్లు, బాణాలతో సోరెన్ ఇంటిపరిసరాల్లో గుమిగూడి ఈడీ వ్యతిరేక నినాదాలిచ్చారు. ఈడీ వ్యతిరేక ర్యాలీలు జరక్కుండా రాంచీ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఉత్కర్ష్ ఇంటి పరిసరాల్లో కర్ఫ్యూ విధించారు. ఈడీ చర్యపై జేఎంఎం కార్యకర్తలు, గిరిజన సంఘాల నేతలు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాకు దిగారు.



ఇప్పటికే 14 అరెస్టులు

భూ హక్కులను మాఫియా అక్రమంగా చేతులు మార్చి కోట్లు కొల్లగొట్టారని ఈడీ గతంలో ఆరోపించింది. ఇప్పటికే ఈ కేసులో 2011 బ్యాచ్ ఐఏఎస్ అధికారి ఛావీ రంజన్ సహా 14 మందిని ఈడీ అరెస్ట్‌చేసింది. ఈ కేసులో బాధితుడిగా నాటకం ఆడుతూ సీఎం రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేయిస్తున్నాడని బీజేపీ ఆరోపిస్తోంది. సీఎంను కేసులోకి లాగి ప్రభుత్వాన్ని కూలదోయాలని మోదీ సర్కార్ కుట్ర పన్నిందని జేఎంఎం ఆరోపిస్తోంది.

నా పై కుట్ర: సోరెన్

ఏడు గంటలపాటు ఈడీ విచారణ ముగిశాక ఇంటిబయట కార్యకర్తలనుద్దేశించి సోరెన్ మాట్లాడారు. '' నా పై కుట్ర పన్నారు. కుట్రను త్వరలోనే బయటపెడతా. మనం ఎవరికీ భయపడేది లేదు. మీ విశ్వాసాన్ని సమున్నతంగా నిలిపేందుకు బుల్లెట్లనైనా ఎదుర్కొంటా. నాకు మద్దతుగా ఇక్కడికొచ్చిన మీకందరికీ ధన్యవాదాలు'' అని సోరెన్ ప్రసంగించారు.

ప్రతి 15 ఏళ్లకు రూ.10 వేల కోట్లు కావాలి

జమిలి ఎన్నికలకు కావాల్సిన కొత్త ఈవీఎంలపై ఈసీ అంచనా

న్యూఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వనరులపై కేంద్ర ఎన్నికల సంఘం అంచనాలు వేస్తోంది. ఒకే విడతలో లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరపాల్సి వస్తే కొత్త ఈవీఎంల కొనుగోలుకు ప్రతి 15 ఏళ్లకు రూ.10 వేల కోట్లు అవసరమవుతాయని లెక్కలు కట్టింది. ఒక్కో ఈవీఎం జీవిత కాలం 15 ఏళ్లు కాగా, ఒక్కో మెషీన్‌ను మూడు సార్లు వాడుకోవచ్చని తెలిపింది. ఏకకాలంలో జరిపే ఎన్నికలకు దేశవ్యాప్తంగా 11.80 లక్షల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒక్కో పోలింగ్ బూత్‌లో జత ఈవీఎంలు.. ఒకటి లోక్‌సభకు, మరోటి శాసనసభ నియోజకవర్గానికి అవసరమవుతాయి. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని బ్యాలెట్ యూనిట్(బీయూ)లు 46,75,100, కంట్రోల్ యూనిట్(సీయూ)లు 33,62,300, వీవీప్యాట్‌లు 36,62,600 అవసరమవుతాయని కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే తెలిపింది. కనీసం ఒక బీయూ, ఒక సీయూ, ఒక వీవీప్యాట్‌లను కలిపి ఒక ఈవీఎంగా పరిగణిస్తారు. ఒక బీయూ ఖరీదు రూ.7,900, ఒక సీయూ ఖరీదు రూ.9,800, ఒక వీవీప్యాట్ ఖరీదు రూ.16,000గా తాజాగా నిర్ణయించింది. అదనంగా పోలింగ్, భద్రతా సిబ్బంది, ఈవీఎంల నిర్వహణ కేంద్రాలు, మరిన్ని వాహనాలు అవసరమవుతాయని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. కొత్తగా ఈవీఎల తయారీ, ఇతర సౌకర్యాలను సమకూర్చుకున్నాక 2029లో మాత్రమే మొదటి జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు అవకాశం ఉందని స్పష్టం చేసింది.

దేశ ప్రజాస్వామ్యానికి విఘాతం: ఆప్

న్యూఢిల్లీ: జమిలి ఎన్నికల విధానం దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలిగిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన ఆప్ ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఒకే దేశం–ఒకే ఎన్నిక విధానం దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ మౌలిక స్వరూపం, సమాఖ్య విధానాలను దెబ్బతీస్తుంది. పార్లమెంట్, శాసనసభల్లో హంగ్ ఏర్పడిన సందర్భాల్లో ఈ విధానంలో పరిష్కారం లేదు. పైపెచ్చు పార్టీ ఫిరాయింపులను, ఎమ్మెల్యేలు, ఎంపీలను బహిరంగంగానే కొనుగోలు చేసేందుకు దారులు చూపుతుంది. జమిలి ఎన్నికల నిర్వహణతో ఆదా అయ్యే ప్రజాధనం కేంద్ర వార్షిక బడ్జెట్‌లో కేవలం 0.1 శాతం మాత్రమే. సంకుచిత ఆర్థిక లాభాలు, పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాంగం, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను త్యాగం చేయజాలం'అని ఆప్ పేర్కొంది.

కులమతాల చిచ్చు పెడుతున్నారు

విద్వేషంతో విడగొడుతున్నారు • బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శ

ఇటానగర్: కులం, మతం ప్రాతిపదికన దేశ ప్రజలను మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ విడగొడుతోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర శనివారం అరుణాచల్ ప్రదేశ్‌లో అడుగుపెట్టిన సందర్భంగా దోయ్‌ముఖ్‌లో రాహుల్ స్థానికులనుద్దేశించి ప్రసంగించారు. '' దేశంలో విద్వేషం చిమ్మడమే బీజేపీ పని. తమ కులం, మతం గొప్పదంటూ దేశ ప్రజలు తమలో తాము ఘర్షణలుపడేలా బీజేపీ కుట్రలు చేస్తోంది. కొద్ది మంది పారిశ్రామికవేత్తల కోసమే బీజేపీ పనిచేస్తోంది. జనం కష్టాలు ఆ పార్టీకి పట్టవు. ప్రజాసమస్యల పరిష్కారం కోసమే వారి ఐక్యత కోసం కాంగ్రెస్ కృషిచేస్తోంది'' అని రాహుల్ వ్యాఖ్యానించారు. కొద్దిరోజులుగా అస్సాంలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్ర మార్గమధ్యంలో శనివారం పాపుం పరే జిల్లా గుండా అరుణాచల్ ప్రదేశ్‌లో అడుగుపెట్టింది. అరుణాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ నబాం టుకీ రాహుల్‌కు ఘన స్వాగతం పలికారు. శనివారం ఒక్కరోజు మాత్రమే అరుణాచల్‌లో యాత్ర కొనసాగి ఆదివారం మళ్లీ అస్సాంలోకి అడుగుపెట్టనుంది.

నిక్కీ హేలీ నా రన్నింగ్ మేట్ కాదు: ట్రంప్

వాషింగ్టన్: అధ్యక్ష పదవి రేసులో రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీదారుగా ఉన్న భారతీయ అమెరికన్ నిక్కీ హేలీ తన రన్నింగ్ మేట్ (ఉపాధ్యక్ష పదవి అభ్యర్థి) కాదని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆమెకు అంత సామర్థ్యం లేదని, ఉపాధ్యక్ష పదవికి ఆమెను ఎంపిక చేసుకోనని వ్యాఖ్యానించారు. అధ్యక్ష పదవి రేసులో రిపబ్లికన్ పార్టీ తరఫున అగ్రభాగాన ఉన్న ట్రంప్ శుక్రవారం కాంకార్డ్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడారు. న్యూహ్యాంప్‌షైర్‌లో ట్రంప్‌కు సమీప ప్రత్యర్థిగా ఉన్న నిక్కీ హేలీ..తాను ఉపాధ్యక్ష పదవి రేసులో లేనని ఇప్పటికే ప్రకటించగా ట్రంప్ పైవిధంగా స్పందించడం గమనార్హం. అదేవిధంగా, ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో నిక్కీ హేలీని జాతిపరంగా హేళన చేశారు. పంజాబ్‌కు చెందిన సిక్కు తల్లిదండ్రుల కుమార్తె అయిన నిక్కీ హేలీని 'నింబ్రా'అంటూ పలుమార్లు పేర్కొన్నారు. నిక్కీ తల్లిదండ్రులు అమెరికన్లు కానందున అధ్యక్ష పదవికి ఆమె అర్హురాలు కాదని ఇటీవల పేర్కొన్న ట్రంప్..ఆమె పేరును 'నిమ్రద'అంటూ తప్పుగా ఉచ్చరించారు. సౌత్ కరోలినాకు రెండు పర్యాయాలు గవర్నర్‌గా పనిచేసిన నిక్కీ హేలీ అసలు పేరు నిమ్రతా నిక్కీ హేలీ. వివాహానంతరం నిక్కీ హేలీగా మార్చుకున్నారు.

గురక పెట్టొద్దన్నందుకు పొడిచేశాడు

మేరీల్యాండ్: చెవులకు చిల్లులు పడేలా గురక పెట్టకురా అన్నందుకు ఓ పెద్దాయనను పొడిచి చంపిన ఘటన అమెరికాలో జరిగింది. పెన్సిల్వేనియా రాష్ట్రం మోంట్‌గోమేరీ కౌంటీలో 62 ఏళ్ల రాబర్ట్ వాలెస్ తల్లితో కలిసి ఉంటున్నాడు. అదే డూప్లెక్స్ భవనంలో 55 ఏళ్ల క్రిస్టఫర్ కేసీ ఒంటరిగా ఉంటున్నాడు. క్రిస్టఫర్ పెడుతున్న భారీ గురకను వినలేకపోతున్నానని ఏడాదిన్నరగా రాబర్ట్ చెప్పీచెప్పీ విసిగిపోయాడు. విషయం పోలీసుల దాకా వెళ్లింది. వాళ్లు నచ్చజెప్పినా లాభం లేకపోయింది. క్రిస్టఫర్, రాబర్ట్‌ల పడక గదులు పక్కపక్కనే ఉండటం, ఒక చెక్క గోడ మాత్రమే అడ్డుగా ఉండటంతో గురక రాబర్ట్‌కు బాగా ఇబ్బందిపెట్టేది. విసిగిపోయిన పెద్దాయన చివరకు జనవరి 15న సాయంత్రం క్రిస్టఫర్ వరండా దగ్గరికొచ్చి బెదిరించాడు. వినకపోవడంతో అతని కిటికీ స్క్రీన్‌ను చింపేసి చంపేస్తానని అరిచాడు. ఒకనొక సమయంలో నీ గురక సమస్యకు శస్త్రచికిత్స చేయిస్తానని కూడా మాట ఇచ్చాడు. వాగ్వాదం చాలాసేపు జరిగి ఆగిపోయే సమయానికి క్రిస్టఫర్ తలుపుతీయడంతో రాబర్ట్ మళ్లీ తిట్లపురాణం మొదలెట్టాడు. వీరావేశంతో ఉన్న గురకమహాశయుడు వెంటనే కత్తితో రాబర్ట్ గుండెలపై పలుమార్లు పొడిచి చంపాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.

డబ్బుల కోసం బామ్మను చంపేశాడు


న్యూఢిల్లీ: జల్సాగా తిరగాలనే కోరికతో ఓ 15 ఏళ్ల బాలుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. స్నేహితుడి సాయంతో ఎవరికీ అనుమానం రాకుండా బామ్మను చంపేసి, ఆమె దగ్గరున్న డబ్బులు ఎత్తుకుపోయాడు. ఈ ఘటన ఢిల్లీలోని షహదారా ఏరియాలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. జీటీబీ ఎన్‌క్లేవ్‌లోని ఓ ఇంట్లో వృద్ధ దంపతులు నివాసం ఉంటున్నారు. పక్క వీధిలోనే వారి కుమారుడి కుటుంబం ఉంటోంది. గురువారం మధ్యాహ్నం వృద్ధురాలు(77) ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో తొమ్మిదో తరగతి చదివే ఆమె మనవడు స్నేహితుడితో వారింటికి కలిసి వచ్చాడు. ఆ సమయంలో బామ్మ నిద్రిస్తుండటం గమనించి, దుప్పటితో ఆమెను ఊపిరాడకుండా గట్టిగా అదిమారు. ఆపైన పదునైన వస్తువుతో నుదుటిపై గట్టిగా కొట్టడంతో ఆమె చనిపోయింది. అనంతరం బాలురిద్దరూ బీరువాలో ఉన్న రూ.14 వేలను తస్కరించి వెళ్లిపోయారు. కొద్దిసేపయ్యాక ఇంటికి చేరుకున్న వృద్ధుడు.. భార్య నిద్రలోనే చనిపోయిందని భావించి, కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. వారు వచ్చి వృద్ధురాలి నుదుటి గాయం ఉన్న విషయాన్ని గుర్తించారు. బీరువా లాకర్‌లో డబ్బు మాయమైన విషయాన్ని తెలుసుకున్న వృద్ధుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు శుక్రవారం మనవడిని విచారించగా అసలు విషయం వెలుగుచూసింది.

స్వతంత్ర పాలస్తీనాకు నెతన్యాహు నో

టెల్ అవీవ్: గాజాలో యుద్ధం ముగిశాక స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటు చేయాలన్న అగ్ర రాజ్యం అమెరికా ప్రతిపాదనను తిరస్కరించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. హమాస్ నిర్మూలన, బందీల విడుదలతో సంపూర్ణ విజయం లభించేదాకా గాజాలో యుద్ధం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు మరికొన్ని నెలలు పడుతుందని చెప్పారు. గాజాలోని 25 వేల మంది ప్రజలు మృత్యువాత, 85% మంది ప్రజలు వలసబాట పట్టిన నేపథ్యంలో యుద్ధం విరమించుకునేలా చర్చలు జరపాలంటూ ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెరుగుతోంది. అమెరికా సహా పలు దేశాలు 'రెండు దేశాల'విధానాన్ని పునరుద్ధరించాలంటూ కోరుతున్నాయి. అయితే, నెతన్యాహు తాజా ప్రకటనతో యుద్ధం విషయంలో ఇజ్రాయెల్ నిర్ణయంలో మార్పులేదని స్పష్టమైంది. నెతన్యాహు వ్యాఖ్యలపై అమెరికా జాతీయ భద్రతా సలహాదారు ప్రతినిధి జాన్ కిర్బీ స్పందిస్తూ.. ఇజ్రాయెల్, అమెరికాలు ఒకే అంశంపై భిన్నంగా ఆలోచించడం సహజమేనన్నారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 21 । జనవరి । 2024



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 520.30 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది.



సీఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి
సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపీ కేశినేని నాని అన్నారు. పెండ్యాలలో రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ప్రారంభించారు. -8లో▸



నిత్యాన్నదానానికి విరాళం
ఇంద్రకీలాద్రి: బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో జరిగే నిత్యాన్నదానానికి హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌కు చెందిన భారతుల రవిశంకర్ కుటుంబం శనివారం రూ.లక్ష విరాళం సమర్పించింది.

న్యూస్‌రీల్

పీహెచ్‌సీల్లో కాన్పులు పెరగాలి



లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే కాన్పుల సంఖ్య పెరగాలని వైద్యాధికారులను డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని ఆదేశించారు. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ వైద్యాధికారులతో ఆమె శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తగు సూచనలు చేశారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఆస్పత్రిలో చికిత్స పొంది, డిశ్చార్జి తర్వాత ఇంటికి వచ్చిన రోగుల నివేదికను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. పీహెచ్‌సీల్లో అన్ని వేళలా కాన్పులు నిర్వహించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు నిర్వహణ సక్రమంగా, కచ్చితత్వంతో ఉండాలని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం డీపీఎంఓ డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి దేవస్థానం చైర్మన్‌గా భరద్వాజ



జగ్గయ్యపేట అర్బన్: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ వాల్మీకోద్భవ శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మన్‌గా వత్సవాయి మండలం, మక్కపేట గ్రామానికి చెందిన కొమరగిరి భరద్వాజ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర దేవదాయశాఖ నుంచి వచ్చిన నియామక ఉత్తర్వులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను శనివారం తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో భరద్వాజకు అందజేసి అభినందనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి వెంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే ఉదయభానుకు భరద్వాజ కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలగిరి దేవస్థాన మాజీ చైర్మన్ పసుపులేటి సుబ్రహ్మణ్యం, విశ్వభారతి, శ్రీలక్ష్య కళాశాలల డైరెక్టర్ కె.పద్మశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్‌లో ఘనంగా క్రీడా సంబరాలు

గన్నవరం: క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్య పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహ్మద్ ఇంతియాజ్ అన్నారు. స్థానిక వీఎస్ సెయింట్‌జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో శనివారం క్రీడా సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంతియాజ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాలలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తానని ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేపీ రావు తెలిపారు. తొలుత 200 మీటర్ల రిలే పరుగు పోటీలు నిర్వహించారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్‌కుమార్ అధ్యక్షత వహించారు. బార్ అసోసియేషన్ ఆఫ్ గన్నవరం అధ్యక్షుడు తిరివీధి వెంకయ్య, జీఆర్‌కె అండ్ పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణ రావు, సీనియర్ బ్రదర్ జిమ్మి కురియాకోస్, బ్రదర్ భల్లా జోసఫ్, బ్రదర్ జయబాలన్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైవిధ్య విప్లవం

- సరికొత్త పథకాలతో ప్రజల చెంతకే వైద్య సేవలు
- రోగుల ఇంటి వద్దే అవసరమైన మందుల పంపిణీ
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక యంత్ర పరికరాలు
- హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి
- సమర్థంగా వైఎస్సార్ ఆరోగ్య శ్రీ సేవలు



పీహెచ్‌సీలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వ్యాధి నిర్ధారణ యంత్ర పరికరాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగింది. ప్రభుత్వాస్పత్రులకు వెళ్తే నాణ్యమైన వైద్యంతో ఆరోగ్యం కుదుటపడుతుందని ప్రజలు భావిస్తున్నారు. కచ్చిత వ్యాధి నిర్ధారణతోపాటు, సరైన సమయంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటంతో ప్రభుత్వాస్పత్రులను పెద్ద సంఖ్యలో రోగులు ఆశ్రయిస్తున్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య రెండు రెట్లు పెరగడమే ఇందుకు నిదర్శనం. విజయవాడ ప్రభుత్వాస్పత్రికి గతంలో రోజుకు 1200 మంది రోగులు ఓపీకి వచ్చేవారు. ఇప్పుడు వారి సంఖ్య 3,500కు చేరింది. మరోవైపు ప్రజారోగ్యంపై సైతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గ్రామాలకే వైద్యులను పంపించ డంతో పాటు, వ్యాధులపై విస్తృతంగా అవగాహన కలిగిస్తోంది. దీర్ఘకాలిక వ్యాధుల వల్ల దుష్ఫలితాలకు గురికాకుండా క్రమంతప్పకుండా మందులు వాడేలా రోగులను చైతన్యపరుస్తోంది.

గడప వద్దకే మందులు

వైద్య రంగంలో వినూత్న పథకాలతో గ్రామాలకే స్పెషలిస్టు వైద్యులను పంపిన ప్రభుత్వం, ఇప్పుడు గడప వద్దకే మందుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. గుండె జబ్బులు, కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులబారిన పడి కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన మందులను ప్రత్యేకంగా కొనుగోలు చేసి వారి ఇంటికే చేర్చుతోంది. అలాంటి రోగులు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వస్తే, గతంలో వారు ఏ మందులు వాడుతున్నారో అక్కడ ఉన్న స్పెషలిస్టు వైద్యులు పరిశీలిస్తారు. తమ వద్ద ఉన్న మందులు అందించడంతో పాటు, ప్రత్యేకంగా అవసరమైన మందులను సీడీఎస్ యాప్‌లో నమోదు చేస్తారు. దీంతో రోగి ఉండే ప్రాంతంలోని వెల్‌నెస్ సెంటర్‌కు పోస్టు ద్వారా ఆ మందులు చేరతాయి. వాటిని మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు సంబంధిత రోగుల ఇంటికే తీసుకెళ్లి అందజేస్తారు. ఈ వినూత్న కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది.

కొనసాగుతున్న రెండో విడత ఆరోగ్య సురక్ష

జిల్లాలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఈ నెల రెండో తేదీన లాంఛనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి సచివాలయానికి ఒక వైద్య శిబిరం చొప్పున నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 257, పట్టణ ప్రాంతాల్లో 330 వైద్య శిబిరాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు. ఈ నెలలో గ్రామాల్లో 69, విజయవాడలో 59, ఇతర మునిసిపాలిటీల్లో 17 క్యాంపులు నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే దాదాపు 100కు పైగా వైద్య శిబిరాలను పూర్తి చేశారు. ముఖ్యంగా మొదటి విడత కార్యక్రమంలో గుర్తించిన దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.

హైరిస్క్ గర్భిణులకు నిరంతర పరీక్షలు

గర్భిణులను వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వారిలో రక్తపోటు, థైరాయిడ్ వంటి సమస్యలతో హైరిస్క్ ఉన్న గర్భిణులను గుర్తించి డెలివరీ తేదీకి ముందుగానే వారిని ఆస్పత్రులకు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వారిని తరలించేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను అందుబాటులోకి తెచ్చారు. వైద్యులు, సిబ్బంది నిరంతరం హైరిస్క్ ఉన్న వారికి పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నారు. గర్భిణులకు ఇప్పుడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా స్కానింగ్‌లు చేస్తున్నారు. అందులో భాగంగా పలు యూపీహెచ్‌సీల్లో ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్‌లు ఏర్పాటు చేశారు.



కేతవీరునిపాడులో రోగి ఇంటి వద్దకే వెళ్లి మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజారోగ్యం పటిష్టం



రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా ప్రవేశ పెడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తున్నాం. కుటుంబ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలతో ప్రజల చెంతకే వైద్య సేవలు చేరువయ్యాయి. తాజాగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇంటికే మందులు అందించే కార్యక్రమాన్ని చేపట్టాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నాం.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్ఓ

మత సామరస్యానికి ప్రతీక షాబూఖారీ దర్గా



ఇబ్రహీంపట్నం(మైలవరం): కొండపల్లిలోని షాబూఖారీ దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా అన్నారు. షాబూఖారీ దర్గా 427వ ఉరుసు తొలిరోజైన శనివారం దర్గాను ఆయన దర్శించుకుని చాదర్ సమర్పించారు. మసీదు పీఠాధిపతి మహ్మద్ అల్తాఫ్‌రజా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఐ ఎం.సత్యనారాయణ, ఎస్ఐ విజయలక్ష్మి బాబాను దర్శించుకున్నారు. మదర్సా విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేశారు. పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో మంత్రి పినిపే విశ్వరూప్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన మంత్రి విశ్వరూప్ దంపతులకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం మంత్రికి వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు అమ్మవారి ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందజేశారు.

అద్భుతం.. సామాజిక న్యాయ మహాశిల్పం

తొలిరోజు పోటెత్తిన సందర్శకులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): స్వరాజ్య మైదా నంలో ఏర్పాటైన అంబేద్కర్ 206 అడుగుల విగ్రహం, స్మృతి వనాన్ని తిలకించేందుకు శనివారం సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా సామాజిక న్యాయ మహా శిల్పం (అంబేద్కర్ విగ్రహం), స్మృతి వనాన్ని శుక్రవారం జాతికి అంకితమిచ్చిన విషయం విదితమే. శనివారం నుంచి స్మృతివనాన్ని సందర్శించేందుకు ప్రజ లకు అవకాశం కల్పించారు. దీంతో చిన్నారుల నుంచి పండుటాకుల వరకు సామాజిక న్యాయ మహా శిల్పాన్ని చూసేందుకు బారులు తీరారు. టికెట్ కౌంటర్ కిట కిటలాడింది. విగ్రహావిష్కరణకు వివిధ జిల్లాల నుంచి తరలి వచ్చిన వారిలో కొందరు శనివారం కూడా నగరంలో ఉండి ఆ మహా శిల్పాన్ని తనివితీరా తిలకించారు. మహాశిల్పం ఎదుట విద్యార్థులు, యువకులు సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. ఉదయం నుంచే ఇక్కడ సందర్శకుల సందడి నెలకొంది. సాయంత్రం నుంచి రద్దీ పెరిగింది. రాత్రి వేళల్లో విద్యుత్ కాంతుల్లో అంబేద్కర్ విగ్రహాన్ని చూడాలని కొందరు చీకటి పడిన తర్వాత స్మృతివనానికి చేరుకున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆటోలు, సొంత కార్లతో స్మృతివనాన్ని సందర్శించేందుకు కుటుంబాలతో కదలి వచ్చారు. కొందరు తల్లులు నెలల వయసున్న పిల్లలను ఎత్తుకుని మహాశిల్పం ప్రాంగణంలో కనిపించారు. దివ్యాంగులు త్రిచక్ర వాహనాలపై వచ్చి అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మురిసిపోతున్నారు. అతి తక్కువ కాలంలో స్మృతివనాన్ని ప్రభుత్వం అద్భుతంగా తీర్చిదిద్దిందంటూ సందర్శకులు అభినందనలు కురిపించారు.



అంబేద్కర్ విగ్రహాన్ని తిలకిస్తున్న సందర్శకులు



అంబేద్కర్ మైనం విగ్రహాన్ని సెల్ ఫోన్లలో బంధిస్తూ..



అంబేద్కర్ జీవిత విశేషాలను పిల్లలకు వివరిస్తున్న సందర్శకులు

ఉన్నత విద్యను చేరువ చేసేందుకు సంస్కరణలు

యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్‌కుమార్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల్లో ఎక్కువ మందికి ఆంగ్లం రాదని, ఫలితంగా ఉన్నత విద్యారంగంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్‌కుమార్ అన్నారు. వారికి ఉన్నత విద్యను మరింత చేరువ చేసేందుకు సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్ ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌లో వలస పాలనకు ముందు - ఆతర్వాత విద్యావిధానం- సమగ్ర విద్యావ్యవస్థకు ముందున్న మార్గం' అంశంపై పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆవరణలో శనివారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఆచార్య జగదీష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యావ్యవస్థను మరింత పరిపుష్టం చేయటానికి నూతన విద్యా విధానం-2020ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. విద్యార్థులు ఎన్నో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాల నుంచి వస్తారని వారికి అనుగుణంగా విద్యను అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం విద్యావిధానంలో సంస్కరణలు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచ నాయకత్వాన్ని చేపట్టి విశ్వగురువుగా ఎదుగుతుందన్నారు. ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ.. నూతన విద్యావిధానంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. సమగ్ర విద్యాబోధనలో తీసుకొచ్చిన చర్యలు విద్యార్థులకు సంపూర్ణ విజ్ఞానాన్ని అందించేందుకు అండగా ఉంటున్నాయన్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్ అధ్యక్షుడు డాక్టర్ కర్రి రామరెడ్డి, డాక్టర్ జి.రంగనాథం, డాక్టర్ డి.ఎస్.వి.ఎస్.బాలసుబ్రహ్మణ్యం, కళాశాల కార్యదర్శి పి.లక్ష్మణస్వామి పాల్గొన్నారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఆచార్య జగదీష్‌కుమార్, ఆచార్య హేమచంద్రారెడ్డి తదితరులు





గజ్జె ఘల్లు మన్నదో..!

కూచిపూడి నృత్య కళాకారిణులు గజ్జె కట్టి ఆడుతూనే.. డప్పు కొడుతూ సందడి చేశారు. విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ జరిగింది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో నృత్యకారులకు డప్పు కళాకారులు మెళకువలు నేర్పించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

సీఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

విజయవాడ ఎంపీ కేశినేని నాని



పెండ్యాలలో ఓవర్ హెడ్ ట్యాంకు శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ తదితరులు

కంచికచర్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాస్ (నాని) తెలిపారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో ఎంపీ నిధులు రూ. 40 లక్షలతో నూతనంగా నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకును ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్‌కుమార్‌లతో కలసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ నాని మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు. గ్రామంలో రూ.70 లక్షల నిధులతో సీసీ రోడ్లు, ఓహెచ్ఆర్‌ను నిర్మించామని తెలిపారు. బెజవాడ నడిబొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించటం దేశం గర్వించదగ్గ పరిణామమని చెప్పారు. దళిత ముఖ్యమంత్రులు, నాయకులు, దళిత పార్టీలు పాలించిన రాష్ట్రాల్లోనూ అంబేడ్కర్ విగ్రహాలను రాష్ట్రం నడిబొడ్డున గానీ ఎత్తయిన విగ్రహాలను గానీ ఏర్పాటు చేయలేకపోయారని తెలిపారు. కానీ సీఎం జగన్ మాత్రం రాష్ట్రం నడిబొడ్డున 206 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేసి చరిత్ర సృష్టించారని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేయటం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ విద్యార్థులు ఢిల్లీ స్థాయిలో చదువుకునేలా ఈ ప్రాంతానికి కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చిన ఎమ్మెల్యే గొప్ప నాయకుడని తెలిపారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ నందిగామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు షేక్ బడేహజరత్, నాయకులు కోదాటి రామకృష్ణ, షేక్ పీర్ సామియా, షేక్ ఖాజాబాషా, షేక్ చాన్‌బహదూర్, పాటిబండ్ల హరిజగన్నాధరావు, పాపట్ల స్వామి, మార్త శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తైక్వాండో పోటీల్లో జిల్లాకు ఐదు పతకాలు



విజయవాడస్పోర్ట్స్: జాతీయ జూనియర్, సీనియర్ స్త్రీ, పురుషుల తైక్వాండో పోటీల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. రాజస్థాన్‌లోని సువైమాథోపూర్‌లో ఈ నెల 19వ తేదీ నుంచి ఈ పోటీలు జరుగుతున్నాయి. శనివారం పలు విభాగాల్లో నిర్వహించిన ఫైనల్స్‌లో జిల్లా క్రీడాకారులు ఎస్.పావనిసాయి, వై.చంద్రికనాయుడు, కె.దైవకుమారి, షేక్ చాన్‌బాషా సిల్వర్ మెడల్‌ను సాధించగా, ఎస్.సంజన బ్రాంజ్ మెడల్‌ను కైవసం చేసుకుంది. పతకాలు సాధించిన క్రీడాకారులను కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎం.అంకమ్మరావు, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కోచ్ పి.గౌరీశంకర్ అభినందించారు. ఈ నెల 21వ తేదీ ఆదివారం వరకు ఈ పోటీలు కొనసాగుతాయని చెప్పారు. జిల్లాకు మరి కొన్ని పతకాలు వచ్చే అవకాశం ఉందన్నారు.

ముగిసిన క్రాస్ కంట్రీ పోటీలు

ఉయ్యూరు: కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏజీఅండ్ఎస్‌జీ సిద్ధార్థ కళాశాల క్రీడామైదానంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 12వ అంతర్ కళాశాలల క్రాస్ కంట్రీ పోటీలు శనివారంతో ముగిశాయి. పురుషుల విభాగంలో విజయవాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రథమ, ఉయ్యూరు సిద్ధార్థ డిగ్రీ కళాశాల ద్వితీయ, గుడివాడ ఏఎన్నార్ కళాశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి. మహిళల విభాగంలో ఉయ్యూరు డిగ్రీ కళాశాల ప్రథమ, విజయవాడ మహిళా సిద్ధార్థ ద్వితీయ, గుడివాడ ఏఎన్నార్ తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీరామ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్ కుమార్, బహుమతులు అందజేశారు. వ్యాయామ అధ్యాపకులు కోటేశ్వరరావు, చంద్రబాబు, బాలకృష్ణ పోటీలను పర్యవేక్షించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు బాలురు మృతి



బాలుడి మృతదేహం పరిశీలిస్తున్న గణేష్

పాయకాపురం(విజయవాడరూరల్): ఆడుకుంటూ డ్రెయినేజీలో పడిపోయి మూడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన సుందరయ్యనగర్‌లో శనివారం చోటుచేసుకుంది. ఓర్సు మల్లయ్య, భవానీల రెండో కుమారుడు యేసుపాదం (3) మధ్యాహ్నం ఇంటి బయట వున్న టెలికం నెట్‌వర్క్ స్తంభాన్ని పట్టుకొని ఆడుకొంటూ ప్రమాదవశాత్తూ పక్కనే ఉన్న డ్రెయినేజీలో పడిపోయాడు. ఇది గమనించని తల్లిదండ్రులు చుట్టుపక్కల విచారించి బాలుడి ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు వెతుకుతున్న సందర్భంలో డ్రెయినేజీలో బాలుడు పడి ఉండటాన్ని గమనించారు. కాల్వ నుంచి పైకి తీసి చూడగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు గమనించారు. తమ బిడ్డ మృతి చెందిన విషయాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోదుగుల గణేష్, వి.శ్రీనివాస్, వై.తిరుపతిరావు తదితరులు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.

క్వారీ గుంతలో పడి....



నాగ వెంకటసాయి మృతదేహం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): క్వారీ గుంతలో పడి బాలుడు మృతి చెందిన ఘటన కొండపల్లి శ్రామికనగర్‌లో శనివా రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన బండారు గోపి ఆరేళ్ల క్రితం కూలి పనుల కోసం ఈ ప్రాంతానికి వచ్చారు. గోపీకి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒకటో తరగతి చదువుతున్న కుమారుడు నాగ వెంకటసాయి (6) ఆడుకునేందుకు క్వారీ గుంత వైపు వెళ్లాడు. మూతపడిన క్రషర్ వద్ద ఇరుక్కుపోయిన గాలిపటం తీసేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న గుంతలో పడ్డాడు. ఎంతసేపటికీ ఇంటికి రాని కుమారుడి కోసం తల్లిదండ్రులు వెతకగా క్వారీ గుంతలో శవమై కనిపించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాలుడి మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

దమ్ము ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

నందిగామ టౌన్: మాగాణి భూమిలో దమ్ము చేస్తున్న ట్రాక్టర్ తిరగబడిన ఘటనలో వ్యక్తి మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామానికి చెందిన కురగంటి నూకయ్య రోజూ మాదిరిగానే శుక్రవారం కూడా గ్రామంలోని రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో కూలీ పనికి వెళ్లాడు. మాగాణి భూమిలో దమ్ము చేస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా తిరగబడి నూకయ్యపై పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నూకయ్య అక్కడికక్కడే మృతి చెందగా మరొక కూలి వలిబోయిన రమేష్‌కు తీవ్ర గాయాలవటంతో నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగం పేరుతో మోసం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 3 లక్షలు తీసుకొని మోసగించిన వ్యక్తిపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌కు చెందిన షేక్. రిజ్వానాకు తెలిసిన వారి ద్వారా సతీష్‌రెడ్డి అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ ఉంటాడు. తనకు పెద్ద పెద్ద వాళ్లు పరిచయం ఉన్నారని చెప్పాడు. ఈ క్రమంలో డిగ్రీ చదువుతున్న రిజ్వానా కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. అందుకు రూ.7 లక్షలు ఖర్చవుతుందని తెలిపాడు. దీంతో రిజ్వానా నగలు తాకట్టు పెట్టి సతీష్‌రెడ్డికి రూ.3 లక్షలు ఇచ్చింది. రోజులు గడుస్తున్నా ఉద్యోగం గురించి ఏ సమాధానం చెప్పడం లేదు. దీంతో తాను మోసపోయానని గుర్తించి రిజ్వానా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నందిగామ: ఓ టీ స్టాల్ వ్యాపారి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ పండు దొర తెలిపిన సమాచారం ప్రకారం .. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రజాపతి శ్రీను (28) కొంతకాలంగా నందిగామలో ఉంటూ టీ స్టాల్ నడుపుతున్నాడు. శ్రీను భార్య గుంటూరులోని ఆమె తల్లి ఇంట్లో ఉంది. ఈ క్రమంలో శనివారం శ్రీను ఎంతసేపటికి ఇంటి తలుపులు తీయకపోవడంతో యజమాని పక్కనే ఉన్న కిటికీ లోనుంచి పరిశీలించగా శ్రీను ఫ్యాన్ కు ఉరివేసుకొని కనిపించాడు. వెంటనే కిందకు దించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తేల్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నెలాఖరులో టిడ్కో గృహాల పంపిణీ

టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్



టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న చైర్మన్ ప్రసన్నకుమార్

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నంలో నిర్మించిన టిడ్కో గృహాలను ఈ నెలాఖరులో రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. అధికారులతో కలిసి శనివారం ఆయన టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలనే దిశగా గృహసముదాయాలను పరిశీలించామని చెప్పారు. ఈ నెల చివరి వారంలో రాష్ట్ర మంత్రి సురేష్, స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), ఇతర ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా 1300 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను పంపిణీ చేసి సొంతింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లక్ష్య సాధనలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో టిడ్కో ఎస్ఈ చిన్నోడు, నగర కమిషనర్ జి.చంద్రయ్య, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గ గుడి అభివృద్ధి పనులపై ఈవో సమీక్ష



లక్ష కుంకుమార్చన వేదిక వద్ద సూచనలు ఇస్తున్న ఈవో రామారావు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అభివృద్ధి పనులపై ఈవో కెఎస్.రామారావు శనివారం సమీక్షించారు. తొలుత మహా మండపం నాల్గో అంతస్తులోని ఈవో చాంబర్‌లో దేవస్థాన ఈఈలు కేవీఎస్ కోటేశ్వరరావు, రమాదేవితో పాటు డీఈ, ఏఈలతో చర్చించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని లక్ష కుంకుమార్చన ప్రాంగణం, రాజగోపురం ఎదుట, మల్లేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణ పనులు, అన్నదాన భవనం, ప్రసాదం పోటుతో పాటు గోశాల వద్ద జరుగుతున్న కొండ తొలగింపు పనులను పరిశీలించారు. మల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని, శివరాత్రికి స్వామి వారి దర్శనం భక్తులకు కలిగేలా పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా బాలికల స్విమ్మింగ్ పోటీలు ప్రారంభం



ఖేలో ఇండియా బాలికల స్విమ్మింగ్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం



స్విమ్మింగ్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

విజయవాడస్పోర్ట్స్: ఖేలో ఇండియా దక్షిణ భారత జూనియర్ బాలికల స్విమ్మింగ్ పోటీలు గాంధీనగర్‌లోని సర్ విజ్జి మునిసిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్‌లో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇండియన్ పోస్టల్ సర్వీస్ ఎస్ఎస్ఆర్ఎం ఎం.బాలసరస్వతి ఈ పోటీలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి 73 మంది క్రీడాకారులు ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహించారు. 15 విభాగాల్లో రెండు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.గోవిందరాజు, కృష్ణా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, కార్యదర్శి ఐ.రమేష్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలకుడు డి.కన్నన్, ఖేలో ఇండియా జోనల్ కో ఆర్డినేటర్ మోహన్‌వెంకట్‌రామ్ పాల్గొన్నారు.

పలు రైళ్లు దారి మళ్లింపు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో చేపట్టనున్న ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లను దారి మళ్లించి నడపనున్నట్లు విజయవాడ డివిజన్ పీఆర్ఓ నుస్రత్ మండ్రుపకర్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ నెల 29, ఫిబ్రవరి 12, 19 తేదీలలో యర్నాకులం–పాట్నా (22643), ఫిబ్రవరి 3, 10, 17, 24 తేదీలలో భావ్‌నగర్–కాకినాడ పోర్టు (12756), ఈ నెల 31, ఫిబ్రవరి 2, 7, 9, 14, 16, 21, 23 తేదీలలో బెంగళూరు–గౌహతి (12509), ఈ నెల 29, 31, ఫిబ్రవరి 2, 3, 5, 7, 9, 10, 12, 14, 16, 17, 19, 21, 23, 24 తేదీలలో ఛత్రపతి శివాజీ టెర్మినల్–భువనేశ్వర్ (11019), ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 25 వరకు ధన్‌బాద్–అలప్పుజా (13351), ఫిబ్రవరి 1, 8, 15, 22 తేదీలలో టాటా–యశ్వంత్‌పూర్ (18111), ఈ నెల 31, ఫిబ్రవరి 7, 14, 21 తేదీలలో జసిదిహ్–తాంబరం (12376), ఈ నెల 29, ఫిబ్రవరి 5, 12, 19 తేదీలలో హతియా–యర్నాకులం (22837), ఫిబ్రవరి 3, 10, 17, 24 తేదీలలో హతియా–బెంగళూరు (18637), ఈ నెల 30, ఫిబ్రవరి 4, 6, 11, 13, 18, 20, 25 తేదీలలో హతియా–బెంగళూరు (12835), ఫిబ్రవరి 2, 9, 16, 23 తేదీలలో టాటా–బెంగళూరు (12889) రైళ్లు రెండు మార్గాలలో వయా విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా దారి మళ్లించి నడపనున్నారు.

క్లుప్తంగా

నేడు శోభాయాత్ర

ఆటోనగర్(విజయవాడతూర్పు): అయోధ్యలో శ్రీరామచంద్రుని (రాంలల్లా) విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విజయవాడ ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆది, సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు మందిర అధ్యక్షుడు చక్రధరిదాస్ శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు వన్‌టౌన్ అమ్మహాల్ సమీపంలోని రామమందిరం నుంచి టూటౌన్, గోపాల్‌రెడ్డి రోడ్డు మీదుగా మన్న జ్యూయలరీ వర్క్స్ వరకు శోభాయాత్ర జరుగుతుంది. మరలా సోమవారం ఉదయం 9 నుంచి 16వ డివిజన్ పాతవీబీఎం కాలేజీలోని ఇస్కాన్ మందిరం ఆవరణలో పెద్ద స్క్రీన్‌పై అయోధ్య కార్యక్రమం ప్రత్యక్షప్రసారం, కీర్తన మేళా, దీపారాధనతో పాటు అన్నప్రసాద కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ధర్మపథంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో శనివారం పలువురు చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ఎదుట కళావేదికపై విజయవాడకు చెందిన యల్లాజ్యోస్యుల అనురాధ శిష్యబృందం పలు కీర్తనలకు కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం నిర్వహించిన నృత్య ప్రదర్శనను భక్తులు ఎంతో ఆసక్తిగా వీక్షించారు. భావన, భార్గవి, హర్షిత, జానకీ, కావ్యలతో పాటు పలువురు చిన్నారులు చక్కటి హావబావాలతో నృత్యం ప్రదర్శించారు. అనంతరం చిన్నారులకు అమ్మవారి దర్శనం కల్పించిన ఆలయ అధికారులు వారికి ప్రసాదాలను అందజేశారు.

రేపు హనుమాన్ చాలీసా పారాయణం

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మొగల్రాజపురం శివాలయం ఆవరణలో రామనామ సంకీర్తనలు, భజనలు, 58 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నామని నారాయణి సేన చైర్మన్ పిట్టల గోవిందు శనివారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అయోధ్యలో రామాలయంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని టీవీల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని చూసే విధంగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలను వెలిగించాలని ఆయన కోరారు. పారాయణం అనంతరం అయోధ్య నుంచి తెప్పించిన అక్షింతలను భక్తులకు అందజేస్తామని, హనుమాన్ చాలీసాలో పాల్గొనే వారు ముందుగా 79819 91416 నంబరులో పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఆటోనగర్ (విజయవాడతూర్పు): ప్రతి ఒక్కరికీ చట్టాలపై కనీస అవగాహన ఉండాలని ఎస్‌వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నుపాటి దివాకర్ అన్నారు. విజయవాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మ్యాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశం జరిగింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం, సమాచార హక్కుచట్టంతో పాటు వినియోగదారుల హక్కుల చట్టాలపై అర్థమయ్యేరీతిలో వివరించారు. అనంతరం సభ్యులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. వార్షిక నివేదిక ప్రవేశపెట్టి పలు అంశాలను చర్చించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బీవీఎస్‌టీ శాయి, ఉపాధ్యక్షుడిగా పొన్నం శ్రీరాంప్రసాద్, కార్యదర్శి టీవీ నాగేశ్వరరావు, కోశాధికారి బీబీఎంరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఈ ఇండస్ట్రియల్ చైర్మన్ బాయిన వెంకటరావు, సభ్యులు పాల్గొన్నారు.

యూజీసీ నిధులు విడుదల చేయాలి



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు విడుదల చేయాల్సిన యూజీసీ గ్రాంటు నిధులను మంజూరు చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యదర్శి ఎస్.యచంద్ర యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) చైర్మన్ ఎం.జగదీష్ కుమార్‌ను కోరారు. జగదీష్‌కుమార్‌ను విజయవాడలో శనివారం కలిసి వినతి పత్రం అందజేశామని యచంద్ర ఆ ప్రకటనలో తెలిపారు. యూజీసీ నిధులను విడుదల చేయాలని, విశ్వవిద్యాలయాలు అనుసరిస్తున్న అకడమిక్ క్యాలెండర్ చాలా గందరోళంగా ఉందని, దీనివల్ల విద్యార్థులు ఉన్నత చదువుల అవకాశాలను వదులుకోవాల్సిన వస్తోందని వివరించామని పేర్కొన్నారు. ఈ అంశాలపై జగదీష్ కుమార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. సభ్యులు మురళీధర్, శివకుమార్, వెంకట రమణయ్య, వెంకట గోపి తదితరులు చైర్మన్ కలిసిన వారిలో ఉన్నారు.

నూతన విద్యావిధానంతో అవకాశాలు విస్తృతం

అధ్యాపకులతో ముఖాముఖిలో యూజీసీ చైర్మన్ జగదీష్‌కుమార్



మాట్లాడుతున్న ఆచార్య జగదీష్‌కుమార్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం-2020 ద్వారా దేశంలోని యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభించనున్నాయని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్‌కుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో కళాశాలల అధ్యాపకులతో శనివారం సాయంత్రం జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో చాలా రాష్ట్రాలు నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తున్నాయన్నారు. దేశంలో అన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఈ నూతన విద్యావిధాన సంస్కరణలను అమలు చేస్తున్నాయని వివరించారు. కొన్ని రాష్ట్రాలు దూరంగా ఉన్నప్పటికీ అక్కడ విద్యార్థులు నూతన విద్యావిధానంపై మక్కువతో ఉన్నారని తెలిపారు. యువతకు విద్యను మరింత చేరువ చేయటానికి, వాస్తవికతతో కూడిన బోధనా పద్ధతులను అందించేందుకు నూతన విద్యా విధానం ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులకు మల్టీడైమన్షన్‌లో యూజీ, పీజీ కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అందులో భాగంగా ఇంటర్న్‌షిప్‌లకు సంబంధించి ప్రముఖ సంస్థలతో విద్యా సంస్థలు ఒప్పందాలను చేసుకునేందుకు యూజీసీ చర్యలు చేపడుతుందన్నారు. విద్యార్థులకు సమగ్ర విద్యను అందించే క్రమంలో కళాశాలలకు యూజీసీ చాలా స్వేచ్ఛను అందిస్తుందన్నారు. విద్యార్థులు కేవలం తరగతి గదికి మాత్రమే పరిమితం చేయకుండా వారికి విశాలమైన అంశాల్లో ప్రావీణ్యతను పెంపొందించే దిశగా కళాశాలలు తీసుకునే అన్ని చర్యలకు యూజీసీ అండగా ఉంటుందన్నారు. వివిధ రంగాల్లో 15 సంవత్సరాల అనుభవం కలిగిన వ్యక్తులను ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ కింద తీసుకోవటానికి యూజీసీ తమ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. అధ్యాపకుల బోధనా రంగంలో అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు సైతం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. నూతన విద్యా విధానంపై అవగాహన పెంచుకోవటం ద్వారా అధ్యాపకులు మరింతగా విద్యార్థులను తీర్చిదిద్దవచ్చని వివరించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య జీ నాగేశ్వరరావు, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు టీ శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు, పొట్టిశ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి పీ లక్ష్మణస్వామి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): కృష్ణానదికి పులిచింతల నుంచి మలినమైన నీరు రావటం వల్ల విజయవాడ నగర పాలక సంస్థ నిర్వాహణలో ఉన్న కేఎల్‌రావు హెడ్‌వాటర్ వర్క్స్, గంగిరెద్దుల దిబ్బ వాటర్‌వర్క్స్‌లో టీడీఎస్ ఎక్కువగా ఉండటం వల్ల ఫిల్టరైజేషన్ ఆలస్యమవుతుందని, దీన్ని పరిగణలోని తీసుకుని నగరవాసులు నీటిని కాచి చల్లార్చుకుని తాగాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాబోవు రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని దీనికి నగరవాసులు సహకరించాలని పేర్కొన్నారు.

రైస్ కార్డుల పంపిణీ



కృష్ణలంక(విజయవాడతూర్పు): అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన చేస్తున్నారని ఫ్లోర్‌లీడర్, 18వ డివిజన్ కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ అన్నారు. శనివారం రాణిగారితోటలో రైస్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో డివిజన్‌లో రెండువేల రైస్ కార్డులు మాత్రమే ఉండేవని, కానీ తమ ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా రైస్ కార్డులు అందిస్తున్నామన్నారు. బిక్షాలురెడ్డి, నాగేశ్వరరావు, సురేష్, కాశీం, వీఆర్వోలు వెంకన్న, లక్ష్మి, బేగం పాల్గొన్నారు.

నేడు వర్క్ షాప్

పటమట(విజయవాడతూర్పు): 'విద్యా అధ్యయన వ్యవస్థలో లైబ్రేరియన్ల పాత్ర' అను అంశంపై ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్ షాప్ ను ఆదివారం సర్వోత్తమ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ఇక్ఫాయి బిజినెస్ స్కూల్ ఈ-లెర్నింగ్ విభాగ అధిపతి, అసోసియేట్ డీన్ డాక్టర్ కోనేరు ఇందిర అధ్యక్షతన జరిగే ఈ వర్క్ షాప్ లో 'అధ్యయన విద్యా వ్యవస్థలో అధ్యాపక, గ్రంథపాలకుల సహకారం: ఏమిటి? ఎందుకు? ఎలా?' అనే అంశంపై మద్రాస్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ సమాచారశాస్త్ర విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి.రమేష్ బాబు, 'శిక్షణ-బోధనలలో సార్వత్రిక విద్యా వనరుల అనుసంధానం' అనే అంశంపై కుప్పం లోని ద్రవిడియన్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య ఎం.దొరస్వామి ప్రసంగిస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థ లలో పని చేస్తున్న గ్రంథాలయ అధికారులు, అధ్యాపకులు ఇందు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.





సందర్శకుల తాకిడి

విజయవాడ స్వరాజ్ మైదానానికి సందర్శకుల తాకిడి మొదలైంది. సామాజిక న్యాయ మహాశిల్పం బీఆర్ అంబేడ్కర్ 206 అడుగుల విగ్రహాన్ని, స్మృతి వనాన్ని తిలకించేందుకు జనం తరలి వస్తున్నారు. అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన గ్రీనరీని ఆసక్తిగా చూస్తూ అంబేడ్కర్ చరిత్రను తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.

-సాక్షి ఫొటో గ్రాఫర్

ప్రతిపాదనలకు కమిటీల ఆమోదం



క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశం

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ఆయా డివిజన్లలో అభివృద్ధికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీల సమావేశం శనివారం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో జరిగింది. ఆయా కమిటీలకు మొత్తం 50 ప్రతిపాదనలు రాగా అందులో 35 ప్రతిపాదనలను ఆమోదిస్తూ కౌన్సిల్‌కు సిఫార్సు చేశారు. మూడు ప్రతిపాదనలు రికార్డు చేశారు. ప్రధానంగా రోడ్లు, డ్రైయిన్లు, వంతెనలు, భవనాల నిర్మాణం కమిటీకి మొత్తం 20 అంశాలు వచ్చాయి. అందులో 18 ప్రతిపాదనలను కమిటీ సభ్యులు ఆమోదించగా ఒక అంశాన్ని రికార్డు, ఒక అంశాన్ని ధృవపరచారు. క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీకి మొత్తం 8 ప్రతిపాదనలు రాగా ఆరు ఆమోదించి ఒకటి రికార్డు, మరొకటి ధృవపరచారు. తాగునీటి సరఫరా, భూగర్భ, మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీకి మొత్తం 8 ప్రతిపాదనలు రాగా అందులో ఆరు ప్రతిపాదనలు ఆమోదించగా, ఒక అంశాన్ని ధృవపరచారు. ఒక అంశాన్ని రికార్డు చేయగా, లైట్లు, పార్కుల ప్రత్యేక అభివృద్ధి కమిటీకి జరిగిన సమావేశంలో మొత్తం మూడు అంశాలు ప్రతిపాదన రాగా అందులో మూడింటిని కమిటీ సభ్యులు ఆమోదిస్తూ తీర్మానం చేశారు.

తాపీ మేస్త్రిపై కేసు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ఇల్లు నిర్మించి ఇస్తానని చెప్పి అడ్వాన్స్ తీసుకుని కనిపించకుండా పోయిన తాపీ మేస్త్రిపై కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వించిపేట మహాలక్ష్మి గుడి ప్రాంతానికి చెందిన బంగారు సత్యనారాయణ మున్సిపల్ కార్యాలయంలో అటెండర్‌గా ఉద్యోగం చేస్తుంటాడు. సత్యనారాయణకు చెందిన 27 గజాల స్థలంలో ఇల్లు కట్టి ఇచ్చేందుకు వీ రమేష్ అనే తాపీ మేస్త్రితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. అడ్వాన్స్‌గా రూ.లక్ష ఇచ్చాడు. కాలం గడుస్తున్నా రమేష్ జాడ లేకపోవడంతో సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అయ్యప్పస్వామి మందిరంలో లక్ష్మీగణపతి హోమం



మధురానగర్(విజయవాడసెంట్రల్): దుర్గాపురంలోని అయ్యప్పస్వామి మందిరంలో శ్రీ మణికంఠ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన శనివారం లోక కల్యాణార్థం లక్ష్మీగణపతి హోమం జరిగింది. ట్రస్ట్ అధ్యక్షుడు బల్లెం పూర్ణయ్యస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

భవానీపురం(విజయవాడపశ్చిమ): లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెడిక, ఆల్‌మైటీ నర్సింగ్ హోమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భవానీపురం బ్యాంక్ సెంటర్‌లోని ఆల్ మైటీ నర్సింగ్ హోమ్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనునట్లు ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ దేవతి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ కోలా విజయశేఖర్ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సాధారణ కంటి పరీక్షలు, షుగర్ వ్యాధి ఉన్న వారికి కంటి రెటీనాలో జరిగే మార్పులను ప్రత్యేక మిషన్ ద్వారా పరీక్షిస్తారని వివరించారు. సుమారు రూ.2 వేల విలువగల డయాబెటిక్ రెటినోపతి పరీక్ష ఉచితంగా చేస్తారని పేర్కొన్నారు. షుగర్, రక్త పరీక్షలు, హిమోగ్లోబిన్, బీపీ, ఈసీజీ పరీక్షలు, ఆల్ట్రాసౌండ్ ద్వారా స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైనవారికి మందులు కూడా అందజేస్తారని చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు సామాజిక స్పృహ ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి రాజారామ్



గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి పి. రాజారామ్ అన్నారు. 'చట్టపరమైన సాధికారత' అనే అంశంపై అవగాహన సదస్సు ఆంధ్రలయోలా కళాశాల ఆవరణలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉండే పరిస్థితులను విద్యార్థులు ఎప్పటికప్పుడు గమనించాలని పేర్కొన్నారు. విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్య ద్వారానే మానసిక శక్తి వికసిస్తుందన్నారు. తద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సమాజాన్ని ప్రభావితం చేయాలన్నారు. పాఠ్యాంశాలతో పాటు చట్టపరమైన అంశాలను తెలుసుకోవాలని వివరించారు. గతంతో పోలిస్తే న్యాయ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఎంతో కాలంగా పరిష్కారం కాని కేసులు సత్వరమే పరిష్కరమయ్యేలా చర్యలు అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే దిశగా ఆంధ్రలయోల కళాశాల చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం న్యాయపరమైన అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. లీగల్ సర్వీస్ ఆఫీసర్ పి.రాము, ప్రోగామ్ కో ఆర్డినేటర్ ఎల్.శుభ, తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలు, ప్రత్యేక హోదా అమలు చేయాలి

(విజయవాడతూర్పు): ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఏపీ విభజన హామీలు, ప్రత్యేక హోదాపై నోరు మెదపకపోవడం దారుణమని చలసాని శ్రీనివాస్ అన్నారు. గవర్నర్ పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలు, ప్రత్యేక హోదా అమలు చేయక తప్పదని, ఉద్యమానికి సహకరించని వారు తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఢిల్లీలో సమావేశాలు ముగించే ముందు పార్లమెంటు ముట్టడి చేపడతామని, ఈ నెల 30వ తేదీ లోపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల దగ్గర నిరాహార దీక్షలు చేపడుతామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఈ నెల 22వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సాధన సమితి నేతలు ఆరు జిల్లాల్లో పర్యటిస్తారని, ప్రధానికి ట్వీట్ల ద్వారా, మెయిల్ ద్వారా ప్రజల ఆందోళన డిమాండ్‌ను తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వామపక్షాల నాయకులు, విద్యార్థి, రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మధురంగా సాగిన సంకీర్తనా స్రవంతి



సంకీర్తనలు గానం చేస్తున్న గౌరీనాథ్ బృందం

విజయవాడ కల్చరల్: శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం లబ్బీపేట, సామగాన లహరి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అయోధ్యలో రామజన్మభూమి క్షేత్ర ప్రాణపతిష్ట సందర్భంగా లబ్బీపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు నిర్వహించే అయోధ్య రామ సంకీర్తనోత్సవం శనివారం ప్రారంభమైంది. తొలి రోజు కార్యక్రమంలో ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాల గాత్ర విభాగం అధ్యాపకురాలు మల్లాది కార్తీక త్రివేణి గాత్రంతో ప్రారంభమయ్యాయి. వాగ్గేయకారులు త్యాగరాజ స్వామి, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి, రామదాసు, అన్నమయ్య రచించిన కీర్తనలను మధురంగా గానం చేశారు. భమిడిపాటి లలిత, పోపూరి గౌరీనాథ్ బృందం పలు కీర్తనలను ఆలపించారు. బీవీ దుర్గాభవాని, సద్గురు చరణ్ వాద్య సహకారం అందించారు.

వైదిక కమిటీ, అర్చకులతో ఈవో సమీక్ష



అర్చకుల సమస్యను నమోదు చేసుకుంటున్న ఈవో రామారావు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన వైదిక కమిటీ, ప్రధాన అర్చకులు, అర్చకులతో ఈవో కేఎస్.రామారావు శనివారం సమావేశమయ్యారు. మహా మండపం ఆరో అంతస్తులో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో అర్చకులు, వేద పండితులతో పాటు వారి సహాయకులు పాల్గొన్నారు. అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పూజలు, సేవలు, ఇతర వైదిక కార్యక్రమాల గురించి తొలుత చర్చించారు. అమ్మవారికి జరిగే సేవలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఈవో రామారావు సూచించారు. అనంతరం అర్చకులకు ఎదురవుతున్న ఇబ్బందులను వారు ఈవో దృష్టికి తీసుకువచ్చారు. దేవస్థానంలో అర్చకుల కొరత ఉందని, దీని వల్ల ప్రత్యేకంగా పండుగ రోజుల్లో కొన్ని ఇబ్బందులను గురి కావాల్సి వస్తోందని ఈవోకు వివరించారు. సమావేశంలో స్థానాచార్య శివప్రసాద్‌శర్మ, ప్రధాన అర్చకులు, అర్చకులు, పరిచారికలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వానికి ప్రతీక కృష్ణంరాజు



కృష్ణంరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

మధురానగర్(విజయవాడసెంట్రల్): సినీ వినీలాకాశంలో మంచికి, మానవత్వానికి ప్రతీక రెబల్‌స్టార్ కృష్ణంరాజు అని మాజీ కార్పొరేటర్ పిన్నంరాజు త్రిమూర్తిరాజు అన్నారు. స్థానిక ముత్యాలంపాడులో శనివారం సిటీ వైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు దెందుకూరి మురళీకృష్ణంరాజు ఆధ్వర్యాన కృష్ణంరాజు జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు చేసిన సేవలను కొనియాడారు. అడిగిన వారికి లేదనకుండా సాయం చేసిన మహోన్నత వ్యక్తి కృష్ణంరాజు అని పేర్కొన్నారు. నేడు భౌతికంగా ఆయన లేకపోయినప్పటికీ ప్రజలు, అభిమానుల మనసులో ఎన్నటికీ నిలిచే ఉంటారన్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరాజు, విజయ్, జమ్మి కిరణ్, రంగరాజు, విజయరామరాజు, చంటి, సంజీవరాజు, ఉప్పలపాటి మురళి, గుర్రం సుబ్బారావు, ఉప్పలపాటి శ్రీనివాస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

దాసాంజనేయుడికి సిందూర పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం దాసాంజనేయ స్వామివారి దేవాలయంలో శనివారం స్వామివారికి విశేషంగా ఆకుపూజలు, సిందూర అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రీతికరమైన వడమాలను నైవేద్యంగా సమర్పించి ఆకుపూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వాహన చోదకులు వాహన పూజలు చేయించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి నాగినేని భవాని, ధర్మకర్తల మండలి చైర్మన్ కనపర్తి కొండలరావు పర్యవేక్షించారు.







కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ

విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలు ప్రదర్శించిన నృత్యప్రదర్శన ఆకట్టుకుంది.

-సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

క్లుప్తంగా...

విశ్వబ్రాహ్మణ సామాజికవర్గ అభ్యున్నతికి కృషి

ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీ కృష్ణ



భవానీపురం (విజయవాడపశ్చిమ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సహకారంతో విశ్వబ్రాహ్మణ సామాజికవర్గ అభ్యున్నతికి కృషిచేస్తానని ఏపీ విశ్వబ్రాహ్మణ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ నూతన చైర్‌పర్సన్ ఎస్ఎం పవిత్ర మురళీ కృష్ణ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో శనివారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పవిత్ర మురళీ కృష్ణ మాట్లాడుతూ బీసీ అంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదని బ్యాక్ బోన్ (వెన్నెముక) క్యాస్ట్ అని పేర్కొన్న సీఎం జగనన్న తన నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో నిరూపించారని అన్నారు. ముఖ్యంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని ప్రశంసించారు. పంచ వృత్తులపై ఆధారపడే విశ్వకర్మలు వృత్తిపరంగా ప్రమాదానికి గురైతే దానినికూడా ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్, బీసీ కార్పొరేషన్ల సమన్వయకర్త అగ్రహారం ప్రవీణ్, గురవయ్య ఆచారి, విశ్వబ్రాహ్మణ సంఘాల అధ్యక్షులు చేవూరి రామస్వామి, పావులూరి హనుమంతరావు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె విరమింపజేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వామపక్ష నేతల వినతి

సాక్షి, అమరావతి: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేసేలా చొరవ తీసుకోవాలని వామపక్ష పార్టీల నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డిని శనివారం కలిసిన వామపక్ష నేతలు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో 1.6 లక్షల మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు 38 రోజులుగా సమ్మె చేస్తున్నారని, వారితో మంత్రులు, అధికారులు చర్చలు జరిపినప్పటికీ సమస్య కొలిక్కి రాలేదని పేర్కొన్నారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, వి.శ్రీనివాసరావు (సీపీఎం), కె.రామకృష్ణ (సీపీఐ), పి.ప్రసాద్ (సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), వై.వెంకటేశ్వరరావు, ఎంఏ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

• తెలంగాణ

ఏపీలో రిజిస్ట్రేషన్ వ్యవస్థ బాగుంది

- దాన్ని అధ్యయనం చేస్తాం... ధరణిపై ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇస్తాం
- కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ల వ్యవస్థ చాలా బాగుందని ఏఐసీసీ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలోనూ ఆ తరహా రిజిస్ట్రేషన్ల వ్యవస్థను తీసుకువస్తే ఎలా ఉంటుందన్న దానిపై అధ్యయనం చేస్తామని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ధరణి పోర్టల్ కార్యకలాపాలపై లోతైన విచారణ జరుగుతోందని, త్వరలో ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక అందజేస్తామని చెప్పారు. మొత్తం నివేదిక ఇచ్చేందుకు మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

'ఇన్‌కమ్ ట్యాక్స్' మెసేజ్‌లతో జాగ్రత్త!

అనుమానిత లింకులను ఓపెన్ చేయవద్దని సూచిస్తున్న నిపుణులు

సాక్షి, హైదరాబాద్: 'ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్' పేరిట సైబర్ నేరగాళ్లు ఎస్ఎంఎస్‌లు, ఈ–మెయిల్స్ పంపుతున్నారు. మెసేజ్‌లోని లింక్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలని కోరుతున్నారు. ఇలాంటి మెసేజ్‌లు నమ్మి మోసపోవద్దు' అని పోలీసులు సూచిస్తున్నారు. వాస్తవానికి ఆదాయ పన్నుశాఖ వ్యక్తిగత వివరాలు కోరుతూ ఎప్పుడూ ఈ–మెయిల్ పంపదని గుర్తించాలని వారు చెబుతున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ పేరిట వచ్చే ఈ–మెయిల్ లింక్‌లపై క్లిక్ చేస్తే మన మొబైల్ డివైజ్‌లలోకి వైరస్ వచ్చేలా సైతం సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఈ–మెయిల్స్, ఎస్ఎంఎస్‌లలో ఉండే లింక్‌లపై క్లిక్ చేయవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వొద్దని, మొబైల్, ల్యాప్‌టాప్‌లలో యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవడం మరవొద్దని హెచ్చరిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ పేరిట వచ్చే అనుమానాస్పద ఈ–మెయిల్స్‌పై, వెబ్‌సైట్ యూఆర్‌ఎల్స్‌ను webmanager@incometax.gov.in లేదా incident@cert&in.org.inకి ఫార్వర్డ్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

ఫైబర్‌నెట్‌లోనూ బాబు మార్కు అవినీతి

కేంద్ర ప్రాజెక్టులోనూ చంద్రబాబు దోపిడీ పర్వం

- బాబు అనుకున్నట్టే బినామీ సంస్థ టెరాసాఫ్ట్‌కు ప్రాజెక్టు అప్పగింత
- బ్లాక్ లిస్ట్ నుంచి తొలగించి మరీ ప్రాజెక్ట్ కేటాయింపు
- నాసిరకం పనులతో నిధుల దోపిడీ
- సీఐడీ దర్యాప్తులో బాబు ముఠా అవినీతి బట్టబయలు



సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి దోపిడీ పర్వంలో ఫైబర్‌నెట్ కుంభకోణం ఓ పెద్ద అధ్యాయం. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫైబర్ నెట్ ప్రాజెక్టులో పచ్చ ముఠా చేసిన అడ్డగోలు అవినీతికి నిదర్శనం. మొత్తం రూ.2 వేల కోట్ల ఈ ప్రాజెక్టు కింద మొదటి దశలో రూ.333 కోట్ల విలువైన పనుల్లో అక్రమాలను సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బట్టబయలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా చంద్రబాబు, లోకేశ్‌కు సన్నిహితుడైన వేమూరి హరికృష్ణకు చెందిన ×టెరాసాఫ్ట్× కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని నిగ్గు తేల్చింది. అందుకోసం టీడీపీ ప్రభుత్వం పక్కా పన్నాగంతో కథ నడిపించింది.

పరస్పర ప్రయోజనాల నిరోధక చట్టానికి విరుద్ధంగా..

కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో సాధ్యమైనంత దోపిడీ చేయడానికి పక్కా ప్రణాళికే రచించారు అప్పటి ప్రభుత్వ పెద్దలు. వాస్తవంగా ఈ ప్రాజెక్టును ఐటీ శాఖ చేపట్టాల్సి ఉంది. కానీ, అప్పటి సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు బాధ్యతలను విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల శాఖకు అప్పగించారు. ఎందుకంటే ఆ శాఖ చంద్రబాబు వద్దే ఉంచుకున్నారు. చంద్రబాబు ఆయన బినామీ సంస్థ అయిన టెరాసాఫ్ట్‌కే ఈ ప్రాజెక్టును అప్పగించడం కోసం ముందస్తు పన్నాగంతోనే టెరాసాఫ్ట్‌కు చెందిన వేమూరి హరికృష్ణ ప్రసాద్‌ను ఏపీ ఈ–గవర్నింగ్ కౌన్సిల్‌లో సభ్యునిగా చేర్చారు. నేర చరిత్ర ఉన్న ఆయనను అంతటి కీలక స్థానంలో నియమించడంపై వెల్లువెత్తిన విమర్శలను కూడా పట్టించుకోలేదు. అంతే కాదు.. నిబంధనలను ఉల్లంఘించి, ఫైబర్‌నెట్ టెండర్ల మదింపు కమిటీలో కూడా ఆయన్ని సభ్యుడిగా నియమించారు. ప్రాజెక్టు కోసం పోటీ పడే సంస్థకు చెందిన వారు టెండర్ల మదింపు కమిటీలో ఉండకూడదన్న నిబంధననూ చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోలేదు.

బ్లాక్ లిస్ట్ నుంచి తొలగించి మరీ..

గతంలో పౌర సరఫరాల శాఖలో ఈపోస్ యంత్రాల సరఫరాలో విఫలమైన టెరాసాఫ్ట్‌ను ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెట్టింది. కానీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును టెరాసాఫ్ట్‌కే అడ్డగోలుగా కేటాయించాలని నిర్ణయించిన చంద్రబాబు.. ఆ కంపెనీని బ్లాక్ లిస్టు నుంచి ఏకపక్షంగా తొలగించారు. అనంతరం పోటీలో ఉన్న పలు కంపెనీలను పక్కనబెట్టి, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కూడా సాంకేతిక కారణాలతో అనర్హులుగా చేసి మరీ టెరాసాఫ్ట్‌కే ప్రాజెక్టును కట్టబెట్టారు.

షెల్ కంపెనీల ద్వారా నిధుల మళ్లింపు

చంద్రబాబు బినామీ కంపెనీ కావడంతో టెరాసాఫ్ట్ సంస్థ ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌ను అత్యంత నాసిరకంగా చేసి నిధులు కొల్లగొట్టింది. టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న నాణ్యత ప్రమాణాలను ఏమాత్రం పట్టించుకోలేదు. దాంతో 80 శాతం ప్రాజెక్టు పనులు నిరుపయోగంగా మారాయి. మరోవైపు షెల్ కంపెనీల ద్వారా ప్రజాధనాన్ని అక్రమంగా తరలించారు. వేమూరి హరికృష్ణ తన సన్నిహితుడు కనుమూరి కోటేశ్వరరావు సహకారంతో కథ నడిపించారు. వేమూరికి చెందిన కాఫీ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలలో కనుమూరి కోటేశ్వరరావు భాగస్వామిగా ఉన్నారు. వేమూరి హరికృష్ణ, తుమ్మల గోపీచంద్, రామ్‌కుమార్ రామ్మూర్తిలతో కలిసి విజయవాడ కేంద్రంగా నెటాప్స్ ఫైబర్ సొల్యూషన్స్ ఎల్ఎల్‌పీ అనే మ్యాన్‌పవర్ సప్లై కంపెనీ పేరిట ఓ షెల్ కంపెనీని సృష్టించారు. ఆ కంపెనీ ఫైబర్ నెట్ ప్రాజెక్టుకు సిబ్బందిని సమకూర్చినట్లు, పర్యవేక్షించినట్లు కథ నడిపించారు. ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న టెరాసాఫ్ట్ కంపెనీ, ఇతర కంపెనీలకు చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా రూ.284 కోట్లు విడుదల చేసింది. నకిలీ ఇన్వాయిస్‌లతో ఆ నిధులను కొల్లగొట్టి, కనుమూరి కోటేశ్వరరావు ద్వారా అక్రమంగా తరలించారు. వాటిలో రూ.144 కోట్లను షెల్ కంపెనీల ద్వారా టీడీపీ ప్రభుత్వంలో 'ముఖ్య' నేతకు చేరినట్టు సీఐడీ గుర్తించింది. నాసిరకమైన పనులతో కూడా ప్రభుత్వ ఖజానాకు రూ.119.8 కోట్ల నష్టం వాటిల్లిందని నిగ్గు తేల్చింది.

ఆధారాలతోసహా బట్టబయలు

ఫైబర్‌నెట్ కుంభకోణంపై కేసు నమోదు చేసిన సీఐడీ కీలక ఆధారాలు సేకరించింది. ముందుగా ఇండిపెండెంట్ ఏజెన్సీ ఐబీఐ గ్రూప్ ద్వారా ఆడిటింగ్ జరపడంతో అవినీతి మొత్తం బట్టబయలైంది. టెరాసాఫ్ట్ కంపెనీ నిబంధనలను ఉల్లంఘించిందని, నాసిరకం పరికరాలు సరఫరా చేసి ప్రభుత్వాన్ని మోసగించిందని ఐబీఐ గ్రూప్ నిర్ధారించింది. అనంతరం ఐపీసీ సెక్షన్లు 24, 166, 167, 418, 465, 468, 471, 409, 506, అవినీతి నిరోధక చట్టం 13(2) రెడ్‌విత్ 13(1) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్ట్ చేసింది.

కేసులో ప్రధాన నిందితులు వీరే..

- ఏ1: వేమూరి హరికృష్ణ - టెరాసాఫ్ట్ కంపెనీ
- ఏ2: కె.సాంబశివరావు - టీడీపీ ప్రభుత్వంలో ఇన్‌క్యాప్ వీసీ
- ఏ3: టెరాసాఫ్ట్ కంపెనీ
- ఏ11: తుమ్మల గోపీచంద్ - టెరాసాఫ్ట్ కంపెనీ ఎండీ
- ఏ21: విజయ్ కుమార్ - డైరెక్టర్, జెమిని కమ్యూనికేషన్స్
- ఏ22 : రామ్‌కుమార్ రమణమూర్తి
- ఏ23 : కనుమూరి కోటేశ్వరరావు - డైరెక్టర్, నెటాప్స్ ప్రైవేట్ లిమిటెడ్
- ఏ25: నారా చంద్రబాబునాయుడు - టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి

రూ.114 కోట్ల ఆస్తులు అటాచ్‌మెంట్

ఫైబర్‌నెట్ ప్రాజెక్టు ముసుగులో ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆధారాలతో సహా నిగ్గు తేల్చిన సీఐడీ తదుపరి కార్యాచరణను వేగవంతం చేసింది. అందులో భాగంగా ఈ కేసులో నిందితులకు చెందిన రూ.114 కోట్ల విలువైన స్థిరాస్తులను అటాచ్ చేసింది. హోం శాఖ, అనంతరం న్యాయస్థానం అనుమతులు తీసుకొని ఆ ఆస్తులను అటాచ్ చేసింది.

అటాచ్ చేసిన ఆస్తులు

- నిందితుడు కనుమూరి కోటేశ్వరరావు పేరిట గుంటూరులో ఉన్న 797 చ.అడుగుల విస్తీర్ణం గల ఇంటి స్థలం
- కనుమూరి కోటేశ్వరరావు డైరెక్టర్‌గా ఉన్న నెటాప్స్ ఫైబర్ సొల్యూషన్స్‌కు చెందిన కిర్లంపూడి లేఅవుట్‌లోని ఓ ఫ్లాట్
- టెరాసాఫ్ట్ కంపెనీ ఎండీ టి.గోపీచంద్ పేరిట హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న ఫ్లాట్
- టి.గోపీచంద్ పేరిట హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో గల రెండు ఫ్లాట్లు
- తుమ్మల గోపీచంద్ పేరిట హైదరాబాద్ యూసఫ్‌గూడలో ఉన్న ఫ్లాట్
- తుమ్మల గోపీచంద్ భార్య పవనదేవి పేరిట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో ఉన్న వ్యవసాయ భూమి

ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచండి

- అవసరమైన ఆర్థిక చేయూతనిస్తాం
- కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి మనోజ్ అహూజ



పెదవేగిలోని జాతీయ ఆయిల్‌పామ్ పరిశోధన కేంద్రంలో శాస్త్రవేత్తలతో మాట్లాడుతున్న కేంద్ర వ్యవసాయ కార్యదర్శి మనోజ్ అహూజా

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని, అందుకు అవసరమైన ఆర్థిక చేయూతనిస్తామని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి మనోజ్ అహూజ చెప్పారు. ఆయన శనివారం ఏలూరు జిల్లా నల్లజర్ల, దూబజర్ల, పెదవేగి ప్రాంతాల్లోని ఆయిల్‌పామ్ రైతు క్షేత్రాలను సందర్శించారు. రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఆడిమిల్లిలోని గోద్రేజ్, దూబజర్లలోని త్రిబుల్ ఎఫ్ కంపెనీల వన్ స్టాప్ సెంటర్లు, ఎర్రగూడెంలోని ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. అనంతరం పెదవేగిలోని జాతీయ ఆయిల్‌పామ్ పరిశోధన కేంద్రాన్ని పరిశీలించారు. గన్నవరంలోని పశు వైద్య కళాశాలలో రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్‌పామ్ శాఖాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశీయ అవసరాల కోసం పెద్ద ఎత్తున క్రూడ్ ఆయిల్ దిగుమతులు చేసుకోవాల్సి వస్తోందన్నారు. విదేశీ మారక ద్రవ్య వినియోగాన్ని తగ్గించేందుకు దేశీయంగా ఆయిల్‌పామ్ సాగును కేంద్రం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఆయిల్‌పామ్‌కు 60 : 40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తున్నాయన్నారు. అవసరమైతే మరిన్ని రాయితీలు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. జాతీయ ఆయిల్‌పామ్ మిషన్‌లో భాగంగా 2021–22 నుంచి 2025–26 మధ్య ఏపీలో కనీసం 2.80 లక్షల ఎకరాలను కొత్తగా సాగులోకి తేవాలన్నది లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్, ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీధర్, ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ శేఖర్‌బాబు, ఇతర అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు

- మంత్రి ఆర్కే రోజా వెల్లడి



గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న అతిథులు

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వం కళాకారుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి రోజా విమర్శించారు. తమ ప్రభుత్వం సాంస్కృతిక సంబరాల పేరుతో భారీ స్థాయిలో కళాపోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడంతోపాటు కళాకారుల డేటా సేకరించామన్నారు. గతంలో మాదిరిగా కలెక్టరేట్లు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల్లో, వలంటీర్ల ద్వారా నమోదు చేసుకున్న అర్హులైన ప్రతి కళాకారుడికి నిరంతర ప్రక్రియగా గుర్తింపు కార్డులు మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లోని కళాకారులకు గుర్తింపు ఇవ్వడంతో పాటు గుర్తింపు కార్డులను అందజేస్తోందన్నారు. తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రదర్శనలకు, సాంస్కృతిక పథకాలకు అర్హత దక్కుతుందన్నారు. ఇక్కడ కళాకారులకు అందుతున్నన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో.. ఏ ముఖ్యమంత్రి అమలు చేయట్లేదన్న విషయాన్ని గుర్తించుకోవాలని కోరారు. రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి క్రియేటివ్ హెడ్ ఎల్.జోగినాయుడు మాట్లాడుతూ.. ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని నిర్ణయించడం చరిత్రాత్మకమన్నారు. కళలను బతికించుకోవడం ద్వారా కళాకారుల మెరుగైన జీవనానికి బాటలు వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తద్వారా తెలుగు సంప్రదాయాలు, సంస్కృతికి పూర్వవైభవం తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ వంగపండు ఉషా మాట్లాడుతూ.. 4 వేల మంది కళాకారులకు గుర్తింపు కార్డులు అందజేశామని, మొత్తంగా సుమారు 80 వేల మందికిపైగా గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్ పర్సన్ టి.ప్రభావతి, దృశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ కె.సత్య శైలజ, అధికార భాషా సంఘం సభ్యులు మస్తానమ్మ, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వర్సిటీలకు గ్రాంట్లు పెంచండి

యూజీసీ చైర్మన్‌కు ఏబీవీపీ వినతి



యూజీసీ చైర్మన్ జగదీష్ కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నేతలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని వర్సిటీల అభివృద్ధికి యూజీసీ గ్రాంట్లను పెంచాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి సూళ్లూరు యచంద్ర కోరారు. శనివారం విజయవాడకు వచ్చిన యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్ కుమార్‌ను ఏబీవీపీ బృందంతో కలిసి వినతిపత్రమిచ్చారు. యచంద్ర మాట్లాడుతూ.. విభజన అనంతరం ఏపీలో కొత్తగా స్థాపించిన జాతీయ విద్యా సంస్థల అభివృద్ధి నత్తనడకన సాగుతోందన్నారు. ఏపీ విశ్వవిద్యాలయాలకు పీఎం ఉషా పథకం కింద వచ్చే గ్రాంట్లను పెంచాలని, పెండింగ్ గ్రాంట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన యూజీసీ చైర్మన్ త్వరలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారన్నారు. వినతిపత్రమిచ్చిన వారిలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీ గొంతులో చేప ముల్లు

పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా ఫిష్ ఆంధ్ర ఔట్‌లెట్స్

- ప్రజల్లో వీటికి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ
- గతంతో పోలిస్తే పెరిగిన స్థానిక విక్రయాలు
- 8.07 కిలోల నుంచి 9.93 కిలోలకు పెరిగిన సగటు వినియోగం
- వారానికి 558 టన్నులకు పైగా విక్రయాలు
- రాయలసీమ జిల్లాల్లో సీఫుడ్స్ అమ్మకాల జోరు
- అయినా.. రామోజీ కబోది రాతలు



సాక్షి, అమరావతి : స్థానిక మత్స్య వినియోగం పెంచడం, నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పన లక్ష్యంగా 'ఫిష్ ఆంధ్ర–ఫిట్ ఆంధ్ర' బ్రాండింగ్‌తో హబ్ అండ్ స్పోక్స్ మోడల్‌లో డొమెస్టిక్ మార్కెటింగ్ వ్యవస్థకు ప్రజల్లో వస్తోన్న ఆదరణ చూసి ఓర్వలేక ఈనాడు అడ్డగోలుగా బురదజల్లుతోంది. మత్స్యకారులు, ఆక్వా రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు నాణ్యమైన, తాజా మత్స్య ఉత్పత్తులను వినియోగదారులకు సరఫరా చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టుకు అంతర్జాతీయ ప్రశంసలు దక్కుతుంటే రామోజీరావు తట్టుకోలేకపోతున్నారు. గొంతులో చేపముల్లు గుచ్చుకున్నట్లుగా విలవిల్లాడిపోతున్నారు. రాష్ట్ర ప్రజల పోషకాహార భద్రత కల్పన, రాష్ట్రవ్యాప్తంగా దేశీయ చేపల వినియోగం పెంచడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుంటే ఈనాడు ఎప్పటిలాగే తన క్షుద్ర రాతలతో వారి పొట్టకొట్టే ప్రయత్నం చేస్తోంది. నిజానికి.. ఏపీ బాటలో పలు రాష్ట్రాలు ఇప్పటికే హబ్ అండ్ స్పోక్స్ మోడల్‌లో ఏర్పాటుకు ముందుకొస్తుంటే చూసి ఓర్వలేకపోతున్న ఈనాడు 'చేప చుట్టేశారు' అంటూ అబద్ధాలతో ఓ రోత కథనం అచ్చేసింది. ఇందులోని అంశాలపై 'ఫ్యాక్ట్‌చెక్' ఏమిటంటే..

స్థానిక వినియోగం పెంచడమే లక్ష్యంగా..

స్థానిక వినియోగం పెంచాలన్న సంకల్పంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా చేపల విక్రయంలో వ్యవస్థీకృత పద్ధతిలో హబ్–స్పోక్ మోడల్‌లో ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లాకో ఆక్వా హబ్, దానికి అనుబంధంగా రిటైల్ మినీ అవుట్‌లెట్స్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఫిష్ వెండింగ్ డెయిలీ యూనిట్స్ (ఫిష్ కియోస్క్), సూపర్ (లైవ్‌ఫిష్ వెండింగ్ సెంటర్లు), లాంజ్ వాల్యూ యాడెడ్) యూనిట్లను ఏర్పాటుచేయాలని సంకల్పించింది. నిరుద్యోగ యువతకు 40 శాతం.. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు మాత్రం 60 శాతం సబ్సిడీపై మంజూరు చేస్తున్నారు. తొలుత నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలకు ప్రాధాన్యతనిచ్చారు. జిల్లాకొకటి చొప్పున 26 ఆక్వా హబ్‌లు, 4,502 ఫిష్ ఆంధ్ర మినీ అవుట్‌లెట్స్, 351 డెయిలీ, 149 సూపర్, 62 లాంజ్ యూనిట్లు ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు 2,630 మిని, 113 డెయిలీ, 66 సూపర్, 31 లాంజ్, 76 త్రీ వీలర్, 179 ఫోర్‌వీలర్ యూనిట్లు మంజూరు చేయగా, 2,085 మిని, 42 డెయిలీ, 24 సూపర్, 10 లాంజ్, 69 త్రీ వీలర్, 154 ఫోర్‌వీలర్ యూనిట్లు వినియోగంలోకి వచ్చాయి. మరో 621 మినీ, 71 డెయిలీ, 42 సూపర్, 21 లాంజ్, ఏడు త్రీ వీలర్, 25 ఫోర్‌వీలర్ యూనిట్లు నిర్మాణ, ప్రాసెస్ దశలో ఉన్నాయి. ఇప్పటివరకు అందుబాటులోకి వచ్చిన యూనిట్స్ ద్వారా ప్రత్యక్షంగా 6,941 మందికి, పరోక్షంగా 13,146 మందికి జీవనోపాధి లభిస్తోంది. ఇక ఈ ఔట్‌లెట్స్ తెరిచి ఉన్నా మూసేసినట్లు.. ఒకవేళ వ్యక్తిగత పనుల కారణంతో మూసివేసినా వాటిని మూతపడిపోయినట్లు పాఠకుల్ని తప్పుదోవ పట్టిస్తోంది.

ఫిష్ ఆంధ్ర యూనిట్స్ అంచనా వ్యయం.. సబ్సిడీ వివరాలిలా..

యూనిట్	అంచనా వ్యయం	సబ్సిడీ (40–60 శాతం)
ఆక్వా హబ్	రూ.కోటి	రూ.40లక్షలు-రూ.60లక్షలు
మినీ రిటైల్ అవుట్‌లెట్	రూ.1.05 లక్షలు-రూ.3 లక్షలు	రూ.40వేల నుంచి రూ.70 వేలు
డెయిలీ యూనిట్	రూ.10 లక్షలు	రూ.4లక్షల నుంచి రూ.6లక్షలు
సూపర్ యూనిట్	రూ.20 లక్షలు	రూ.8 లక్షల నుంచి రూ.12లక్షలు
లాంజ్ యూనిట్	రూ.50 లక్షలు	రూ.20లక్షల నుంచి రూ.30లక్షలు

పెరిగిన సగటు మత్స్య వినియోగం..

ఇక ఏటా 50 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తులతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెం.1 స్థానంలో ఉంది. మత్స్య ఉత్పత్తుల స్థానిక వినియోగం జాతీయ స్థాయిలో సాలీనా 7.5 కేజీల నుంచి 10 కేజీలుంటే ఏపీలో మాత్రం కేవలం 8.07 కేజీలుగా ఉంది. దీన్ని కనీసం 20 కేజీలకు పెంచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఫిష్ ఆంధ్ర ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటుచేసిన అవుట్‌లెట్స్ ద్వారా వారానికి 558 టన్నులకు పైగా విక్రయాలు జరుగుతున్నాయి.. 2019–20లో రాష్ట్ర తలసరి చేపల వినియోగం 8.07 కేజీలుండగా, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వ కృషి ఫలితంగా 2022–23 నాటికి అది 9.93 కేజీలకు పెరిగింది. అంటే.. జాతీయ సగటు వినియోగం స్థాయికి చేరుకుంది. వీటి ఏర్పాటులో తలెత్తే ఇబ్బందులను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని అధిగమించడం ద్వారా వ్యవస్థను మరింత మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి అవుట్‌లెట్‌కు ఒక ఉద్యోగిని అనుసంధానించి షాపు యజమానికి వ్యాపార నిర్వహణలో చేయూత అందించి ముందుకు తీసుకెళ్తున్నారు.

సముద్ర మత్స్య ఉత్పత్తులకు క్రేజ్..

నగరాలు, పట్టణాల్లోని చేపల మార్కెట్‌కు వెళ్తే ఎక్కువగా దొరికేవి చెరువు చేపలు, రొయ్యలే. కానీ, ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అన్ని రకాల మత్స్య ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయి. మెత్తళ్ల నుంచి ఖరీదైన పండుగప్పల వరకు.. కాలువ రొయ్యల నుంచి సముద్ర పీతలు, టూనా, కోనాం చేపల వరకు ఏది కావాలన్నా తాజాగా బతికున్నవి పరిశుభ్రమైన వాతావరణంలో దొరుకుతుండడంతో మాంసప్రియులు క్యూ కడుతున్నారు. రాయలసీమ ప్రాంతంలో సముద్ర మత్స్య ఉత్పత్తులకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతోంది. స్థానికంగా దొరికే చేపలు, రొయ్యలే తప్ప సీఫుడ్ రకాలు చూద్దామన్నా కన్పించేవి కావు. అలాంటిది ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్స్ వచ్చిన తర్వాత అన్ని రకాల మత్స్య ఉత్పత్తులు అందుబాటులోకి రావడంతో రాయలసీమ వాసులు కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం..

రిటైల్ అవుట్‌లెట్లలో బతికిన, తాజా చేపలు, రొయ్యలతో పాటు రెడీ టు కుక్ పేరిట మసాలాలు అద్దిన (మారినేట్ చేసిన) ఉత్పత్తులు అందుబాటులో ఉంచుతున్నారు. కనీసం వారం రోజులు చెడిపోకుండా ఉండేలా వాక్యూమ్డ్ ప్యాకింగ్‌తో కటింగ్ ఫిష్, ప్రాన్స్‌తో పాటు డ్రై ఫిష్, చేపలు, రొయ్యల పచ్చళ్లను అందుబాటులో తీసుకొస్తున్నారు. అక్కడికక్కడే తయారుచేసిన స్నాక్ ఐటమ్స్‌తో పార్సిల్ కౌంటర్లను ప్రారంభించారు. అవుట్‌లెట్స్‌తో పాటు స్పోక్స్, ఇతర యూనిట్స్ ద్వారా వారానికి 558 టన్నులు.. ఆదివారం, మంగళవారం రోజుల్లో సగటున 20–30 టన్నుల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. వీటి ఏర్పాటుతో మంగళవారం పూట స్థానిక వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు.. ఫిష్ ఆంధ్ర బ్రాండింగ్ కోసం డిజిటల్ మార్కెటింగ్ అండ్ కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (డీఎం- సీఆర్ఎం)ను అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే, మత్స్య ఉత్పత్తుల డోర్ డెలివరీ కోసం స్విగ్గీ, జొమాటో తరహా ఫిష్ ఆంధ్ర వెబ్‌సైట్‌ను తీసుకొచ్చారు. యూట్యూబ్, గూగుల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వాస్తవాలిలా ఉంటే.. ఏదో కావాలని నిరుద్యోగ యువత పొట్టకొట్టి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను మసకబార్చడమే లక్ష్యంతో ఈనాడు కుట్రపూరితంగా విషం కక్కుతూ తప్పుడు కథనం రాసిపారేసింది.

సాక్షి పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



గౌడ/B.Tech/Govt.ఆఫీసర్/రెవెన్యూ Dept /80,000/-PM / 5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14949]

SC హిందూ మాదిగ/కట్న ప్రసక్తి లేదు/ M.Tech/C.Govt. / ఇన్స్‌పెక్టర్ / కస్టమ్స్ Dept/ 80,000/-PM/6' ఎత్తు/ 29 సం॥ అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14949]

SC హిందూ మాల/కట్న ప్రసక్తి లేదు/ M.Tech/Govt.A.E / ట్రాన్స్‌కో /2 Lakhs. PM /5'11" ఎత్తు/ 29 సం॥ అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-14949]

క్రిస్టియన్/ కట్నప్రసక్తిలేదు / 28 / 5'8"/ B.Tech/ C.Govt. కస్టమ్స్ ఇన్స్పెక్టర్/ 80,000/- / అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14950]

వడ్డెర/కట్నప్రసక్తిలేదు / B.Tech / Govt. బ్యాంక్ మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/ 80,000/- / 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14950]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (సివిల్)/ C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/ 10 Lakhs PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తిలేదు. Ph: 9676995093, 9703978131 [HA-14950]

SC మాల & క్రిస్టియన్/B.Tech (EEE), C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 85,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-14950]

SC మాదిగ/కట్నప్రసక్తిలేదు/28/5'10"/ B.Tech (IIT), ISRO, (C. Govt.) Scientific Officer, 20 Lakhs P/A వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9014591903 [HA-14950]

కుల పట్టింపులేదు/55 సం॥రాలు, C. Govt. Job, సొంత ఇల్లు ఏ బాధర బంధీలేని వారికి సాంప్రదాయ కుటుంబం పిల్లలు లేని లేట్, 2వ విడో వధువు కావలెను. Ph: 9499947658 [HA-14950]

గంగపుత్ర (బెస్త)/29/5'9"/ B.Tech/ MBA/Govt. Job/15L P/A/వెల్ సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. Ph: 6301621607 [HA-13015]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ Rich Industrialist *B.Tech/ B.Tech/1990/6'/1000Cr *1989/5'11"/ 500Cr *1995/5'9"/ 500Cr * Cont: K.C. Reddy-Hyd-Ph:9347807015

Reddy/BIG Business *B.Tech/ MBA/ 1997/6'/150Cr *1995/6'/100Cr * 1994/ 5'11"/250Cr *1997/6'/400 Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Good Business/B.Tech / 1997/ 5'11"/100Cr *1996/6'/100Cr *1997/6'/200Cr *1994/5'10"/ 100Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/V.Good Business/ 1990/ 5'10"/25Cr/30L/M income *1993/ 5'7"/ 50Cr *1991/6'/100Cr *1994/5'11"/150Cr. *Cont : K.C. Reddy -Ph: 9347807015

Reddy/MBBS/PG-doc *1995/ 5'10"/ 400Cr *1996/6'/50Cr *1994/5'10"/50Cr *1993/5'10"/50Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015/9849321309

Reddy/MBBS/USA Doc *1995/5'8"/ 10Cr *1990/6'/50Cr *1991/5'10" *1989 / 5'9" *1998/5'8" *1992/5'11" * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1 USA *1991/5'11"/ 200Cr *1997/6'/400Cr *1993/6'/100Cr * 1997/5'9"/60Cr *1995/5'9"/50Cr * Cont : K.C. Reddy-Hyd- Ph:9849321309

Reddy/IIT/B.Tech/IIM(MBA)/1994/5'9"/ 1Cr/yr/30Cr *1994/5'11"/70L/yr/25Cr * 1990/85L/yr *1996/5'7"/50L/yr/20Cr * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee/India *B.Tech/ MBA/ 1981/5'8"/50L/M/500Cr *1979/ 5'9"/ 300Cr *1986/5'5"/1000Cr. *Cont: K.C. Reddy -Hyd. Ph: 9347807015

Reddy/Divorcee/Abroad *1986/ 5'11" /350 K/40Cr *USA-Doc/1982/ 5'8"/ 20 Cr *1977/5'6"/USA-Citizen. * Cont: K.C.Reddy-Hyd- Ph:9347807015

వరుడు కావలెను

Reddy/BIG Business/Family/ B.Tech/ 1993/5'3"/ 500Cr *1997/5'4" / 150Cr * 1998/5'5"/100Cr * Cont: K.C. Reddy-Hyd Ph: 9347807015/9849321309

Reddy/ MBBS/PG *1999/5'4"/200Cr *1994/5'6"/DM/100Cr *1995/5'5"/100Cr *1998/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015/9849321309

Reddy/USA/H1/MS *1998/5'4"/10Cr *1997/5'5"/10Cr *1996/5'8"/15Cr *1990/ 5'8"/30Cr *1996/5'5"/15Cr. * Cont:K.C. Reddy- Ph: 9347807015/9849321309

Reddy/IIT/BITS/USA /1994 / 5'4"/10Cr *1996/5'7" *1997/5'4"/200K *1995/ 5'6"/ 150K. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/ IIT/BITS / India *1996 / 5'6" *1998 / 5'3 1/2"/70L/yr *1999 / 5'4"/ 32L/yr *2001/5'5". *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/Catholic *B.Tech / 1993/5'3"/ 100Cr *2000/5'4"/100 Cr *Canada/PR 1996/5'6" * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015/ 9849321309

Reddy/Rich Family *BA/1988/5'3"/200 Cr *MBA/1998/5'5"/100Cr *1994/ 5'3"/ M.Sc / 200Cr *MBBS/5'6"/500Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Political Family *M.Sc / 1995/ 5'8"/ 100Cr *1997/5'5"/B.Tech/25Cr *B.Com/ 1997/5'5"/20Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/Divorcee * B.Tech/1993 / 5'4"/ 10Cr *1985/5'5"/400Cr *1993/ 5'6"/50Cr *MBBS/MD/1994/ 5'5"/100Cr * Cont: K.C. Reddy. Ph: 9347807015

Reddy/(Divorcee)USA *MD / 1992/ 5'5"/8Cr *CA/1989/5'5"/25Cr * MD/1993/ 5'8"/40Cr *1987/5'8" *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

[D-535]

అర్యవైశ్య/30/5'9"/ B.Tech/ IIT/SWE/ Job/20L P/A/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8897091964 [HA-13015]

మాదిగ/30/5'8" / B.Tech / MBA / Job Govt/ 15L P/A (DRDO)/బాగా స్థిరపడిన వరుడికి తగిన వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 6281925716 [HA-13015]

క్రిస్టియన్ SC/30 / 5'9" / B.Tech/ MBA/ SWE 24L P/A /వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9966260233 [HA-13015]

రెడ్డి/40/FAIR/5.6/ B.Tech Software Employee any 1st and 2nd FAIR అందమైన అమ్మాయి తోడుకు కావలెను. Direct Contact: 73375 86682. [L-806329]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి USA Citizen, BS, 27, 6' 1", Engineering, 100 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, Residency Doctor, 32, 6' 1", 30 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 30, 5' 10", Qualcomm, 300 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, Seattle, BS, 29, 6', Sr SWE, 200 K, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి USA, Citizen, BS, 24, 5' 10", Data Analyst, 25 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 6", SWE, 200 K, H1, Fair& Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి San Francisco, BE, MS, 26, 5' 3", SWE, 25 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (IIM), 28, 5' 7", 30 L P/A, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి California, BE, MS, 28, 5' 11", Engineer, H1, 200 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 30, 6', Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Texas, BE, MS, 29, 5'8", Engineer, 160 K, 30 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 32, 5' 10", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, 27, 5' 5", SWE, 120 K, H1, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE, MS, 27, 5' 7", 129 K, 4 Crores, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 5", Sr SWE, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, Dallas, BE, MS, 32, 5' 5", SWE, 100 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


LETTER

★★

శెట్టిబలిజ/36/5'11"/B.Tech/ I1 40/USA/32/ 5'5"/B.Tech MS/H1B/USA *38/5'8"/ B.Tech/ Sr. Manager/NTPC *34/5'5"/ B.Tech MS/ H1B/ USA అబ్బాయిలకు తగిన శెట్టిబలిజ అమ్మాయిలు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, HYD, S. రాములు గౌడ్ 8790690309 [H-801513]

డైరెక్ట్/40/ M.Com, B.Ed/ 5.5/ Own Shop ఉన్న వరుడికి కుల, వయసు ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. ఇల్లరికం అయినా Ok. డైరెక్ట్-Ph: 85199 34926. [L-806333]

వరుడు కావలెను



2వ పెళ్లి/36yrs/ డైవర్సీ / Govt. ఎంప్లాయ్/ 2,00,000/-(PM)/ కుల పట్టింపు లేని వెల్ సెటిల్డ్ అందమైన వధువుకి తగిన వరుడు కావలెను (పిల్లలు ఉన్నా) సంప్ర: 8332006483 [H-787964]

కాపు/35yr/కుల పట్టింపులేదు /1st మ్యాచ్/Govt. ఎంప్లాయ్/70K (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 9492081545 [H-787964]

రెడ్డి/విడో / 27y / M.Tech /2L PM/ కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309344166 [H-787778]

కుల ప్రసక్తి లేదు/విడో /48y/NPPA (Dept)/ 1 L/PM/Own House/ 27 ఎ॥ తోటలు/ కోట్ల ఆస్తులు కలిగిన ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8121779241 [H-787778]

రెడ్డి/29y/డైవర్సీ / BE/1.2L P/M / 6 ఎ॥ ఫార్మ్‌ల్యాండ్/Own House గల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9640667754 [H-787778]

రెడ్డి/విడో/59y/Fair/Hydలో Own House (Rents)/ Own Business (1) పాప USAలో సెటిల్డ్ గల Well Settled ఏ భాదరబంధీలేని అందమైన ఏకైక వధువుకు FOBO వరుడు కావలెను. (పాస్పోర్ట్ ఉండును). Ph: 7997175138 [H-787778]

కాపు/ 25y / M.Com & MBA/1 L PM/Own Plots in Hydకోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9985746131 [H-787778]

క్రిస్టియన్ మాల /ఏకైక కుమార్తె / MBBS/ MD/డాక్టర్/ 5'5" ఎత్తు/25సం॥ల అందమైన వధువుకు Any Govt/SWE/Any PG వరుడు కావలెను. Ph: 8297439565 [HA-14949]

క్రిస్టియన్ మాదిగ/ 50 లక్షల ఆస్తి/ B.Tech / C.Govt.Asst.మేనేజర్/కెనరా బ్యాంక్/10 Lakhs. PA/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14949]

రెడ్డి/30yr/5'4"/కుల పట్టింపులేదు/ఫెయిర్/MA, B.Ed/ Govt.ఎంప్లాయ్/60K (PM)/వెల్ సెటిల్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం, 1st & 2nd మ్యాచ్ OK) సంప్ర : 8008474869 [H-787964]

రెడ్డి/విడో/53Y/Nelloreలో సొంత ఫ్లాట్లు/Hydలో సొంత బిజినెస్, రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-787964]

రెడ్డి/(కుల పట్టింపు లేదు)/30y/5'3" ఎత్తు/పెద్ద ప్రాపర్టీ కలిగి తండ్రి లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను (ఆస్తి పట్టింపు లేదు) Photos, Whatsapp send me. 9885492498 [H-787964]

రెడ్డి/విడో/60y/రిటైర్డ్ పెన్షనర్ / సొంత ఇల్లు & రెంట్స్/పొలాలు/ఏ బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు Ph: 8125290259 [H-801514]

బ్రాహ్మిన్స్/విడో / 59y / సెంట్రల్ Govt. ఎంప్లాయ్/3 ఎకరాల పంట పొలం/సొంత ఇల్లు కలిగిన ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 9381991912 [H-801514]

కమ్మ/విడో/58y/V.Fair/ప్రభుత్వ పెన్షనర్ /సొంత ఇల్లు గల వెల్ సెటిల్డ్ వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 9030993696 [H-801514]

కమ్మ/విడో/59y/5'5"/V.Fair / ఫ్యామిలీ పెన్షనర్ / సొంత ఇల్లు & రెంట్స్/బిజినెస్/20 ఎకరాల పొలం/ 3LPM/ఏ బాదరబందీలేని వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7093717220 [H-801514]

రెడ్డి/45yr/2nd మ్యాచ్/కుల పట్టింపు లేదు/Govt. ఎంప్లాయ్/90K (PM)/వెల్ సెటిల్డ్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph: 8374802603 [H-801514]

రజక/ B.Tech / C.Govt. క్లర్క్ & క్యాషియర్/ SBI / 45,000/- pm / 5'4" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14950]

క్రిస్టియన్ మాల/25/5'4" / B.Tech/ C.Govt. బ్యాంక్ Asst. మేనేజర్ / కెనరా బ్యాంక్/60,000/- pm/ అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14950]

రెడ్డి విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ Age: 29, Qly: డిగ్రీ/ సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికము Ok). Ph: 8143011223 [HA-14950]

కమ్మ/కుల, పట్టింపులేదు / 55yrs / 2nd మ్యాచ్ అయినా Ok / 5'4"/ ఫెయిర్/ Govt. జాబ్ 95K (pm)/ No Children/ ఒంటరి/ ఇల్లరికం కావలెను. Ph: 9581120134 [HA-14950]

CNB/డైవర్సీ/II Match / 45 / 5'4"/ B.Tech/ MBA/SWE/Job 15-L/PA/వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. Ph: 7702195227 [HA-13015]

37Yrs/Govt.Emp/2వ పెళ్లి/3,00,000/-PM/ Any Profession / కుల ప్రసక్తి లేదు/బాగా స్థిరపడిన అమ్మాయికి, అబ్బాయి కావలెను. పిల్లలు ఉన్నా ఇబ్బంది లేదు, ఇల్లరికం. 9381696641 [H-788196]

★★

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ Age: 29, Qly: డిగ్రీ/Own Business/ కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9573774689 [HA-14953]

Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14951]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14951]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14951]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14951]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14951]

పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారా! వ్యక్తిగతంగా పెళ్లి సంబంధాలు చూడాలా!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,VIP అన్ని కులాలకు Fast Settlement పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1985]

వేదికలు



ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 7702955854 [H-793580]

వాసవి విజయవాడ వారి అధ్వర్యంలో 26-1-2024వ తేదీ ఉ॥ 9 గం॥లకు 64వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయం వేదిక మరియు మ 2॥లకు 19వ పునర్వివాహ పరిచయ వేదిక, విజయవాడ, K.B.N. కాలేజీలో జరుగును. ✆ 9989500130 [B-1234]

15లో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriagelines.com ✆ 9492033897, 9490416355, 9440785888 [B-610]

ఫుల్‌టైమ్ గెస్ట్ టీచర్లను కాంట్రాక్ట్ టీచర్లుగా మార్చాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అసోసియేషన్ ప్రతినిధుల వినతి

సాక్షి, అమరావతి: మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న ఫుల్‌టైమ్ గెస్ట్ టీచర్స్‌ను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా మార్చాలని ఫుల్ టైమ్ గెస్ట్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్‌కు రాసిన వినతిపత్రాన్ని అసోసియేషన్ నేతలు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డికి అందజేశారు. మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్(పీడీ)లను కాంట్రాక్టు బేసిస్‌గా మార్చారని, అదే మాదిరిగా బీసీ గురుకులాల్లో పనిచేస్తున్న 1,106 మంది ఫుల్‌టైమ్ గెస్ట్ టీచర్స్‌ను కాంట్రాక్ట్ టీచర్స్‌గా మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో పీడీఎఫ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, ఫుల్ టైమ్ గెస్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.దాసు తదితరులు ఉన్నారు.

ఫైనలియర్ ఎంబీబీఎస్ పరీక్షల్లో గందరగోళం

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించిన ఎంబీబీఎస్ ఫైనలియర్ పరీక్షల్లో గందరగోళం నెలకొంది. సోషియల్, ప్రివెంటివ్ మెడిసిన్(ఎస్పీఎం) పరీక్షకు సంబంధించి బిట్ పేపర్ ప్రశ్నలు సిలబస్‌తో సంబంధం లేకుండా వచ్చాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్-2 సిలబస్‌కు సంబంధించిన ప్రశ్నలను పేపర్-1లో ఇచ్చారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. పేపర్-2 ప్రశ్నలు పేపర్-1లో వచ్చిన మాట వాస్తవమేనన్నారు. ఇలా నాలుగు ప్రశ్నలు ఉన్నాయని తెలిపారు. 25 శాతం వరకూ సిలబస్ ఓవర్ ల్యాపింగ్‌కు అవకాశం ఉంటుందనీ, విద్యార్థులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలకు ప్రాంతాల వారీగా జనసేన కమిటీలు

సాక్షి, అమరావతి: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొనే కార్యక్రమాలు, సభల నిర్వహణకు ఆ పార్టీ ప్రాంతాల వారీగా ప్రత్యేక కమిటీలను నియమించింది. ఉత్తరాంధ్ర, గోదావరి, సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ-1, రాయలసీమ-2 జోన్లుగా ఈ కమిటీలను ఏర్పాటు చేస్తూ పార్టీ శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది.

అది పచ్చపన్నాగమే..

విశాఖ విమానాశ్రయంలో పక్కా వ్యూహంతోనే జగన్‌పై హత్యాయత్నం

జనబలం లేని చంద్రబాబుకు అడ్డదారిలో అధికారం కట్టబెట్టేందుకు పచ్చపక్షం తెగ తాపత్రయపడుతోంది. ప్రజలను తప్పుదారి పట్టించే రీతిలో అడ్డగోలు కథనాలు వండివారుస్తూ ఆపసోపాలు పడుతోంది. సింగిల్‌గా పోరాడుతున్న సింహాన్ని చూసి బెదిరిపోతున్న శక్తులన్నీ ఒక్కటై కత్తులు దూస్తున్నాయి. కుట్ర రాజకీయాలు చేస్తూ ప్రతి అంశాన్నీ జగన్‌కు వ్యతిరేకంగా చూపించేలా కట్టుకథలు అచ్చేయిస్తున్నాయి. చివరకు 2018లో ఆయనపై విశాఖ విమానాశ్రయం వేదికగా జరిగిన హత్యాయత్నం కేసుపైనా దుష్ప్రచారానికి ఒడిగడుతున్నాయి. పథకం ప్రకారమే ఈ దుర్ఘటన చోటు చేసుకుందని ఓ వైపు ఎన్ఐఏ ధ్రువీకరిస్తున్నా... దానినీ పక్కదారి పట్టించేలా అసత్యాలను ప్రచారం చేయాలని కంకణం కట్టుకున్నాయి.

–సాక్షి, అమరావతి

- పథకం ప్రకారమే నేర చరిత్ర ఉన్న శ్రీనివాస్‌కు రెస్టారెంట్‌లో ఉద్యోగం
- నో అబ్జక్షన్ సర్టిఫికెట్ వచ్చేలా చేసిన రెస్టారెంట్ యజమాని
- హత్య చేసేందుకే దాడికి పాల్పడ్డాడని ఎన్ఐఏ దర్యాప్తులో వెల్లడి
- అయినా హత్యాయత్నాన్ని తక్కువ చేసి చూపేందుకు ఎల్లో మీడియా కుట్ర

ఎన్ఐఏ చార్జిషీట్‌లో ఏముంది?

వైఎస్ జగన్‌ను హత్య చేసేందుకే నిందితుడు శ్రీనివాస్ ఆయనపై అరచేతిలో ఇమిడిపోయేంత పదునైన కత్తితో దాడికి పాల్పడ్డాడని కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్‌లో ఎన్ఐఏ పేర్కొంది. జగన్ మెడ భాగంలో పొడిచి హత్య చేయాలన్నది నిందితుడి లక్ష్యమని కూడా అందులో వివరిస్తూ... చివరికి ఎడమ భుజం భాగంలోని ముఖ్యమైన ప్రాంతంలో గాయమైందని తెలిపింది. మెడమీద సున్నిత ప్రాంతంలో కత్తితో దాడి చేస్తే నరాలు తెగి మెదడుకు రక్త ప్రసరణ నిలిచిపోయి వ్యక్తి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వైద్య నిపుణుల నివేదిక కూడా స్పష్టం చేస్తోంది. నాటి దాడి యాదృచ్ఛికం కాదనీ... హత్య చేసేందుకు పక్కా కుట్రేనన్నది నిర్ధారణ అవుతోంది.

రెస్టారెంట్ యజమాని పక్కా టీడీపీ


వైఎస్ జగన్‌పై హత్యా యత్నానికి పాల్పడిన నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ పనిచేస్తున్నది విశాఖపట్నం విమానాశ్రయంలోని 'ఫ్యూజన్ ఫుడ్స్' రెస్టారెంట్‌లో. ఆ రెస్టారెంట్ యజమాని అప్పటి అధికార టీడీపీ నేత హర్షవర్ధన్ చౌదరి సాక్షాత్తూ నారా లోకేశ్‌కు అత్యంత సన్నిహితుడు. 2014లో ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి టీడీపీ టికెట్ ఆశించారు కూడా. ఆయన 2017లో విమానాశ్రయంలో రెస్టారెంట్ కాంట్రాక్టు దక్కించుకున్నది టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు కేంద్ర విమానయాన శాఖమంత్రిగా ఉన్నప్పుడే.

పక్కా పన్నాగంతోనే ఉద్యోగం

2018 అక్టోబర్ 25వ తేదీన వై.ఎస్.జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో హత్యాయత్నం జరిగింది. అప్పటికి 9 నెలల ముందే అంటే 2018, జనవరి 30న యలమంచిలికి చెందిన టీడీపీ నేత సుందరపు విజయ్‌కుమార్ సిఫార్సుమేరకు హర్షవర్ధన్ తన రెస్టారెంట్‌లో శ్రీనివాస్‌కు ఉద్యోగమిచ్చారు. ఈ విషయాన్ని ఆయనే ఎన్ఐఏ అధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు. అప్పటికే ఉత్తరాంధ్రలో పాదయాత్ర చేస్తున్న జగన్ విశాఖ విమానాశ్రయం నుంచే హైదరాబాద్ వెళ్లి వస్తారన్నది అందరికీ తెలిసిందే. ఆ విషయం తెలుసుకున్న కుట్రదారులు పక్కా పన్నాగంతో నిందితుడికి రెస్టారెంట్‌లో ఉద్యోగం కల్పించి హత్యాయత్నానికి ప్రేరేపించారని తేటతెల్లమవుతోంది.

నిందితుడు పాత నేరస్తుడే...

కేంద్ర పారిశ్రామిక భద్రతా బలగాల(సీఐఎస్ఎఫ్) భద్రతా వలయంలో ఉండే విశాఖపట్నం విమానాశ్రయంలోని రెస్టారెంట్‌లోగానీ అక్కడ ఉండే షాపులు, ట్రావెల్స్ ఏజెన్సీల డెస్కులలో ఉద్యోగాల్లో చేరడం అంత ఆషామాషీ కాదు. అభ్యర్థులపై ఎలాంటి నేర చరిత్ర ఉండకూడదు. అందుకోసం అభ్యర్థుల నివాస, స్వస్థలాల్లోని పోలీస్ స్టేషన్ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ కచ్చితంగా సమర్పించాలి. నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ ఆయన స్వస్థలమైన తానేలంకలో పలు వివాదాల్లో ఉన్నట్టు ముమ్మిడివరం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అలాంటి వ్యక్తిని రెస్టారెంట్‌లో చేర్చుకునేందుకు దాని యజమానే విశాఖ ఎయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకుని ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులకు సమర్పించడం.. అతనికి ఎలాంటి నేర చరిత్ర లేదని ఆయనే నిర్ధారించడం గమనార్హం. తానేలంక పరిధిలోకి వచ్చే పోలీస్ స్టేషన్ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ అధికారులు స్పష్టంగా చెప్పినా దాన్ని పట్టించుకోకుండా తన రెస్టారెంట్‌లో ఉద్యోగం కల్పించడం వెనుక పక్కా కుట్ర ఉంది.




up and as he was ready to move, accused Janipalli Srinivasa Rao @ Chanti (A-1) went close to him and said to him "Sir you will win 160 seats in AP Assembly election". After that, accused took out a knife from the right pocket of his trousers and attacked Shri Y.S. Jagan Mohan Reddy and attempted to stab him on his neck with a sharp knife with intention to kill him and in the process inflicted an injury on the upper left arm of Shri Y.S. Jagan Mohan Reddy.

17.13.2. During custodial interrogation from 12.01.2019 to 18.01.2019, accused disclosed in the presence of independent witnesses that to execute his

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హత్య చేసేందుకే నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ దాడికి పాల్పడ్డాడు అని ఎన్ఐఏ చార్జిషీట్‌లో పేర్కొన్న అంశం



నిందితుడు జనుపల్లి శ్రీనివాస్‌పై ముమ్మిడివరం స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్



APPOINTMENT LETTER

To

Mr. Janapalli Srinivas Rao

Yours Sincerely

శ్రీనివాస్‌ను ఉద్యోగిగా నియమిస్తూ ఫ్యూజన్ ఫుడ్స్ ఇచ్చిన అపాయింట్‌మెంట్ లేఖ

టీడీపీ దుష్ప్రచారంపై నిందితుడి నీళ్లు

జగన్‌పై హత్యాయత్నం జరిగిన కొద్ది క్షణాల్లోనే టీడీపీ ఆ నింద తమపైకి రాకుండా దుష్ప్రచారానికి తెరతీసింది. నిందితుడు వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడని.. జగన్‌కి సానుభూతి రావాలన్న ఉద్దేశంతోనే దాడికి పాల్పడ్డాడని టీడీపీ నేతలు మీడియా సమావేశాలు పెట్టిమరీ వ్యాఖ్యానించారు. అప్పటి డీజీపీగా ఉన్న ఆర్పీ ఠాకూర్ సైతం కనీసం ప్రాథమిక విచారణ కూడా పూర్తి కాకుండానే జగన్‌కు సానుభూతి తీసుకురావడం కోసమే నిందితుడు దాడికి పాల్పడ్డాడని ప్రకటించారు. ఈ ప్రకటన వెనుక టీడీపీ 'ముఖ్య నేత' ఆదేశాలున్నట్టు స్పష్టమవుతోంది. కేసును పక్కదారి పట్టించేందుకు టీడీపీ నేతలు, ఎల్లో మీడియా ఉద్దేశపూర్వకంగానే సరికొత్త భాష్యాలు చెప్పారన్నది తేటతెల్లమైంది. నిందితుడు శ్రీనివాస్ గతంలో బెయిల్‌పై విడుదల అయిన తరువాత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వైఎస్‌జగన్‌కు సానుభూతి తీసుకువచ్చేందుకు తాను దాడికి పాల్పడలేదని స్పష్టంగా వెల్లడించడంతో టీడీపీ నేతల దుష్ప్రచారం బెడిసికొట్టింది.

అసలు వాస్తవం ఏమిటి?

ఎన్ఐఏ దర్యాప్తు చేస్తున్న ఎన్నో కేసులు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్నాయి. మావోయిస్టు పార్టీ, వాటి అనుబంధ సంఘాల కేసులు, వివిధ తీవ్రవాద సంస్థల కేసులు పెండింగులో ఉండటం సమస్యగా మారింది. విజయవాడలో ఉన్న ఒకే ఒక ఎన్ఐఏ న్యాయస్థానం ద్వారా ఈ కేసుల విచారణకు ఎక్కువ కాలం పడుతోందని హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రధాన కార్యాలయం భావించింది. రాష్ట్రంలో అదనంగా ఎన్ఐఏ న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలని రెండేళ్ల క్రితమే రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. విశాఖపట్నంలో మరో న్యాయస్థానం ఏర్పాటు చేస్తే ఎన్ఐఏ కేసుల విచారణ వేగవంతమవుతుందని చెప్పింది. అందుకే ఎన్ఐఏకు విజయవాడతో పాటు విశాఖపట్నంలో కూడా ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలను విశాఖపట్నం ఎన్ఐఏ న్యాయస్థానం పరిధిలోకి చేర్చారు. హత్యాయత్నం ఘటన విశాఖపట్నంలో జరిగినందున ఈ కేసు విచారణను కూడా విశాఖపట్నం ఎన్ఐఏ న్యాయస్థానానికి బదిలీ చేయాలని విజయవాడ న్యాయస్థానం నిర్ణయించింది.

సమగ్ర దర్యాప్తునకు వినతి

ఈ హత్యాయత్నం వెనుక ఉన్న కుట్రను ఛేదించాలని, వెనుక ఎవరున్నారన్నది తేల్చాలని సీఎం జగన్ తరఫు న్యాయవాదులు ఎన్ఐఏ ఏసు, కోర్టును కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు.విశాఖపట్నం విమానాశ్రయంలోని రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్ చౌదరికి నిందితుడు శ్రీనివాస్‌కు సంబంధం ఏమిటి? నిందితుడు పాత నేరస్తుడైనప్పటికీ ఉద్యోగిగా ఎలా చేర్చుకున్నారు? ఈ విషయాన్ని ఎన్ఐఏ తన చార్జిషీట్‌లో పేర్కొన్న విషయం వాస్తవమే కదా? విమానాశ్రయంలో ఉన్న జగన్‌కు కాఫీ ఇవ్వడానికి నిందితుడినే ఎందుకు పంపారు? జగన్‌ను తానే పొడిచానని గతంలో బెయిల్ వచ్చిన సందర్భంలో ఇంటర్వ్యూల్లో శ్రీనివాసరావు చెప్పిన మాట వాస్తవం కాదా? హర్షవర్ధన్ చౌదరికి రెస్టారెంట్ కాంట్రాక్టు దక్కడం వెనుక ఎవరు కీలకంగా వ్యవహరించారు? హర్షవర్ధన్ చౌదరి, లోకేశ్ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? హర్షవర్ధన్‌కి ఎయిర్‌పోర్టులో 2017లో కేటరింగ్ కాంట్రాక్టు కేటాయింపు సమయంలో కేంద్రమంత్రిగా ఉన్నది టీడీపీ నేత, చంద్రబాబు సన్నిహితుడు అశోక్ గజపతిరాజే కదా? పథకం ప్రకారం దాడిచేసిన శ్రీనివాసరావును కాపాడేందుకు టీడీపీ, ఈనాడు, ఇతర పచ్చ మీడియా ఏకంగా న్యాయప్రక్రియను, విచారణను, దర్యాప్తును పక్కదారి పట్టించేలా వ్యవహరించడం లేదా? హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడ్ని టీడీపీ, ఈనాడు, ఇతర ఎల్లో మీడియా నిరంతరం ఎందుకు మోస్తున్నాయి? అంటే ఇందులో వారి ప్రమేయం ఉన్నట్టేనా? శ్రీనివాస్‌ను కాపాడేందుకు టీడీపీ, ఈనాడు, ఇతర ఎల్లోమీడియా ఎందుకు వ్యవహరిస్తున్నాయి?

పచ్చ మీడియా పైశాచిక ఆనందం

బాధితునిపై సానుభూతి చూపడం... నిందితుడిపై ఆగ్రహం ప్రదర్శించడం మానవీయ ధర్మం. ఎల్లోమీడియా అందుకు విరుద్ధంగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. ఈ కేసులో బాధితుడైన జగన్‌ను అవహేళన చేయడమే కాకుండా, నిందితుడు ఉపయోగించిన ఆయుధం పేరును కేసుకు జోడించి తప్పుడు కథనాలు ప్రచురిస్తోంది. చంద్రబాబుకు పరిస్థితులు అనుకూలంగా మలిచేందుకు ఏకంగా న్యాయ వ్యవస్థకే దురుద్దేశాలు ఆపాదిస్తోంది. హత్యాయత్నం కేసు దర్యాప్తును విశాఖపట్నం న్యాయస్థానానికి బదిలీ చేయడాన్ని ఈనాడు, ఇతర పచ్చ మీడియా వక్రీకరిస్తోంది. వచ్చే ఎన్నికల వరకు కేసు విచారణను సాగదీసేందుకే ఆ కేసును విశాఖపట్నం ఎన్ఐఏ న్యాయస్థానానికి బదిలీ చేశారని తేల్చేస్తూ న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తూ న్యాయ వ్యవస్థను కించపరుస్తోంది.

క్లుప్తంగా...

ఎస్వీయూలో ఏపీ లాసెట్/ పీజీ లాసెట్ స్పాట్ అడ్మిషన్లు

తిరుపతి సిటీ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్పాట్ అడ్మిషన్లలో ఏపీలాసెట్/ఏపీ పీజీ లాసెట్–2023 (ఎల్ఎల్ఎం, ఎల్ఎల్బీ (ఐదేళ్లు)కోర్సు చేరదలచిన విద్యార్థులకు ఉన్నత విద్యామండలి మరో అవకాశం కల్పించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య మురళీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వీయూలోని వివిధ లా విభాగంలో ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ల రూపంలో భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 25న సర్టిఫికేషన్ వెరిఫికేషన్, స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని డీవోఏ డైరెక్టర్ తెలిపారు. పైన తెలిపిన తేదీల్లో ఇప్పటి వరకు సీట్లు పొందని విద్యార్థులు డీఓఏ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయవచ్చునన్నారు. లాసెట్–2023లో ర్యాంకు పొందిన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని, గతంలో రెండు ఫేజ్‌లలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అనర్హులని, అలాగే స్పాట్ అడ్మిషన్లలో చేరిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వర్తించదని పేర్కొన్నారు. మరిన్ని వివరాలు, ఖాళీలకు svuniversity.edu.in/doa చూడవచ్చని తెలిపారు.

ఏయూ వీసీగా ప్రసాదరెడ్డి బాధ్యతల స్వీకరణ



ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 2025–26లో ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రారంభోత్సవ, ముగింపు వేడుకలకు దేశ ప్రధాని, రాష్ట్రపతిని ఆహ్వానిస్తామన్నారు. రానున్న మూడు సంవత్సరాలు ఏయూ అభివృద్ధికి విశేష కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం సాధించిన నాక్ స్కోర్‌తో ఏయూ విదేశాలలో సైతం తమ కేంద్రాలను ప్రారంభించే అవకాశం ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే చాలా ఇష్టమన్నారు. కష్టాలకు కృంగిపోకుండా పోరాడాలి. లక్ష్యాన్ని సాధించాలనడానికి ఆయన ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తారని చెప్పారు.

ఐపీఎస్ అధికారి షరీన్ బేగంకు గౌరవ డాక్టరేట్

సాక్షి, అమరావతి: ఏపీ వక్ఫ్‌బోర్డు కమిషనరేట్, ఐపీఎస్ అధికారి షరీన్ బేగంకు అమెరికా సంస్థ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. హైదరాబాద్‌లో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో యునైటెడ్ థియోసాఫికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (అమెరికా) గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా షరీన్ బేగం మాట్లాడుతూ.. ''సర్వశక్తిమంతుడైన అల్లాకు ధన్యవాదాలు. తల్లిదండ్రులు, స్నేహితులు కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు'' అని తెలిపారు. ఈ గుర్తింపుతో భవిష్యత్‌లో మరింత ఎక్కువ సేవ చేసేలా బాధ్యత పెరిగిందన్నారు.

నారాయణ విద్యాసంస్థకు షోకాజ్ నోటీస్

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): సంక్రాంతి సెలవుల సమయంలో పాఠశాలను తెరవడంపై మొఘల్‌రాజపురంలోని నారాయణ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరాసుల్తానా పేర్కొన్నారు. మూసి ఉంచాల్సిన సమయంలో పాఠశాల నిర్వహించడంపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో సంజాయిషీ కోరినట్లు తెలిపారు. విద్యాశాఖకు సంబంధించి ఏదైనా సమస్య వస్తే ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో ఫిర్యాదుల పెట్టె అందుబాటులో ఉంచామని తెలిపారు.

నేటి నుంచి 'జాతీయ స్కూల్ బ్యాండ్' గ్రాండ్ ఫినాలే

సాక్షి, న్యూఢిల్లీ: గణతంత్ర దిన వేడుకల్లో భాగంగా జాతీయ స్కూల్ బ్యాండ్ కాంపిటీషన్ గ్రాండ్ ఫినాలేకు రంగం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా పాఠశాలల్లోని విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తిని పునరుజ్జీవింపజేయడం, సమగ్రవిద్య మార్గంలో వారిని ప్రేరేపించడం లక్ష్యంగా కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా జాతీయ స్కూల్ బ్యాండ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నాయి. ఆది, సోమవారాల్లో ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో నిర్వహించే గ్రాండ్ ఫైనల్‌లో పైప్ బ్యాండ్ బాయ్స్ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ జట్టు తమ ప్రదర్శన ఇవ్వనుంది. రెండు రోజుల ఈ పోటీల్లో పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆరుగొలనుకు చెందిన ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటనున్నారు. బాయ్స్ బ్రాస్ బ్యాండ్, గరల్స్ బ్రాస్ బ్యాండ్, బాయ్స్ పైప్ బ్యాండ్, గరల్స్ పైప్ బ్యాండ్ అనే నాలుగు కేటగిరీల్లో జరుగుతున్న గ్రాండ్ ఫైనల్‌లో మొత్తం 16 బ్యాండ్ బృందాలు ప్రదర్శన ఇవ్వనున్నాయి. గ్రాండ్ ఫినాలే కోసం సాయుధ దళాల ప్రతి విభాగంలోని సభ్యులతో జ్యూరీని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ నియమించింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో 12,857 మంది చిన్నారులతో 486 జట్లు, జోనల్ స్థాయిలో 2,002 మంది చిన్నారులతో 73 జట్లు పాల్గొన్నాయి.

జగనన్న విద్యా కానుకకు పరిపాలన అనుమతి

వచ్చే విద్యా సంవత్సరానికి రూ.1,042.51 కోట్లతో ఉత్తర్వులు

- 1వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు 4,73,37,549 పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు..
- టెన్త్ క్లాస్‌కు 4,65,268 ఫిజికల్ సైన్స్ పుస్తకాలు..
- వీటి సరఫరాకు రూ.253.75 కోట్ల అంచనాతో టెండర్ల ఆహ్వానం
- జ్యుడీషియల్ ప్రివ్యూకు టెండర్ డాక్యుమెంట్
- మిగిలిన వస్తువుల సరఫరాకు చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్షా ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఆదేశం



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరంలో (2024–25) జగనన్న విద్యా కానుక–5 పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి నుంచే చర్యలు చేపట్టింది. ప్రతి ఏడాదీ స్కూళ్లు తెరవకముందే ఈ విద్యా కానుకను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. వచ్చే జూన్ 12న కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో జగనన్న విద్యా కానుక–5లో భాగంగా ద్విభాషా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్‌బుక్‌లు, యూనిఫాం, బెల్ట్, బూట్లు, డిక్షనరీ, బ్యాగ్‌లు వంటి వాటిని 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకు ఉచితంగా అందించేందుకు వీలుగా రూ.1,042.51 కోట్లకు పరిపాలన అనుమతులను విద్యాశాఖ మంజూరు చేసింది. పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్ మినహా మిగతా వాటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సమగ్ర శిక్షా ప్రాజెక్టు డైరెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు.. 1వ తరగతి నుంచి టెన్త్ వరకు విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్ ముద్రించి సరఫరా చేసేందుకు ఈ–ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్లను ఆహ్వానించనున్నట్లు విద్యాశాఖ పేర్కొంది.

నిబంధనలు ఇవే..

- ఇక టెండర్‌లో పాల్గొనే బిడ్డర్లకు 2020–21, 2021–22, 22–23 సంవత్సరాల్లో కనీసం పది కోట్ల పుస్తకాలు ముద్రించి, సరఫరా చేసిన టర్నోవర్ కలిగి ఉండాలనే నిబంధన విధించారు.
- అలాగే, పుస్తకాల ముద్రణ, సరఫరా కార్యకలాపాల్లో కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలనే నిబంధన విధించారు.
- పుస్తకాల కాగితం దగ్గర నుంచి ముద్రణ దశ వరకు నాలుగు దశల్లో నాణ్యత తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
- పుస్తకాల్లో లోపాలుంటే భారీ జరిమానా విధించనున్నట్లు విద్యాశాఖ ఆ టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొంది.
- దీనిపై అభ్యంతరాలు, సూచనలు ఏమైనా ఉంటే తెలియజేసేందుకు ఈనెల 29 చివరి తేదీగా పేర్కొంది.

టెండర్ల ఆహ్వానం వీటికే..

ఇదిలా ఉంటే.. 4,73,37,549 పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్ సరఫరాకు, అలాగే.. 4,65,268 పదో తరగతి ఫిజికల్ సైన్స్ పుస్తకాల సరఫరాకు రూ.253.75 కోట్ల అంచనాతో టెండర్లను ఆహ్వానించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన టెండర్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వ టెక్స్ట్ బుక్ ప్రెస్ శుక్రవారం జ్యుడీషియల్ ప్రివ్యూకు పంపించింది. ద్విభాషల్లో పాఠ్యపుస్తకాలు ముద్రించి సరఫరా చేయాల్సిందిగా అందులో పేర్కొంది. తెలుగు–ఇంగ్లీష్, ఉర్దూ–ఇంగ్లీష్, కన్నడ–ఇంగ్లీష్, ఒడియా–ఇంగ్లీష్, తమిళం–ఇంగ్లీష్ మాధ్యమాల్లో పుస్తకాలు ముద్రించి సరఫరా చేయాల్సి ఉంటుందని తెలిపింది. 26 జిల్లాల్లోని 670 మండల కేంద్రాల్లో ఉన్న విద్యాశాఖాధికారి కార్యాలయాలకు ఈ పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్‌ను నిర్దేశించిన గడువులోగా సరఫరా చేయాలని వివరించింది. అలాగే, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పేపర్ నాణ్యత, కలర్స్‌తో పుస్తకాలను ముద్రించి సరఫరా చేయాల్సి ఉంటుందని, ఈ విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు సూచనలు చేస్తుందని అందులో స్పష్టంచేసింది. ఈ టెండర్‌లో ఎల్–1గా ఎంపికైన తరువాత రివర్స్ టెండర్ నిర్వహించి బిడ్డర్‌ను ఖరారు చేయనున్నట్లు తెలిపింది. వర్క్ ఆర్డర్ ఇచ్చిన 50 రోజుల్లో 50 శాతం, 60 రోజుల్లో 75 శాతం, ఆ తరువాత వంద శాతం పుస్తకాల సరఫరా చేయాల్సి ఉంటుందని అందులో పేర్కొంది.

ఇంటర్న్‌షిప్‌కు సర్వం సిద్ధం

రేపటి నుంచి ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

- వచ్చే నెలలో డిగ్రీ విద్యార్థులకు అమలు
- 30కిపైగా ప్రపంచస్థాయి సంస్థలతో వర్చువల్ ఇంటర్న్‌షిప్
- 30 వేలకు పైగా పరిశ్రమలు, ఐటీ, సర్వీస్ సెక్టార్‌లోనూ ఏర్పాట్లు



దీర్ఘకాలిక ఇంటర్న్‌షిప్ ఇలా..

విభాగం	2022–23	2023–24
డిగ్రీ	1,71,821	2,39,597
బీటెక్	84,490	1,06,633

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో డిగ్రీ, బీటెక్ విద్యార్థుల దీర్ఘకాలిక ఇంటర్న్‌షిప్‌నకు సర్వం సిద్ధమైంది. ఈ విద్యార్థులకు విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ఇంటర్న్‌షిప్ ప్రవేశపెట్టింది. ఇంజనీరింగ్ విద్యార్థులకు సోమవారం నుంచి ఇంటర్న్‌షిప్ ప్రారంభమవుతుంది. డిగ్రీ విద్యార్థులకు వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. గతేడాది 2.56 లక్షల మంది ఇంటర్న్‌షిప్ చేయగా, ఈ ఏడాది 3.46 లక్షల మంది ఇందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వం 30కి పైగా ప్రపంచ స్థాయి సంస్థల్లో వర్చువల్‌గా, మరో 30 వేలకు పైగా ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమల ద్వారా ఇంటర్న్‌షిప్ కల్పిస్తోంది. ఇంటర్న్‌షిప్ కోసం ఉన్నత విద్యామండలి పోర్టల్‌లో లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎల్ఎంఎస్) ఏర్పాటు చేశారు. జిల్లాలవారీగా గుర్తించిన సంస్థల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తున్నారు. ఆ సంస్థలతో సమన్వయం చేసేందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలోని ప్రత్యేక కమిటీలను ప్రభుత్వం నియమించింది.

ప్రపంచ స్థాయి సంస్థలతో ఒప్పందం

విద్యార్థుల ఇంటర్న్‌షిప్ కోసం పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ప్రముఖ వర్తక, వాణిజ్య సంస్థలతో సహా కోర్సులతో సంబంధమున్న మైక్రో, స్మాల్, మీడియం, లార్జ్, మెగా సంస్థలను ప్రభుత్వం ఎంపిక చేసింది. వీటిలో మాన్యుఫాక్చరింగ్‌తో పాటు సర్వీసు సంస్థలూ ఉన్నాయి. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం చేసుకుంటోంది. ఎల్ఎంఎస్–ఐవీసీ పోర్టల్‌లో వీటి వివరాలు ఉంచింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, స్మార్ట్ ఇంటన్జ్, ఎక్సల్ ఆర్, సెలర్ అకాడమీ, సిస్కో, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, వాద్వానీ ఫౌండేషన్, టీమ్ లీజ్ వంటి సంస్థల ద్వారా ఇంటర్న్‌షిప్ అందిస్తోంది. ఈ ఏడాది సుమారు 40 వేల మంది సంప్రదాయ డిగ్రీ విద్యార్థులకు స్టైఫండ్‌తో కూడిన ఇంటర్న్‌షిప్ కల్పిస్తోంది. వీరితో పాటు 2వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్స్ కింద సేవలు వినియోగించుకోనుంది. వీరికి నెలకు రూ.12 వేల చొప్పున చెల్లిస్తూ ఆరు నెలల పాటు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు డిజిటల్ టెక్నాలజీపై అవగాహన పెంపొందించనుంది.

చదువుకొనే సమయంలోనే జీతాన్నీ అందుకుంటారు



విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు డిగ్రీతో పాటు ఇంజనీరింగ్ తదితర ప్రొఫెషనల్ కోర్సులకు ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ అమలు చేస్తున్నాం. దీర్ఘకాలిక ఇంటర్న్‌షిప్‌ను చివరి సెమిస్టర్‌లో పెట్టడం ద్వారా విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న పాఠ్యాంశాలతో పాటు పరిశ్రమల్లో నేర్చుకున్న విజ్ఞానంతో వేగంగా ఉద్యోగాలు సాధిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు 10 లక్షల మందికి షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ అందించింది. ఏపీలో విద్యార్థులు తొలిసారిగా చదువుకొనే సమయంలోనే జీతాన్నీ అందుకోనున్నారు.

– ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్

భళా.. కైవల్య!

- నాసా కోర్సు పూర్తి చేసిన కైవల్యారెడ్డి
- 15 ఏళ్లకే పూర్తయిన శిక్షణ
- వ్యోమగామి కావడమే లక్ష్యం



నిడదవోలు: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు పట్టణానికి చెందిన కుంచాల కైవల్యారెడ్డి (15) వ్యోమగామి కావాలన్న కలను నెరవేర్చుకునే దిశగా ఓ అడుగు ముందుకేసింది. నాసా అందిస్తున్న ఐఏఎస్‌పీ (ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్) కోర్సును విజయవంతంగా పూర్తి చేసింది. ఔత్సాహిక విద్యార్థులను ప్రోత్సహించేందుకు అమెరికాలోని ఎయిర్‌స్పేస్ అండ్ రాకెట్ సెంటర్, నాసా సంయుక్త ఆధ్వర్యంలో ఏటా నవంబర్‌లో ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం (ఐఏఎస్‌పీ) శిక్షణ అందిస్తోంది. విద్యార్థులకు 10 రోజుల పాటు వ్యోమగామికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు శిక్షణ ఇస్తారు. ప్రపంచవ్యాప్తంగా 50 మందికే ఈ అవకాశం లభిస్తోంది. 2023లో భారత్ నుంచి ఎంపికైన వారిలో కైవల్యారెడ్డి ఒకరు. ఆమె ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. అతి చిన్న వయసులో ఐఏఎస్‌పీకి ఎంపికై శిక్షణ పూర్తి చేస్తున్న భారతీయురాలిగా రికార్డు సైతం నమోదు చేసింది. అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములకు ముందస్తుగా ఇచ్చే శిక్షణను నాసా ద్వారా అందించారు. ఇందులో భాగంగా సొంతంగా విమానం నడపడం, మల్టీ యాక్సెస్ ట్రైనింగ్, జీరో గ్రావిటీ, స్కూబా డైవింగ్ తదితర అంశాలల్లో కైవల్య శిక్షణ తీసుకుంది.

వ్యోమగామి కావాలన్నదే లక్ష్యం

వ్యోమగామి కావడమే లక్ష్యంగా నాసా ఐఏఎస్‌పీ కోర్సును విజయవంతంగా పూర్తి చేశాను. నా లక్ష్యానికి ఇది తొలి మెట్టు. ఈ స్ఫూర్తితో భవిష్యత్‌లో ఖగోళ శాస్త్రవేత్తగా ఎదగాలన్నదే నా లక్ష్యం. ప్రభుత్వం నుంచి రూ.6.70 లక్షలు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– కుంచాల కైవల్యారెడ్డి

కైవల్య సాధించిన విజయాలివీ

- ఆస్టరాయిడ్‌ను గుర్తించి.. స్పేస్ పోర్ట్ ఇండియా ఫౌండేషన్ (న్యూఢిల్లీ) అంబాసిడర్ బృంద సభ్యురాలిగా చిన్నతనంలోనే కైవల్యారెడ్డి ఎంపికైంది.
- అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరఫున చిన్న ప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న కైవల్యారెడ్డిని 2023లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. ప్రభుత్వం తరఫున రూ.లక్ష నగదు బహుమతి అందించారు.
- కైవల్య ఇటీవల అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు సొంతం చేసుకుంది.
- జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ అస్ట్రానమి, ఆస్ట్రో ఫిజిక్స్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆన్‌లైన్ ప్రతిభా పోటీలలో కైవల్యారెడ్డి మూడు రౌండ్లలో ప్రతిభ కనబరిచి సిల్వర్ ఆనర్‌ను సాధించింది.

ఎయి'డెడ్' పాఠశాలలపై విద్యా శాఖ దృష్టి

విద్యార్థులు లేకుండానే నిర్వహిస్తున్న వైనం

- 76 ఎయిడెడ్ స్కూళ్లలో పిల్లలే లేరు
- మరో 134 స్కూళ్లల్లో 10 మంది లోపే
- గతేడాది నోటీసులిచ్చినా పట్టించుకోని యాజమాన్యాలు
- విద్యార్థులు ఉన్నట్టు తప్పుడు లెక్కలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో విద్యార్థులు లేని ప్రైవేటు ఎయిడెడ్ స్కూళ్లపై పాఠశాల విద్యా శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించింది. వీటిలో గత కొన్నేళ్లుగా విద్యార్థులు లేకపోయినా ఉన్నట్టు తప్పుడు లెక్కలు చూపుతూ ఈ పాఠశాలలు నెట్టుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో గతేడాది ప్రభుత్వం నోటీసులిచ్చినా ఈ స్కూళ్ల యాజమాన్యాలు పట్టించుకోలేదు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా కోర్టుకు వెళ్లాయి. రాష్ట్రంలో దాదాపు 595 ఎయిడెడ్ స్కూళ్లు ఉండగా.. వీటిలో 210 స్కూళ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. వీటిలో ఒక్క విద్యార్థి కూడా లేకుండానే నడుస్తున్న ఎయిడెడ్ స్కూళ్లు 76 ఉండగా, 10 మంది లోపు విద్యార్థులున్నవి మరో 134 ఉన్నట్టు విద్యాశాఖ లెక్క తేల్చింది. 2022–23 విద్యా సంవత్సరంలో ఆయా స్కూళ్లలో 'జీరో ఎన్‌రోల్' ఎందుకు నమోదైందో కారణాలు చెప్పాలని ఆయా యాజమాన్యాలకు ప్రభుత్వం చట్టప్రకారం నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమకు మరికొంత సమయం కావాలని యాజమాన్యాలు చెబుతున్నాయి. 2021 నుంచి ప్రైవేటు ఎయిడెడ్ స్కూళ్ల యాజమాన్యాలు ఇలాగే వ్యవహరిస్తున్నాయి. ఇటీవల ప్రకాశం జిల్లాలోని ఓ ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్ పరిశీలనకు వెళ్లిన విద్యాశాఖ ఉన్నతాధికారికి వింత అనుభవం ఎదురైంది. అక్కడి రిజిస్టర్‌లో ఒక్క విద్యార్థి లేకున్నా.. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులను తీసుకొచ్చి, వారు తమ విద్యార్థులేనని నమ్మించే ప్రయత్నం చేశారు. దీంతో సదరు అధికారి కంగుతిన్నారు. ఇక్కడ ఇంత జరుగుతున్నా చర్యలు ఎందుకు తీసుకోలేదని ఎంఈవో, డీఈవోలను నిలదీశారు.

కమిటీ సిఫారసుల మేరకు..

ఎయిడెడ్ స్కూళ్ల పరిస్థితులపై అందిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం 2021 ఆగస్టులో ప్రతి మండలంలో స్థానికంగా పనిచేస్తున్న ముగ్గురు ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకంగా కమిటీ వేసింది. ఇలా రాష్ట్రంలోని అన్ని కమిటీలు ఎయిడెడ్ స్కూళ్ల స్థితిగతులను అధ్యయనం చేసి నివేదికలను విద్యాశాఖకు అందజేశాయి. వీటి ప్రకారం.. గత కొన్నేళ్లుగా ఆయా పాఠశాలల్లో ప్రవేశాలు లేనట్టు గుర్తించారు. దీంతో ఈ పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలంటూ ఆయా యాజమాన్యాలకు విద్యా శాఖ నోటీసులిచ్చింది. దీంతో అవి కోర్టును ఆశ్రయించాయి. కోవిడ్ కారణంగా విద్యార్థుల ప్రవేశాలు ఆగిపోయాయని, తమకు కొంత గడువు ఇస్తే విద్యార్థుల చేరికలు చేపడతామని కోరాయి. కానీ మూడేళ్లు గడిచినా చేరికలు చేపట్టడం గానీ, స్కూళ్లలో వసతులు మెరుగుపరచడం గానీ చేయలేదు. తమ స్కూళ్లలో విద్యార్థులు ఉన్నట్టు చెప్పేందుకు ఇతర ప్రైవేటు స్కూళ్లలోని విద్యార్థులను తాత్కాలికంగా తీసుకొచ్చి అధికారులకు చూపుతున్నారు. ఇటీవల కొన్ని స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్థులు లేకున్నా కోర్టును ఆశ్రయించి కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం గమనార్హం.

1,000 మంది మిగులు ఉపాధ్యాయులు

10 మందిలోపు విద్యార్థులున్న ఎయిడెడ్ స్కూళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇలాంటివి 200కు పైగా ఉన్నాయి. వీటిల్లో ఉన్న దాదాపు 1,000 మంది మిగులు ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం కౌన్సెలింగ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో సర్దుబాటు చేయాలి. విద్యార్థులు పూర్తిగా లేని ఎయిడెడ్ స్కూళ్లపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి.

– ఎల్‌కే చిన్నప్ప, ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్

21.27 లక్షల కుటుంబాల కులగణన పూర్తి

45.30 లక్షల మంది వివరాల నమోదు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కులగణన ప్రక్రియ రెండో రోజూ చురుగ్గా కొనసాగింది. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు ఉమ్మడిగా వారి పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ఆ కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై వివరాలు సేకరించారు. శనివారం రాత్రి 8 గంటల సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా 21,27,158 కుటుంబాలకు సంబంధించి 45.30 లక్షల మంది వివరాలు నమోదు పూర్తయినట్లు గ్రామ వార్డు సచివాలయ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామవార్డు సచివాలయాలు ఉండగా.. 14,803 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ఇప్పటికే ఈ కార్యక్రమం మొదలైనట్టు వివరించారు. కాగా, పూర్తి ఆన్‌లైన్ విధానంలో మొబైల్ యాప్ ద్వారా ఈ కులగణన కార్యక్రమం కొనసాగుతుండగా.. గిరిజన, మారుమూల ప్రాంతాల్లోని 515 గ్రామ సచివాలయాల పరిధిలో ఆఫ్‌లైన్ విధానంలో ఈ కులగణన ప్రక్రియను చేపడుతున్నారు. ఈ ఆఫ్‌లైన్ విధానంలో కులగణన జరుగుతున్న గ్రామ సచివాలయాల్లో అత్యధికంగా 347 అల్లూరి సీతారామరాజు జిల్లా, 72 పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో ఉన్నట్టు అధికారులు వివరించారు.

గ్రూప్–2కు 4.83 లక్షల దరఖాస్తులు

- ఈనెల 24 వరకు 'ఎడిట్' అవకాశం
- గ్రూప్–1 దరఖాస్తులకు పెరగనున్న గడువు?

సాక్షి, అమరావతి: ఏపీపీఎస్సీ ఇచ్చిన గ్రూప్–2 పోస్టులకు మొత్తం 4,83,525 దరఖాస్తులు వచ్చినట్టు సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గతనెలలో ఇచ్చిన నోటిఫికేషన్‌లో తొలుత 897 పోస్టులను ప్రకటించగా, అదనంగా మరో రెండు పోస్టులు కలిపి మొత్తం 899 పోస్టులు ఉన్నట్టు తేలింది. దరఖాస్తు గడువు ముగియడంతో తప్పులను సవరించుకునేందుకు ఈనెల 24 వరకు కమిషన్ ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది. ఈ క్రమంలో అభ్యర్థులు తప్పులు సరిదిద్దుకుని, సరిచేసుకోవచ్చు. ప్రస్తుతం ప్రకటించిన పోస్టులతో పాటు కొన్ని ప్రభుత్వ విభాగాల్లో మరిన్ని ఖాళీలు ఉన్నట్టు తేలింది. ఆ పోస్టులను సైతం ఈ నోటిఫికేషన్‌కు జత చేయనున్నారు. ఇదే జరిగితే మొత్తం గ్రూప్–2 పోస్టుల సంఖ్య 1000కి పైగా చేరే అవకాశం ఉంది. ముందే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రిలిమినరీ పరీక్షను ఫిబ్రవరి 25న నిర్వహించేందుకు కమిషన్ ఏర్పాట్లు చేస్తోంది.

గ్రూప్–1 దరఖాస్తు గడువు పెంపు!

స్టేట్ సివిల్ సర్వీసెస్‌గా పేర్కొనే గ్రూప్–1 పోస్టులకు డిసెంబర్ 8న నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకుఆన్‌లైన్ దరఖాస్తు గడువు నేటి (ఆదివారం)తో ముగియనుంది. అయితే, దరఖాస్తు గడువును మరికొన్ని రోజులు పొడిగించాలని నిరుద్యోగ అభ్యర్థుల నుంచి సర్వీస్ కమిషన్‌కు భారీగా విజ్ఞప్తులు అందుతున్నాయి. ఈ క్రమంలో దరఖాస్తు గడువును పెంచే యోచనలో కమిషన్ ఉన్నట్టు తెలిసింది.

భార్య రూ.500 ఇవ్వలేదని మనస్తాపంతో ఉరేసుకున్న భర్త

- భర్త మృతిని తట్టుకోలేక వెంటనే భార్య బలవన్మరణం
- తల్లిదండ్రుల క్షణికావేశంతో ఒంటరైన కుమారుడు
- గుడివాడలో తీవ్ర విషాదం



మృతి చెందిన రాంబాబు,కనకదుర్గ దంపతులు

గుడివాడ రూరల్: క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం సంతోషంగా సాగిపోతున్న ఓ సంసారాన్ని ఛిన్నాభిన్నం చేసింది. తల్లిదండ్రుల ఆత్మహత్యతో తనయుడు ఒంటరిగా మిగిలాడు. ఈ విషాద ఘటన కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలోని నాగవరప్పాడులో శనివారం సాయంత్రం జరిగింది. టూరిస్ట్ బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కొలుసు రాంబాబు(42), కనకదుర్గ(38) దంపతులు స్థానిక వాసవీనగర్‌లో నివసిస్తున్నారు. వారికి కుమారుడు గౌతమ్, కుమార్తె తనూజ ఉన్నారు. తనూజకు వివాహం అయింది. గౌతమ్ మెకానిక్‌గా పనిచేస్తూ స్వయం ఉపాధి పొందుతున్నాడు. శనివారం సాయంత్రం మద్యం తాగేందుకు రూ.500 ఇవ్వాలని భార్యను రాంబాబు అడిగాడు. భార్య డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో దంపతుల మధ్య స్వల్ప వివాదం జరిగింది. మనస్తాపం చెందిన రాంబాబు ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుని ఉరి వేసుకున్నాడు. ఇది చూసి దుర్గ కుమారుడికి వెంటనే ఫోన్ చేసి చెప్పింది. హుటాహుటిన ఇంటికి వచ్చి తండ్రిని గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి గౌతమ్ తరలించాడు. అప్పటికే రాంబాబు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయాన్ని తల్లికి ఫోన్ చేసి చెప్పాడు. భర్త చనిపోవడాన్ని జీర్ణించుకోలేని భార్య కనకదుర్గ వెంటనే తను కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చిన కొడుకు.. ఇంట్లో తల్లి కూడా మృతి చెంది కనిపించడంతో ఒక్కసారిగా హతాశుడయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు వన్‌టౌన్ సీఐ కె.ఇంద్ర శ్రీనివాస్, సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. కుమార్తె గోళ్ల తనూజ ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎప్పుడు సరదాగా ఉండే రాంబాబు దంపతుల ఆత్మహత్య పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తల్లిదండ్రులను ఒకేసారి కోల్పోయిన కుమారుడిని ఓదార్చడం అక్కడున్న వారి వల్ల కాలేదు.

మృత్యువులోనూ తోడుగా..

- ఉయ్యూరులో విషాద ఘటన






ఉయ్యూరు: ఆ జంట ఒక్కటై సంతోషంగా జీవించారు.. అనంత లోకాలకు ఒక్కటిగానే తరలి వెళ్లిపోయి తమ వారిని విషాదంలో నింపేశారు. కొన్ని గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు కన్నుమూసిన ఘటన కృష్ణా జిల్లా ఉయ్యూరులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఉయ్యూరు పట్టణంలోని కాటూరు రోడ్డులో నందం పాండురంగారావు (65), నందం కమల (63) నివాసం ఉంటున్నారు. కుమారుడు శ్రీకాంత్ జనరల్ స్టోర్స్ నడుపుతుండగా వారు సహాయంగా ఉంటున్నారు. శనివారం ఉదయం పాండురంగారావు గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూశారు. కుటుంబ సభ్యులు కర్మకాండలకు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో కమల కూడా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గుండెపోటుగా భావించి కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే కమల మృతి చెందారు. దీంతో ఆమె మృతదేహాన్ని ఇంటికి తరలించారు. ఒకే చోట భార్యాభర్తల మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. గంటల వ్యవధిలో భార్యాభర్తల మరణ వార్త ఉయ్యూరు వాసులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆ వార్డు కౌన్సిలర్ డాక్టర్ జంపాన పూర్ణిమ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉయ్యూరు పద్మశాలి సంఘం తీవ్ర సంతాపం తెలిపింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 21-1-2024



సోమవారం మధ్యాహ్నం 12.29 గంటలకు అభిజిత్ లగ్నంలో ప్రాణప్రతిష్ఠ



ప్రాణప్రతిష్ఠ జరగనున్న బాలరాముడి విగ్రహం

అయోధ్య భక్తజన సంద్రం

అయోధ్య..
ఆ పేరు వింటేనే ఆధ్యాత్మిక పరవశం.
అది శ్రీరాముడు జన్మించిన పుణ్యభూమి.
ఎన్నో వివాదాలు..
మరెన్నో ఆందోళనలు
అవన్నీ సమసిపోయాయి.
రాముడు పుట్టిందక్కడే అని బలంగా నమ్మే కోట్లాది భక్త హృదయాలు ఉప్పొంగేలా, భవ్యమైన దివ్యమైన మందిరంలోకి రామచంద్ర ప్రభువు వేం చేయబోతున్నాడు. ఆ దివ్యమంగళ రూపం కోసం పరితపిస్తున్న భక్తకోటి ఆర్తి తీరేలా బాలరాముడిగా రేపు తొలి దర్శనభాగ్యం కలిగించబోతున్నాడు. అయోధ్యలో దివ్యంగా రూపుదిద్దుకున్న భవ్య మందిరంలో భక్తవత్సలుడు కొలువు దీరబోతున్నాడు. కనులారా బాలరాముడిని వీక్షించే భాగ్యం భక్తులకు దక్కనుంది.



బాలరాముడిని ప్రతిష్ఠించే గర్భాలయం



1947 నుంచి పూజలందుకుంటున్న విగ్రహం

బాల రాముడి ప్రాణప్రతిష్ఠ రేపే

(అయోధ్య నుంచి 'సాక్షి' ప్రతినిధి గౌరీభట్ల నరసింహమూర్తి)

అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరం సర్వాంగసుందరంగా సిద్ధమైంది. మరికొన్ని గంటల్లో బాలరాముడు భక్తజనానికి దర్శనం ఇవ్వనున్నాడు. రేపు సోమవారం బాలరామచంద్రుడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇతర రాజకీయ ప్రముఖులు, పీఠాధిపతులు, మఠాధిపతులు, ఆధ్యాత్మిక, ఇతర రంగాల ప్రముఖులు, ప్రపంచం నలు మూలల నుంచి తరలివస్తున్న భక్తజనం సాక్షిగా ఆగమ శాస్త్ర పద్ధతుల్లో ప్రతిష్ఠించనున్నారు. రూ.1300 కోట్లతో మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా రూపుదిద్దుకుంటున్న భారీ ప్రాజెక్టు కావటంతో ఆలయాన్ని మూడు విడతల్లో పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం దిగువ అంతస్తు మాత్రమే అందుబాటులోకి రానుంది. ఇప్పటికే సిద్ధం చేసిన బాల రాముడి విగ్రహానికి రేపు ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది.

★★★

మొదటి అంతస్తులో రామదర్బార్

రావణవధ అనంతరం తిరిగి వచ్చిన సీతారాములకు అయోధ్యలో అంగరంగవైభవంగా పట్టాభిషేకం జరిగింది. ఆ తర్వాత సోదర, ఆంజనేయ సమేతంగా అద్భుత పాలనతో సుభిక్ష రామ రాజ్యం విలసిల్లిందన్నది పురాణగాథ. బాలరాముడితో దర్శనం సమాప్తమైతే.. సీతారాములను కనులారా వీక్షించాలని ఉబలాటపడే భక్తుల్లో కొంత అసంతృప్తి ఉంటుందనే ఉద్దేశంతో మొదటి అంతస్తులో 'రామదర్బార్' రూపంలో అద్భుత దర్శన భాగ్యం కలిగించే ఏర్పాటు చేస్తున్నారు. శ్రీ సీతారామచంద్రులు లక్ష్మణ, భరత, శత్రఘ్న, ఆంజనేయ విగ్రహాలు సమేతంగా భక్తులకు మొదటి అంతస్తులో దర్శనమివ్వనున్నాయి. రామదర్బార్ విగ్రహాలను రాజస్థాన్ తెల్లరాతితో సిద్ధం చేయనున్నారు. వచ్చే సంవత్సరం ఆ విగ్రహాలు దర్శనమివ్వనున్నాయి.

ఆ దివ్య మందిరంపై నిర్మించే రెండో అంతస్తులో ఎలాంటి దర్శన ఏర్పాట్లు చేయాలన్న విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. వచ్చే సంవత్సరం డిసెంబరు నాటికి మొదటి రెండు అంతస్తులను పూర్తి చేసి రామ దర్బార్ దర్శనం కలిగించనున్నారు.

★★★

బాలరాముడి రూపునకు మూడు విగ్రహాల పరిశీలన

బాలరాముడి రూపు కోసం మూడు విగ్రహాలను పరిశీలించారు. రాజస్థాన్, కర్ణాటక ప్రాంతాలకు చెందిన శిల్పులు ఆరు నెలల క్రితమే వీటిని సిద్ధం చేసి పెట్టారు. విగ్రహాల తయారీకి కర్ణాటక నుంచి మూడు కృష్ణ శిలలు, ఓంకారేశ్వర్ పూజ్య అవధూత నర్మదానంద్‌జీ మహరాజ్ ప్రత్యేకంగా రాజస్థాన్ నుంచి పంపిన తెల్లరాయిని శిల్పులకు అప్పగించారు. ఇందులో నల్లరాయిని బాల రాముడి విగ్రహానికి కేటాయించారు. తయారైన మూడు బాల రాముడి విగ్రహాల్లో మైసూరుకు చెందిన అరుణ్ యోగిరాజ్ శిల్పి రూపొందించిన విగ్రహాన్ని ఇటీవల ట్రస్టు సభ్యులు ఓటింగ్ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ విగ్రహానికే రేపు ప్రాణప్రతిష్ఠ జరుగుతుంది.

★★★

మూల విరాట్‌గా కొత్త విగ్రహం... ఉత్సవమూర్తిగా పాత విగ్రహం

దిగువ అంతస్తులో బాలరాముడు, మొదటి అంతస్తులో పట్టాభి రాముడు దర్శనం ఇవ్వడం ఒక విశేషమైతే, దిగువ అంతస్తులోనే బాలరాముడితో పాటు పురాతన విగ్రహ దర్శనభాగ్యం కూడా భక్తులకు కల్పించనున్నారు. రామజన్మభూమిలో 1947లో రాముడి విగ్రహం ఒకటి వెలుగు చూసింది. దాన్ని గుర్తించిన వెంటనే సమీపంలోనే ఉంచి పూజలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయ



ప్రాంగణంలోని తాత్కాలిక మందిరంలో ఆ విగ్రహమే పూజలందుకుంటోంది. కొత్త ఆలయంలో ప్రాణప్రతిష్ఠకు కొత్త విగ్రహాన్ని రూపొందించిన తరుణంలో, పాత విగ్రహాన్ని ఏం చేస్తారన్న ప్రశ్నలు ఉద్భవించాయి. ఇటీవలే ట్రస్టు ఆ సందేహాలను నివృత్తి చేసింది. దిగువ అంతస్తులో బాల రాముడి విగ్రహం ముందే ఆ పాత విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించనున్నారు. 30 అడుగుల దూరం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. పాత విగ్రహం చిన్నదిగా ఉన్నందున సరిగ్గా కనిపించదు. అందుకోసమే కొత్త విగ్రహాన్ని రూపొందించారు. ఇన్ని దశాబ్దాలుగా పూజలందుకుంటున్న పాత విగ్రహాన్ని కూడా గర్భాలయంలోనే ప్రతిష్ఠించాలని నిర్ణయించారు. కొత్త విగ్రహాన్ని మూల విరాట్‌గానూ, పాత విగ్రహాన్ని ఉత్సవమూర్తిగా మారుస్తున్నారు. ప్రత్యేక పూజాదికాల కోసం ఉత్సవ విగ్రహం వివిధ ప్రాంతాలకు తరలుతుందని, మూల విరాట్ గర్భాలయంలోనే స్థిరంగా ఉంటుందని ట్రస్టు స్పష్టం చేసింది.

★★★

జటాయువు కంచు విగ్రహం కూడా...

15 అడుగుల ఎత్తు, 20 అడుగుల పొడవుతో జటాయువు కంచు విగ్రహాన్ని కూడా రూపొందిస్తున్నారు. అక్కడి కుబేర్‌టీలాపై ప్రతిష్ఠించే ఈ విగ్రహం మూలమూర్తి వైపు ధ్యాన ముద్రలో చూస్తూ వినమ్రంగా ఉండేలా దీనిని ప్రఖ్యాత శిల్పి, పద్మభూషణ్‌రామ్ సుతార్ సిద్ధం చేస్తున్నారు.

★★★

దక్షిణ భారతశైలిలో గాలిగోపురం

దక్షిణాది దేవాలయాల మాదిరిగా ద్రవిడ శైలిలో ఉండే రాజగోపురాలు ప్రధానాకర్షణగా నిలవనున్నాయి. అయోధ్య రామజన్మభూమి ప్రధాన ఆలయాన్ని ఉత్తర భారతీయ నాగర శైలిలో నిర్మిస్తున్నారు. అయితే నాగరశైలిలో గాలి గోపురాలకు చోటు లేదు. కానీ రామజన్మభూమి ఆలయ ప్రవేశం వద్ద మాత్రం భారీ గాలిగోపురం నిర్మించాలని నిర్ణయించారు. ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.

★★★

భక్తజన దర్శనానికి సిద్ధమవుతున్న అయోధ్య రామయ్య

దిగువ అంతస్తులో బాలరాముడు

ఆలయం మూడు అంతస్తులుగా ఉంటుంది. ప్రతి అంతస్తు 20 అడుగుల ఎత్తుతో ఉంటుంది. భూఉపరితలం నుంచి 20 అడుగుల ఎత్తుతో ప్రదక్షిణ పథ (పరిక్రమ్) నిర్మించారు. దాని మీద ప్రధాన ఆలయం దిగువ అంతస్తు ఉంటుంది. ఈ దిగువ అంతస్తులోనే బాల రాముడి విగ్రహం ఉంటుంది. రాముడు పుట్టినట్టుగా భావిస్తున్న చోటనే ఈ ఆలయం నిర్మిస్తున్నందున అక్కడే బాలరాముడు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ట్రస్టు నిర్ణయించింది. ఐదేళ్ల వయసులో ఉన్న రాముడి రూపం 51 అంగుళాల విగ్రహంగా భక్తజనానికి దర్శనమివ్వనుంది.

ఎన్నో ప్రత్యేకతలు

రాముడి సుగుణాలు అనేకం..ప్రతిఒక్కోటి విలక్షణమే. అలాంటి రాముడు పుట్టిన చోట నిర్మిస్తున్న మందిర నిర్మాణంలోనూ ఎన్నో విశిష్టతలు ఉన్నాయి. అందుకే ఈ ఆలయాన్ని నభూతో న భవిష్యతిగా వర్ణిస్తున్నారు. ఆధునిక భారతావనిలో రాతితో నిర్మించిన అతి పెద్ద దేవాలయం కూడా ఇదే. సిమెంటు, స్టీలు, ఇతర అనుసంధాన రసాయనాలు లేకుండా పూర్తిగా రాతితోనే దీనిని నిర్మిస్తున్నారు. ఆలయం, పరిసరాలన్నీ కలుపుకొని 90 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇందులో సుప్రీంకోర్టు ఆదేశం మేరకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు సంక్రమించినది 72 ఎకరాలు. మిగతా భూమిని ప్రైవేట్‌సంస్థలు, వ్యక్తుల నుంచి ట్రస్టు కొనుగోలు చేసింది. ఇందులో 2.7 ఎకరాల్లో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రధాన దేవాలయం రూపుదిద్దుకుంటోంది.

2025 నాటికి మొత్తం ఆలయం సిద్ధం

ప్రస్తుతానికి గర్భాలయంగా ఉండే ప్రధాన ఆలయ నిర్మాణమే జరుగుతోంది. మూడంతస్తులుగా ఉండే ఈ ఆలయంతోపాటు ఆ ప్రాంగణంలో పర్‌కోట (ప్రాకారం) ఆవల మరో ఎనిమిది మందిరాలు కూడా ఉంటాయి. శ్రీరాముడి జీవితంతో అనుబంధం ఉన్న భిన్నవర్గాలకు చెందిన వారి ఆలయాలు నిర్మిస్తారు. వాల్మీకి, విశ్వామిత్రుడు, వశిష్ఠుడు, శబరి, అహల్య, గుహుడు..లాంటి వారితో కూడిన ఎనిమిది గుళ్లుంటాయి. మర్యాద పురుషోత్తముడి సామాజిక దృష్టి కోణానికి నిదర్శనంగా ఇప్పటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఈ ఆలోచన జరిగిందన్నది ట్రస్టు మాట. అయితే ప్రధాన ఆలయ ప్రాంగణాన్ని 2025 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ట్రస్టు లక్ష్యంగా పెట్టుకుంది.



అయోధ్యలో సరయూ నదికి హారతి



లేజర్ షో

ఆరంభమైన వేడుకలు

బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఈనెల 16 నుంచే మొదలయ్యాయి. హోమాలు, జపాలు, ఇతర ప్రధాన క్రతువులతోపాటు బాలరాముడి విగ్రహానికి శోభాయాత్ర నిర్వహిస్తారు. తెల్లవారుజామునే సరయూ నదిలో విగ్రహానికి స్నానం నిర్వహించి నేత్రపర్వంగా శోభాయాత్ర ద్వారా పట్టణానికి తరలిస్తారు. అక్కడ అతి పురాతన ఆలయాల సందర్శన తర్వాత గర్భాలయంలో ప్రాణప్రతిష్ఠకు తరలిస్తారు. అప్పటి వరకు విగ్రహ నేత్రాలను కప్పి ఉంచుతారు. బాలరాముడు అప్పట్లో అయోధ్యలో స్నానపానాదులు చేస్తూ సంచరించిన తరహాలో ఈ వేడుక నిర్వహించనున్నారు.



రాముడు పుట్టిన చోటనే గర్భగుడి కట్టాలని అదనంగా స్థల సేకరణ

సుప్రీంకోర్టు తీర్పుతో 72 ఎకరాలు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అధీనంలోకి వచ్చాయి. అయితే రాముడు జన్మించినట్టుగా చెబుతున్న భాగంలోనే గర్భాలయం నిర్మించాలన్నది ప్రణాళిక. కానీ రాముడు పుట్టినట్టుగా పేర్కొంటున్న ఆ భూమి ఆగ్నేయ మూలలో ఉంది. అది గర్భాలయ నిర్మాణానికి అనుకూలంగా లేదు. దీంతో దాని వెనుకవైపు కొంత భూమిని ప్రైవేట్‌వ్యక్తుల నుంచి ట్రస్టు కొనుగోలు చేసి ఆ ప్రాంగణాన్ని ప్రస్తుతం నిర్మిస్తున్న ఆలయ నమూనాకు వీలుగా సిద్ధం చేసింది.

★★★

ఆలయ పునాదుల్లో నాలుగున్నర లక్షల ఇటుకలు

రామ మందిర నిర్మాణంతో తమ చేయూత ఉండాలన్న సంకల్పంతో దేశంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు ఇటుకలు పంపారు. అలా నాలుగు లక్షల గ్రామాల నుంచి నాలుగున్నర లక్షల ఇటుకలు అయోధ్యకు చేరాయి. అయితే ఆలయాన్ని పూర్తి రాతి కట్టడంగా నిర్మిస్తున్నందున ఇటుకల వాడకం సాధ్యం కాదు. అలా అని మరోచోట ఈ ఇటుకలను వినియోగిస్తే.. భక్తులు అసంతృప్తికి లోనయ్యే అవకాశముంది. దీంతో వాటికి ప్రత్యేక స్థానం దక్కాల్సిందేని భావించిన ట్రస్టు, వాటిని ఆలయ పునాదుల్లో వినియోగించింది. ఇప్పుడు నాలుగున్నర లక్షల ఇటుకలు పునాది భాగంలో శాశ్వతంగా నిలిచిపోయాయి.



ఫొటోలు : నోముల రాజేష్‌రెడ్డి

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ ॥ ఆదివారం
21-1-2024





వాస్తుశిల్పి 'సోమ్‌పురా' సారథ్యంలో నిర్మాణ పనులు

దేవాలయ ఆర్కిటెక్ట్‌గా ప్రఖ్యాత 'సోమ్‌పురా' కుటుంబమే వ్యవహరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆ కుటుంబం వందకుపైగా ఆలయాలను రూపొందించింది. ప్రఖ్యాత సోమ్‌నాథ్ ఆలయానికి కూడా వాస్తుశిల్పిగా పనిచేసిన ఆ కుటుంబం 15 తరాలుగా ఇదే పనిలో ఉంది. అయోధ్య రామాలయం కోసం చంద్రకాంత్ సోమ్‌పురా చీఫ్ ఆర్కిటెక్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఈయన విఖ్యాత అక్షర్‌ధామ్‌ను రూపొందించారు. ఆయన ఇద్దరు కుమారులు నిఖిల్ సోమ్‌పురా, ఆశిష్ సోమ్‌పురాలు ఆర్కిటెక్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు.

- ప్రధాన ఆలయం 235 అడుగుల వెడల్పు, 350 అడుగుల పొడవు, 161 అడుగుల ఎత్తులో ఉంటుంది. దీనిని ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా చెప్పవచ్చు.
- ఆలయ నిర్మాణం ఆగమశాస్త్రం నాగర విధాన గుర్జర చాళుక్య శైలిలో రూపుదిద్దుకుంటోంది.
- ప్రధాన ఆలయం మూడు అంతస్తుల్లో ఉంటుంది. ప్రతి అంతస్తు 20 అడుగుల ఎత్తుతో ఉంటుంది. ఒక్కో అంతస్తులో నృత్య, రంగ, కుడు, కీర్తన, ప్రార్థన పేర్లతో ఐదు మండపాలుంటాయి.
- ప్రధాన ఆలయంలో 366 స్తంభాలుంటాయి. ఒక్కో దానిపై 30 వరకు శిల్పాలు, ఇతర నగిషీలు ఉంటాయి.
- స్తంభాలపై శివుడు, వినాయకుడు, దశావతారాలు, యోగినులు, సరస్వతి ఇతర దేవతా రూపాలను చిత్రీకరించారు.
- గర్భాలయం అష్టభుజి ఆకృతిలో ఉంటుంది.
- దేవాలయాన్ని లేత గులాబీరంగు ఇసుక రాయితో నిర్మించారు. ఇందుకు రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లా బన్సీపహాడ్‌పూర్ క్వారీ నుంచి 5 లక్షల ఘనపుటడుగుల లేత గులాబీ రంగు రాయి, గర్భాలయం కోసం ఇదే రాష్ట్రంలోని మక్రానా నుంచి లక్ష ఘనపుటడుగుల తెలుపురంగు చలవరాతిని తెప్పించారు.
- రామ జన్మభూమికి సంబంధించి 2019 నవంబరులో సుప్రీం కోర్టు తీర్పు రాగా, 2020 ఫిబ్రవరిలో దేవాలయ కమిటీ ఏర్పాటైంది. ఆలయానికి ప్రధాని మోదీ 2020 ఆగస్టు 5న భూమి పూజ చేశారు.
- ఆలయ పనులు మూడు షిఫ్టుల్లో రేయింబవళ్లు కొనసాగిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 3500 మంది ఈ పనుల్లో నిమగ్నమయ్యారు.
- ఎల్ అండ్ టీ నిర్మాణ సంస్థ కాగా, పనుల పర్యవేక్షణ బాధ్యత టాటా కన్సల్టింగ్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చూస్తోంది.
- శిల్పాలను తీర్చిదిద్దేందుకు ఒడిషా నుంచి ఎక్కువ మంది శిల్పులు వచ్చారు. సిమెంట్ లాంటి బైండింగ్ మెటీరియల్ వినియోగిస్తున్నారు. ఇందులో రాళ్ల జోడించటం అనేది క్లిష్టమైన ప్రక్రియ, ఈ ప్రక్రియలో విశేష అనుభవం ఉన్న రాజస్థాన్ నిపుణులకు ఆ బాధ్యత అప్పగించారు. కాపర్ క్లిప్స్ మాత్రమే వాడి రాళ్లను అనుసంధానిస్తున్నారు.
- ఒడిషా, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది సిబ్బంది పనుల్లో పాల్గొంటున్నారు.

ఈ మందిరం భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీక



''రాముడు జన్మించిన చోటే ఆయన దేవాలయం నిర్మితమవుతుందన్న విశ్వాసం పదేళ్ల క్రితం వరకు లేదు. కానీ అది సాధ్యమై ఇప్పుడు ఆ ఆదర్శ పురుషుడి దివ్య దర్శనానికి నోచుకోబోతున్నాం. అందుకే రామజన్మభూమి మందిరం నిర్మించాలన్న ఆకాంక్ష దైవ సంకల్పమని నేను నమ్ముతాను. అయోధ్యలో నిర్మిస్తున్న భవ్య మందిరం ఓ సాధారణ దేవాలయం కాదు, అది భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీక. అందరూ ఆ అద్భుతాన్ని దర్శించుకోవాలి. దేవుడి ముందు అంతా సమానులే, అందరిపట్లా ఆ రాముడిది సమభావనే. అందుకే ఈ నిర్మాణం సామాజిక సామరస్యాన్ని ప్రతిబింబిస్తుంది. దేశ నలుమూలల ఆలయ నిర్మాణ సంప్రదాయాలను ప్రతిఫలిస్తుంది. దేశంలోని ప్రతి గ్రామ చొరవ అందులో కనిపిస్తుంది. దాదాపు రూ.2 వేల కోట్లతో నిర్మిస్తున్న ఈ ఆలయ ఖర్చులో ప్రభుత్వాలది నయా పైసా లేదు. అంతా భక్తుల విరాళమే. అందుకే మన దేవుడు, మన మందిరం.''

- నృపేంద్ర మిశ్రా,
శ్రీ రామజన్మభూమి దేవాలయ నిర్మాణ కమిటీ చైర్మన్.
ప్రధానమంత్రి కార్యాలయ మాజీ ముఖ్య కార్యదర్శి

అన్నీ ఉచితమే... అందరూ సమానమే!



రామ మందిరం దేశంలోనే ప్రముఖ దేవాలయాల జాబితాలో చేరబోతోంది. ఇలాంటి చోట దర్శనం, ప్రసాదాలకు రుసుము ఉండటం సహజం. కానీ, భక్తులు సమర్పించిన రూ.వేల కోట్ల విరాళాలతో రూపుదిద్దుకుంటున్న ఈ భవ్య మందిరంలో భక్తులపై దర్శన వేళ అదనంగా రుసుము భారం మోపొద్దని ట్రస్టు నిర్ణయించింది. ఎంతమంది భక్తులు వచ్చినా ఎలాంటి రుసుమూ లేకుండా దర్శనానికి అవకాశం కల్పించబోతున్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా అందరికీ ఒకే తరహాలో దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి దర్శన అనంతరం ఎంతో భక్తిశ్రద్ధలతో స్వీకరించే ప్రసాదం కూడా ఉచితంగా అందించాలని నిర్ణయించారు.

భారీ భూకంపాలను తట్టుకునేలా...

రామమందిర ప్రత్యేకతల్లో పునాది కూడా ఒకటి. 161 అడుగుల ఎత్తుతో నిర్మితమవుతున్న దివ్యభవ్య మందిరానికి 50 అడుగుల లోతుతో పునాది నిర్మించారు. అయోధ్య పట్టణ శివారు నుంచి సరయూ నది ప్రవహిస్తోంది. అయితే 400 ఏళ్ల క్రితం సరయూ ప్రస్తుతం ఆలయం నిర్మిస్తున్న ప్రాంతానికి అతి చేరువగా ప్రవహించేది. దీంతో ఆ ప్రాంత భూగర్భం ఇసుక మేటలతో నిండి ఉంది. భారీ నిర్మాణానికి పునాది పడాలంటే ఆ ఇసుకనంతా తొలగించాలి. ఇందుకోసం ఐఐటీ, ఎన్ఐటీ నిపుణులు, రిమోట్ సెన్సింగ్ సెంటర్ పరిశోధకులు కలిసి దీనికి ప్రత్యేక పునాది నిర్మాణానికి డిజైన్ చేశారు. 50 అడుగుల లోతు నుంచి ఇసుక, మట్టిని తొలగించి వాటికి రీయింజనీర్ ఇసుక, కొన్ని రసాయనాలు, 10 శాతం ఫైన్‌సిమెంట్ కలిపి పొరలు పొరలుగా వేసి వాటిని కాంపాక్ట్‌గా మార్చి 47 పొరలుగా పైవరకు నిర్మించారు. ఆ ఇసుక, మట్టి భాగం పూర్తిగా గట్టిబడి 50 అడుగుల ఏకశిలగా మారింది. దాని మీద రెండున్నర మీటర్ల మందంతో రాఫ్ట్ నిర్మించారు. ఆ పైన ఒకటిన్నర మీటరు మందంతో గ్రానైట్ రాతిని పరిచి దాని మీద ప్రధాన నిర్మాణం జరిపారు. ఇప్పుడు భూ ఉపరితలం నుంచి ప్రధాన నిర్మాణం 20 అడుగుల ఎత్తులో మొదలవుతుంది. అక్కడకు చేరాలంటే 32 మెట్లు ఎక్కాల్సి ఉంటుంది.

వేయేళ్లు ఉండేలా...

అయోధ్య రామాలయం వేయి సంవత్సరాల వరకు పటిష్ఠంగా ఉండేలా నిర్మిస్తున్నారు. ఇది జరగాలంటే పెద్దపెద్ద భూకంపాలను కూడా తట్టుకుని నిలబడే నిర్మాణం అవసరం. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు నిర్మాణ డిజైన్‌లో పాలుపంచుకున్నారు. నేపాల్‌నుంచి అయోధ్య వరకు గతంలో సంభవించిన భూకంపాల తీవ్రతను పరిశీలించి వాటికి 50 రెట్లు పెద్ద భూకంపాలను కూడా తట్టుకునేలా డిజైన్‌చేశారు.

వరదలను తట్టుకునేలా...

అయోధ్య నగరం మీదుగా సరయూ నది ప్రవాహం గతంలో ఉండేది. ఇప్పుడు నగర శివారు గుండా ప్రవహిస్తోంది. ప్రతి వేయి సంవత్సరాల్లో నదీ ప్రవాహ గమనం మారడం సహజం. భవిష్యత్‌లో ఎప్పుడైనా ఇప్పుడు గుడి నిర్మిస్తున్న ప్రాంతం మీదుగా వరద పోటెత్తినా, పెద్దపెద్ద వరదలు సంభవించినా నిర్మాణానికి ఇబ్బంది లేకుండా ఉండేలా దాని పునాది పైన పీఠం ప్లాన్ చేశారు. ఇందుకు సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తల సిఫారసులను అనుసరించారు.

60 కిలోల బంగారంతో తాపడం

ఆలయంలోని తలుపులకు బంగారంతో తాపడం చేయించనున్నారు. అన్ని తలుపులకు కలిపి 60 కిలోల బంగారాన్ని వినియోగిస్తున్నట్టు సమాచారం. దిగువ అంతస్తు బాలరాముడి ఆలయ తలుపులకు తాపడం పనులు ప్రారంభించారు. అనంతరం తాపడం కోసం సిద్ధం చేశారు. తలుపులపై ఉన్న నగిషీల తరహాలోనే బంగారు తాపడంపై కూడా సిద్ధం చేస్తున్నారు.



పునాది డిజైన్ మార్చింది తెలుగు ఇంజనీరింగ్ నిపుణుడే..!



మందిర పునాది ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నిట్ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావు

అయోధ్య మందిరానికి ప్రస్తుతం ఏర్పాటు చేసిన పునాదికి డిజైన్ చేసింది తెలంగాణకు చెందిన ఇంజినీరింగ్ నిపుణుడే కావటం విశేషం. తొలుత ఐఐటీ మద్రాస్ నిపుణులు పునాది కోసం సిమెంటు కాంక్రీట్ పైల్స్ డిజైన్ ఇచ్చారు. ఆలయ ట్రస్టు దానికి సమ్మతించి పనులకు శ్రీకారం చుట్టింది. ఒక్కోటి మీటర్ వ్యాసం, 40 మీటర్ల లోతుతో సిమెంట్‌కాంక్రీట్‌పైల్స్‌ను పునాదిలో నిర్మించాలని నిర్ణయించారు. ఇలా 1200 పైల్స్ ఏర్పాటు చేసి దాని మీద ప్రధాన నిర్మాణం చేపట్టాలన్నది వారి ఆలోచన. కానీ, సిమెంటు కాంక్రీట్‌పైల్స్ వయసు కేవలం వందేళ్ల లోపు మాత్రమే ఉంటుందని పేర్కొంటూ, వరంగల్ నిట్ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావు ప్రధాన మంత్రి కార్యాలయానికి లేఖ రాశారు. దాని బదులు కాకతీయులు అనుసరించిన శాండ్‌బాక్స్ టెక్నాలజీని వినియోగిస్తే వెయ్యేళ్ల జీవిత కాలం ఉంటుందని రామప్ప, వేయి స్తంభాల దేవాలయాలపై నిర్వహించిన పరిశోధన పత్రాలను జత చేశారు. దీంతో ఆయనకు ట్రస్టు నుంచి పిలుపు వచ్చింది. విశ్వహిందూ పరిషత్ సంయుక్త ప్రధాన కార్యదర్శి కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో పాండురంగారావు తెలంగాణ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ప్రతినిధులతో పునాది నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఒక నిపుణుల కమిటీని నియమించారు. నిర్మాణ ప్రాంతం గుండా వందల ఏళ్ల కింద సరయూ నది ప్రవహించటంతో భూమి పొరల్లో ఇసుక మేటలు ఉన్నట్టు గుర్తించారు. దీంతో ఆ కమిటీ కూడా నాటి పునాది డిజైన్‌ను తిరస్కరించింది. తర్వాత 50 అడుగుల మేర మట్టిని తొలగించి రీయింజనీర్డ్ ఇసుక, దానికి కొన్ని రసాయనాలు, స్వల్ప మొత్తంలో ఫైన్ సిమెంట్ కలిపి పొరలు పొరలుగా వేసి కంప్రెస్ చేయాలంటూ సిఫారసు చేసింది. అలా చేస్తేనే పునాది కనీసం వెయ్యేళ్లపాటు ఉంటుందని పేర్కొంది. పాండురంగారావు సూచన మేరకే కొత్త పునాది ప్రణాళిక అమలు చేసి, వెయ్యేళ్లపాటు నిలిచే రీతిలో ఆలయ నిర్మాణాన్ని చేపట్టడం విశేషం.

25 వేల మంది సామర్థ్యంతో త్వరలో బస ఏర్పాట్లు...

ఆలయానికి చేరువలో భక్తులకు వసతి మందిరం సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతానికి దీంట్లో 25 వేల మంది వరకూ ఉండొచ్చు. ఈ గదులను ఉచితంగా అందిస్తే ఎలా ఉంటుందన్న అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటారు. లక్షమంది భక్తులకు వసతి ఉండేలా గదులు సిద్ధం చేయాలన్న ఆలోచనలో ట్రస్టు ఉంది. అయితే సొంతంగా ఏర్పాటు చేయాలా, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలా అన్న దానిపై ఆలోచన చేస్తున్నారు.

ప్రతి శ్రీరామనవమీ ప్రత్యేకమే!

- నవమి నాడు బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు
- ప్రధాని మోదీ కోరికకు తగ్గట్టుగా నిర్మాణం

అయోధ్య రామమందిరంలో ప్రతి శ్రీరామనవమి ప్రత్యేకంగా నిలవబోతోంది. ఆ రోజు సూర్యోదయ వేళ ఆలయ దిగువ అంతస్తు గర్భాలయంలోని బాల రాముడి విగ్రహ నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించనున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఆకాంక్షను ట్రస్టు ముందర ఉంచారు. ఆ మేరకు నిర్మాణం జరుగుతోంది. కిరణాలు దిగువ అంతస్తులోని గర్భాలయంలోకి ప్రసరించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా గర్భాలయం ద్వారం ఎత్తు, విగ్రహ ఎత్తును ఖరారు చేశారు. చాలా విశాలమైన దేవాలయం కావటంతో సహజసిద్ధంగా సూర్యకిరణాలు లోనికి వచ్చే వీలు ఉండదేమోనన్న ఉద్దేశంతో ప్రతిబింబ రూపంలో సూర్యకాంతి లోపలకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.



ఆ తలుపుల తయారీలో తెలుగువారు...



శరత్ బాబు చదలవాడ

ప్రధాన ఆలయానికి తలుపులు అమర్చే అవకాశం హైదరాబాద్‌కు చెందిన అనురాధా టింబర్ డిపోకు దక్కింది. డిపో నిర్వాహకుడు శరత్ బాబు చదలవాడ గతంలో యాదాద్రి మందిరానికి తలుపు చేయించారు. అయోధ్య రామ మందిరానికి తలుపుల నమూనా కావాలంటూ ట్రస్టు సభ్యుల నుంచి పిలుపు రావటంతో ఆయన టేకుతో దాన్ని సిద్ధం చేయించారు. ఆ పనితనానికి సంతృప్తి చెందిన కమిటీ ఆయనతో చర్చించి తలుపులు సిద్ధం చేసే బాధ్యత అప్పగించింది. మహారాష్ట్రలోని బల్లార్షా నుంచి తెప్పించిన మేలిమి రకం టేకు చెక్కతో తలుపులు రూపొందిస్తున్నారు. అయోధ్యలోని కరసేవక్ పురంలోని కార్యశాలలో ఈ తలుపులను నిపుణులు సిద్ధం చేస్తున్నారు. అక్కడి ఇన్‌చార్జ్ ఆర్యన్‌మిశ్రా ఆధ్వర్యంలో తమిళనాడుకు చెందిన నిపుణులు వాటిని రూపొందిస్తున్నారు. మొత్తం 44 తలుపులకుగాను ప్రస్తుతానికి 18 సిద్ధమయ్యాయి. వీటిని దిగువ అంతస్తులో వినియోగిస్తారు. బాలరాముడు ఉండే గర్భాలయానికి సంబంధించి రెండు జతలు పూర్తి చేసి ఆలయానికి చేర్చారు. 9 అడుగుల ఎత్తు, 12 అడుగుల వెడల్పుతో ఇవి రూపొందాయి. నెమలి పురి విప్పుకున్నట్టు వీటిపై నగిషీలద్దారు. ఇక అంతస్తులోని ఇతర ప్రాంతాల్లో వాడే తలుపులకు ఏనుగు అర్చిస్తున్నట్టుగా.. పద్మాలు విచ్చుకున్నట్టుగా... ఇలా పలు చెక్కడాలతో అద్భుతంగా రూపొందించారు. వెయ్యేళ్లపాటు వర్ధిల్లే దేవాలయానికి తలుపులు సిద్ధం చేసే అవకాశం రావటాన్ని అదృష్టంగా భావిస్తున్నట్టు చదలవాడ శరత్‌బాబు 'సాక్షి'తో చెప్పారు.




అయోధ్య సర్వం రామమయం... హైవేపై రాముడి రూపం ...

అయోధ్య రాముడి విరాళాలు రూ.3500 కోట్ల పైమాటే...

ఆలయ నిర్మాణానికి అటు కేంద్రం నుంచి ఇటు రాష్ట్రప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోవటం లేదని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఇప్పటికే ప్రకటించింది. పూర్తిగా భక్తులు సమర్పించిన విరాళాలతోనే పనులు చేస్తున్నట్టు వెల్లడించింది. ఇప్పటి వరకు ఆలయానికి ప్రపంచవ్యాప్తంగా రామభక్తుల నుంచి రూ.3500 కోట్లకు పైగానే విరాళాలు అందినట్టు సమాచారం. వాటి ద్వారా వస్తున్న వడ్డీ మొత్తంతోనే ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని చెబుతున్నారు. భక్తులు ఇప్పటికీ విరాళాలు సమర్పిస్తూనే ఉన్నారు. అయోధ్య ఆలయ సమీపంలో ఉన్న కౌంటర్లు, తాత్కాలిక మందిరం వద్ద ఉన్న కౌంటర్లతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ ద్వారా భక్తులు విరాళాలు సమర్పిస్తూనే ఉన్నారు. ప్రతినెలా రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల వరకు అవి సమకూరుతున్నట్టు సమాచారం.

అప్పట్లో రోజుకు 2 వేల మంది.. ఇప్పుడు 50 వేల మంది.. రేపు లక్ష?



అయోధ్య రామమందిర నిర్మాణం పూర్తి కాకముందే భక్తుల తాకిడి పెరిగింది. ఇక్కడ ఆలయ నిర్మాణం ప్రారంభం కాకమునుపు రోజుకు సగటున 1500 నుంచి 2000 మంది వరకు వచ్చేవారు. ఆలయ పనులు మొదలయ్యాక ఆ సంఖ్య ఒక్కసారిగా పది వేలకు పెరిగింది. ఇప్పుడు నిత్యం 40 వేల నుంచి 50 వేల మంది భక్తులు అయోధ్యకు వస్తున్నారు. జనవరి 22 ప్రాణ ప్రతిష్ఠ తర్వాత ఆ సంఖ్య లక్షకు చేరువవుతుందని అంచనా వేస్తున్నారు.



మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని
మన మెరిగిన యెడల మన మాయనను వేడుకొనినవి
మనకు కలిగిన వని యెరుగుదుము.

– క్రైస్తవ ధర్మం

దగుల్బాజీ పాత్రికేయం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



కాటికి కాళ్లు చాపిన వయసులో ఉన్నవారిని విమర్శించడానికి మనసొప్పదు. వారు తప్పు చేసినా సరే. కానీ ఇదేంది జీ? మిమ్మల్ని నోటికొచ్చినట్టు తిట్టాలనిపిస్తున్నది? మీరు సింపతీ కోసం లీక్ చేసిన పడక సీన్ ఫోటోలను చూసి ఉన్నప్పటికీ... మిమ్మల్ని తిట్టకుండా ఉండటం సాధ్యం కావడం లేదు. ఇది ఒక్కడి తహతహ కాదు. లక్షలాదిమంది మానసిక స్థితి. ఉన్మత్త ప్రేలాపనలతో మీరు అచ్చొత్తి ఫ్రీగా పంచుతున్న మీ అశుద్ధ పత్రికను చదివిన పాఠకులు అస్వస్థతకు గురవుతున్నారు. మీ కడుపు నొప్పితో, మీ కక్కుడు పారుడు రోగంతో జనసమూహంలో జుగుప్సాకర వాతావరణాన్ని తయారు చేస్తున్నారు జీ. మంచిది కాదు జీ. మీరు ఏ ప్రయోజనాన్ని ఆశించి ఈ కుతంత్రాన్ని పన్నుతున్నారో ఆ ప్రయోజనం నెరవేరేది కాదని మీకు తెలియదా? అయినా... ఏమో గుర్రం ఎగరకపోతుందా అనే దింపుడు కళ్లం ఆశతో ఇంత దిగజారుడుతనం వాంఛనీయం కాదు జీ!

మీ పేరు చివర జీ అక్షరం వింతగా ఉన్నది జీ. అది పెట్టుడు పేరో, దత్త పేరో తెలియదు గానీ అందులో తెలుగుదనం, తెలుగు సంప్రదాయం లేదు జీ. 'తెలుగు భాష కోసం పుట్టిన ఏకవీర నేనే'నని తమరు వీరతాళ్లు వేయించుకుంటారు కదా! ఈ మరాఠీ సంప్రదాయ పేరు అందుకు నప్పలేదు జీ. ఇంగ్లిషు పదాలకు మీ విషపత్రికలో చేసే తెలుగు అనువాదాల్లాగే ఉన్నది. 'పిల్లి కాదు మార్జాలం' అన్నట్టుగా 'కుప్పుస్వామి అయ్యర్ మేడ్ డిఫికల్ట్' అన్నట్టుగా మీ పత్రిక అనువాదాలుంటాయి. ఇదీ అలాగే ఉన్నది. దగుల్బాజీ అనే మాట పారశీక సంప్రదాయం నుంచి వచ్చిందేమో కానీ శతాబ్దాల కిందనే తెలుగులో కలిసిపోయింది. కనుక చివర్లో జీ ఉన్నప్పటికీ అది తెలుగు మాటగానే రూపాంతరం చెందింది. ఆ మాటను జనసామాన్యం యథేచ్ఛగా వాడేస్తున్నప్పటికీ దాని అసలు అర్థం మోసగాడు అనే! ఈ పేరేదో బాగా అతికినట్టున్నది. చూస్తారా?

మీరు మోసగాళ్లే కదా జీ. అలా అని పలు సందర్భాల్లో కోర్టులు కూడా అభిప్రాయపడ్డాయిగదా జీ! ఎన్టీ రామారావు కూడా అదే అభిప్రాయాన్ని బహిరంగంగా ప్రకటించినట్టున్నారు కదా! జీజే రెడ్డి సహకారంతో మీరు వ్యాపారంలో వేసిన తొలి అడుగుల్లో మోసం లేదా? యాభయ్యేళ్ల కింద మీరు విశాఖపట్నంలో 'ఈనాడు' ప్రారంభించినప్పుడు మిమ్మల్ని నమ్మి భూమి లీజుకిచ్చిన ఆదిత్య వర్మకు మీరు చేసిందేమిటి? మోసమే కదా! అది రుజువైంది కదా! దాన్ని దగుల్బాజీ వ్యవహారం అంటారా అనరా? పైగా వర్మ భూమిని కొంతభాగం రోడ్డు విస్తరణకు అప్పగించి బదులుగా ప్రభుత్వం ఇచ్చిన భూమిని తమరు కైంకర్యం చేయలేదా జీ! దీన్నేమంటారు? ఈ వ్యవహారంలో మీ మీద ఫోర్జరీ కేసు పెట్టాలని న్యాయస్థానం ఆదేశించలేదా? ఫోర్జరీ కూడా మోసమే కదా!

సీలింగ్ చట్టాన్ని ఉల్లంఘించి ఫిలిం సిటీలో వేలాది ఎకరాల భూమిని మీరు పోగేశారని రెవెన్యూ అధికారులు నిర్ధారించలేదా? అది మోసం కాదా? ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం ఇచ్చిన భూమిని కూడా భోంచేశారు కదా! చిట్‌ఫండ్ పేరుతో ఫిలింసిటీలో ఉన్న 137 ఎకరాల భూమి చట్టప్రకారం చందాదారులకు దక్కాలి కదా? మీరెందుకు చంకలో పెట్టుకున్నారు? మార్గదర్శి ఫైనాన్షియర్స్ వ్యవహారంలో మీరు వసూలు చేసిన 2600 కోట్ల డిపాజిట్లు మోసపూరితమైనవిగా రిజర్వ్ బ్యాంక్, సుప్రీంకోర్టులు నిర్ధారించాయా, లేదా? చిట్‌ఫండ్స్ పేరుతో మీరు మోసగించారని చందాదారులు ఫిర్యాదులు చేశారా, లేదా? సీఐడీ కేసు నడుస్తున్నదా, లేదా? ఇంకా చెప్పాలా? అబ్బబ్బ... తనువంతా ఇన్ని మచ్చలేంది స్వామీ? పైగా వేరొకరిపై నిత్యం అభాండాలా? నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అనుకుంటున్నారా?

ఎన్టీ రామారావు ఏమన్నారు? మీ పత్రిక ఓ చెత్త కాగితాల కట్ట. మీరు గోబెల్స్‌ను మించిన దుష్ప్రచారకులు. తిమ్మిని

తప్పుడు ప్రచారాలతో జగన్ ప్రభుత్వం మీద ప్రజల్లో అపోహలు సృష్టించడానికి గురు పత్రిక నాయకత్వంలోని యెల్లో మీడియా చేయని ప్రయత్నం లేదు. అయినా ఫలితం కనిపించడం లేదు. నిరాశా నిస్పృహలతో ఆ మీడియా హద్దుల్ని దాటేస్తున్నది. మర్యాదలను అతిక్రమిస్తున్నది. సంప్రదాయాలను చాపచుట్టేసింది. కనీస ప్రమాణాలను కూడా అటకెక్కించింది. మానసిక వైకల్యానికి గురైన గ్రామ సింహాల్లా యెల్లో మీడియా నర్తిస్తున్నది. వారి ఖర్మ కొద్దీ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఘట్టం ఇప్పుడే వచ్చింది. పీఠంతో కలిపి 206 అడుగుల ఎత్తున్న కాంస్య విగ్రహం. ప్రపంచంలో అంబేడ్కర్ విగ్రహాలన్నిటిలోకీ పెద్దది. విజయవాడ నడిబొడ్డున ఖరీదైన ప్రాంతమైన బందర్ రోడ్డుపై పద్దెనిమిదిన్నర ఎకరాల స్వరాజ్ మైదాన్ ఆయన స్మృతి వనానికి వేదికైంది. పెత్తందారీ వర్గానికి ఇది మరో కంటగింపు కారణం. ప్రాంతీయ పెత్తందారీ వర్గానికీ, ఆ వర్గం వైభవానికీ గుర్తు బందర్ రోడ్డు. ఈ రోడ్డులో ప్రభుత్వ కార్యాలయాలు పోనూ మిగిలిన ఖరీదైన భవనాల్లో ముప్పాతిక శాతానికి పైగా ఒకే వర్గ పెత్తందారీ కుటుంబాల వారివే. విజయవాడ నగరంలో ఏం జరగాలన్నా బందర్ రోడ్డు బాద్షాలు ఎస్ అంటే ఎస్! నో అంటే నో!! రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం బందర్ రోడ్డు మీదుగా ఒక మెట్రోలైన్‌ను కేంద్రం కేటాయించింది. మనవాళ్ల భవనాలు చాలా కూలగొట్టవలసి వస్తుంది కనుక నాటి చంద్రబాబు ప్రభుత్వం అడ్డుపుల్ల వేసింది.

బమ్మిని చేయడమే మీ నైజం. చివరికి మీరు చరిత్ర పెంట కుప్పలోనే మిగిలిపోతారు. అవే మాటలు కదా ఆయనో ఇంటర్వ్యూలో చెప్పింది. ఆ ఘడియలు తరుముకొచ్చినట్టున్నాయి కదూ! అనారోగ్యంతో మంచం మీద ఉంటే మా నాన్న కాగితాల మీద సంతకాలు తీసుకున్నారనీ, నానా మాటలు అన్నారనీ స్వయంగా మీ కుమారుడే చెప్పిన విషయం మర్చిపోయారా? మీ విశ్వసనీయతకు ఇంతకంటే గొప్ప సర్టిఫికెట్ ఇంకేముంటుంది? ఇంతటి ఘనత వహించిన తమరు చిత్తం వచ్చినట్టు కాకమ్మ కథలు చెబితే జనం నమ్ముతారా?

ఈ కాకమ్మ కథలనూ, కనికట్టు రాతలనూ ఎవరూ ఊహించలేని అధమాధమ స్థాయికి తీసుకెళ్లారేమిటి జీ? పత్రికా ప్రమాణాల పాతాళం డైవింగ్‌లో మీ రికార్డులను మీరే బద్దలు కొట్టారు. హుర్రే! ఈ ఫీట్ ఇంకెవడి వల్లా కాదు. ఈ వయసులో అదేదో బూస్టర్ గోళీ వేసుకున్నట్టు ఇంత ఉన్మత్త ఆవేశమేమిటో? కారణముందిలే! అసలే జగన్‌మోహన్‌రెడ్డి అంటే అస్సలు పడదు. ఆయన పేద వర్గాల రాజకీయ ప్రతినిధి. తమరు పెత్తందారీ వర్గాల కులగురువుగా నేమ్ ప్లేట్‌ను వాకిట్లో తగిలించుకున్నవారు. అయిదేళ్లుగా మీ వర్గం ఆటలు సాగడం లేదు. మీ కాకమ్మ కథలు పండటం లేదు. పేదలకు చదువు చెబుతున్న సర్కారు బళ్లు ఆధునికతను సంతరించుకున్నాయి. మీ పెత్తందారీ వర్గ పిల్లలతో సమానంగా పేద పిల్లలు ఇంగ్లిషు మీడియంలో చదువుకోగలుగుతున్నారు. నాణ్యమైన వైద్యం పేదల ఇంటి ముంగిట్లోకి వచ్చింది. కార్పొరేట్ వ్యాపారులకు సెగ తగిలింది. చిన్న రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం మొదలైంది, లాభాల బాట వైపు కూడా పయనం ప్రారంభమైందని దేశదేశాల నుంచి ప్రతినిధి బృందాలు వచ్చి చూస్తున్నాయి. ప్రభుత్వ చేయూతతో సామాన్య మహిళలు సైతం సంపద సృష్టిలో పాల్గొంటున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. రిటెయిల్ వ్యాపారం అనూహ్య లాభాలనార్జిస్తున్నది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటు దేశంలోనే అగ్రస్థానంలో పెరుగుతున్నది. కరోనా కాటేసిన కాలం పోగా మిగిలిన స్వల్పకాలంలోనే ఈ అభివృద్ధి సాధ్యమైంది. పెత్తందార్లు పంచుకు తినవలసిన సొమ్ము ప్రజల చేతుల్లో వృద్ధి పొందుతున్నది. జగన్‌మోహన్‌రెడ్డి మీద పెత్తందారీ వర్గానికి కంటగింపు కలగడానికి ఈ కారణాలు చాలవా?

తప్పుడు ప్రచారాలతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మీద ప్రజల్లో అపోహలు సృష్టించడానికి గురు పత్రిక నాయకత్వంలోని యెల్లో మీడియా చేయని ప్రయత్నం లేదు. అయినా ఫలితం కనిపించడం లేదు. నిరాశా నిస్పృహలతో ఆ మీడియా హద్దుల్ని దాటేస్తున్నది. మర్యాదలను అతిక్రమిస్తున్నది. సంప్రదాయాలను చాపచుట్టేసింది. కనీస ప్రమాణాలను కూడా అటకెక్కించింది. గజ్జి సోకిన గ్రామ సింహాల్లా యెల్లో మీడియా వర్తిస్తున్నది. వారి ఖర్మ కొద్దీ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఘట్టం ఇప్పుడే వచ్చింది. పీఠంతో కలిపి 206 అడుగుల ఎత్తున్న కాంస్య విగ్రహం. ప్రపంచంలో అంబేడ్కర్ విగ్రహాలన్నిటిలోకీ పెద్దది. విజయవాడ నడిబొడ్డున ఖరీదైన ప్రాంతమైన బందర్ రోడ్డుపై పద్దెనిమిదిన్నర ఎకరాల స్వరాజ్ మైదాన్ ఆయన స్మృతివనానికి వేదికైంది. పెత్తందారీ వర్గానికి ఇది మరో కంటగింపు కారణం. ప్రాంతీయ పెత్తందారీ వర్గానికీ, ఆ వర్గం వైభవానికీ గుర్తు బందర్ రోడ్డు. ఈ రోడ్డులో ప్రభుత్వ కార్యాలయాలు పోనూ మిగిలిన ఖరీదైన భవనాల్లో ముప్పాతిక శాతానికి పైగా ఒకే వర్గ పెత్తందారీ కుటుంబాల వారివే. విజయవాడ నగరంలో ఏం జరగాలన్నా బందర్ రోడ్డు బాద్షాలు ఎస్ అంటే ఎస్! నో అంటే నో!! రాష్ట్ర విభజన తర్వాత బందర్ రోడ్డు మీదుగా ఒక మెట్రోలైన్‌ను కేంద్రం కేటాయించింది. మనవాళ్ల భవనాలు చాలా కూల గొట్టవలసి వస్తుంది కనుక నాటి చంద్రబాబు ప్రభుత్వం అడ్డుపుల్ల వేసింది. చంద్రబాబు పార్టీకి అభివృద్ధి అంటే పెత్తందారీ వర్గం అభివృద్ధి మాత్రమే! వారికి నష్టం కలిగించే అభివృద్ధిని అస్సలు సహించరు.

మెట్రోలైన్‌నే కాదు రోడ్డు విస్తరణను సైతం ఈ వర్గాలు అడ్డుకున్నాయి. ఇదే రోడ్డు మీద లీజుకు తీసుకున్న స్థలంలో తిష్ఠ వేసిన 'ఈనాడు' జీ రోడ్డు విస్తరణకు ససేమిరా అన్నారు. మూడు దశాబ్దాలపాటు భూ యజమానిని ముప్పుతిప్పలు పెట్టి రెండు దశాబ్దాల పాటు రోడ్డు విస్తరణను అడ్డుకొని, గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇరవై రోజుల కింద తట్టాబుట్టా సర్దుకొని, అన్ని గేట్లూ మూసుకొని తరలిపోవలసి వచ్చింది. చెన్నయ్‌లోని 'ది హిందూ' కార్యాలయాన్ని 'మౌంట్ రోడ్ మహావిష్ణు' అనేవారట. అదేవిధంగా తన కార్యాలయాన్ని కూడా బందర్ రోడ్డు బాద్షాగానో, జాంగ్రీగానో పిలిపించుకోవాలని ఆయన ఆశించాడట! కానీ కథ అడ్డం తిరిగింది. వందేళ్ల కిందట ఒకసారి స్వరాజ్ మైదాన్‌లో భాగ్యరెడ్డి వర్మ ఆధ్వర్యంలో దళిత సంఘాల సభ జరిగిందట! అప్పుడు స్థానిక పెత్తందార్లు కొండ మీద ఉన్న అమ్మవారి ఆలయం తలుపులు మూయించారట. దళితులు ఆలయానికి రాకూడదన్న దుష్ట తలంపుతో! ఆ పెత్తందార్ల ఆటలు ఏదో రూపంలో సాగుతూ వచ్చాయి. ఇప్పటిదాకా ఒక లెక్క. ఇప్పుడొక లెక్క! ఇప్పుడు బెజవాడంటే కొండ మీద అమ్మవారు, కొండ కింద అంబేడ్కర్! జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత స్క్రీన్‌ప్లే మారింది. పెత్తందార్లు, వారి మీడియా కడుపు మంట ద్విగుణం, త్రిగుణం కావడానికి ఈ పరిణామాలన్నీ కారణం. ఆ కడుపు మంట ఫలితమే విగ్రహావిష్కరణ రోజున యెల్లో పత్రికల నిండా పరుచుకున్న అశుద్ధం.

ఆ పద్దెనిమిది ఎకరాల్లో ఓ పెద్ద మాల్ కట్టించి తన వాళ్లందరూ వ్యాపారాలు చేసుకునేలా చూడాలని అప్పట్లో చంద్రబాబు ప్లాన్ చేశాడట! మిగిలి ఉన్న కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఎక్కడికన్నా తరలిస్తే బందరు రోడ్డు మీద ఇక తమదే గుత్తాధిపత్యం. కలలు చెదిరిపోయి ఇప్పుడు అంబేడ్కర్ వచ్చి చేరాడు. అదే బందరు రోడ్డు మీద ముప్పయ్యేళ్ల క్రితం తమ పెత్తనాన్ని ధిక్కరించిన వంగవీటి రంగాను అడ్డు తొలగించుకోగలిగారు. ఇప్పుడెట్లా? మింగలేక కక్కలేక చస్తున్నారు. అంబేడ్కర్‌పై ప్రేమ లేకున్నా అది బయటకు ప్రకటించలేరు. దళితులపై భూస్వాముల దాడులు, దౌర్జన్యాలకు 'ఈనాడు'లో మొదటి నుంచి ప్రాధాన్యత లభించేది కాదు. కారంచేడులో దళితుల నెత్తురు ఏరై పారినప్పుడు కూడా ఆ పత్రికలో ఓ చిన్న క్రైమ్ వార్తగానే వచ్చింది. అటువంటి 'ఈనాడు' అంబేడ్కర్ ఆశయాల పట్ల గౌరవాన్ని నటిస్తూ ఒక దిక్కుమాలిన వార్తను అచ్చేసింది.

'అంబేడ్కర్ విగ్రహాన్ని తాకే అర్హత మీకెక్కడిది జగన్' అంటూ జీ పత్రిక ఒక ఫుల్‌పేజీని కేటాయించింది. అంబేడ్కర్‌కు ముడిపెడుతూ తలాతోకా లేని ఓ పది పాయింట్ల సొల్లు కార్చారు. ఈ చచ్చు పాయింట్లకు గ్రామసీమల్లోని ఏ సాధారణ పౌరుడైనా గట్టిగా సమాధానం చెప్పగలడు. అంత పారదర్శకంగా జగన్ ప్రభుత్వం తన విధానాలను అమలు చేస్తున్నది. మద్యనిషేధాన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం మద్యాన్ని పారిస్తున్నదట! దశలవారీ మద్య నియంత్రణకు వైసీపీ హామీ ఇచ్చిన మాట నిజం. ఆ హామీకి కట్టుబడి 43 వేల బెల్ట్‌షాపులను తొలగించారు. మద్యం ప్రైవేటు వ్యాపారాన్ని రద్దు చేసి నియంత్రణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేతిలోకి తీసుకున్నది. 4,380 నుంచి 2,934 వరకు షాపుల సంఖ్యను తగ్గించారు. రాత్రి తొమ్మిది గంటల వరకే అమ్మకాలకు అనుమతినిచ్చారు. ఇదంతా కళ్ల ముందు కనిపిస్తున్న వాస్తవం.

సహజ వనరులను వీలైనంత ఎక్కువ ప్రయోజనం కలిగేలా వినియోగించుకోవాలని అంబేడ్కర్ చెప్పారు. జగన్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నదని 'ఈనాడు' భాష్యం. ఇసుక మీద ప్రభుత్వానికి ఎవరి హయాంలో ఆదాయం వచ్చింది? గ్రానైట్, సున్నపు రాయి, మాంగనీస్, రోడ్ మెటల్... ఇలా మైనింగ్ కారక్రమాలన్నింటిలో ఏ ప్రభుత్వం హయాంలో ఎక్కువ ఆదాయం వచ్చింది? ఈ లెక్క

ఇప్పటిదాకా ఒక లెక్క. ఇప్పుడొక లెక్క! ఇప్పుడు బెజవాడంటే కొండ మీద అమ్మవారు. కొండ కింద అంబేడ్కర్! జగన్ వచ్చిన తర్వాత స్క్రీన్‌ప్లే మారింది. పెత్తందార్లు, వారి మీడియా కడుపు మంట ద్విగుణం, త్రిగుణం కావడానికి ఈ పరిణామాలన్నీ కారణం. ఆ కడుపు మంట ఫలితమే విగ్రహావిష్కరణ రోజున యెల్లో పత్రికల నిండా పరుచుకున్న అశుద్ధం.

ఆ 18 ఎకరాల్లో ఓ పెద్ద మాల్ కట్టించి తన వాళ్లందరూ వ్యాపారాలు చేసుకునేలా చూడాలని అప్పట్లో చంద్రబాబు ప్లాన్ చేశాడట! మిగిలి ఉన్న కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఎక్కడికన్నా తరలిస్తే బందరు రోడ్డు మీద ఇక తమదే గుత్తాధిపత్యం. కలలు చెదిరిపోయి ఇప్పుడు అంబేడ్కర్ వచ్చి చేరాడు. అదే బందరు రోడ్డు మీద ముప్పయ్యేళ్ల క్రితం తమ పెత్తనాన్ని ధిక్కరించిన వంగవీటి రంగాను అడ్డు తొలగించుకోగలిగారు. ఇప్పుడెట్లా? మింగలేక కక్కలేక చస్తున్నారు. అంబేడ్కర్‌పై ప్రేమ లేకున్నా అది బయటకు ప్రకటించలేరు. దళితులపై భూస్వాముల దాడులు, దౌర్జన్యాలకు 'ఈనాడు'లో మొదటి నుంచి ప్రాధాన్యత లభించేది కాదు. కారంచేడులో దళితుల నెత్తురు ఏరై పారినప్పుడు కూడా ఆ పత్రికలో ఓ చిన్న క్రైమ్ వార్తగానే వచ్చింది. అటువంటి 'ఈనాడు' అంబేడ్కర్ ఆశయాల పట్ల గౌరవాన్ని నటిస్తూ ఒక దిక్కుమాలిన వార్తను అచ్చేసింది.

లేవీ చెప్పకుండా బట్టకాల్చి మీద వేసే బద్మాష్‌గిరీకి 'ఈనాడు' పాల్పడింది. ఆదాయాలకు మూలమైన పరిశ్రమలను ధ్వంసం చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరగవని అంబేడ్కర్ చెప్పారు. కానీ జగన్ ప్రభుత్వానికి భారీ పరిశ్రమలను తీసుకు రావడం సాధ్యం కాలేదట. పైపెచ్చు కొన్ని పరిశ్రమలు పారిపోయాయట. రాష్ట్రంలో తమ కార్యక్రమాలను విస్తరించబోతున్నట్టు అమరరాజా గ్రూప్ అధికారికంగా ప్రకటిస్తే ఆ సంస్థ పారిపోయిందంటూ 'ఈనాడు' గీకి పారేసింది. జగన్ హయాంలో విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఒక్క పరిశ్రమల శాఖ ద్వారానే 99 ఒప్పందాలు జరిగితే ఇప్పటికే 78 యూనిట్లు పని ప్రారంభించాయి. ఇంకో 21 ఒప్పందాలకు సంబంధించి పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మొత్తం ఒప్పందాలు 386. వీటిద్వారా ఆరు లక్షల మందికి పైగా ఉపాధి లభిస్తుందని అంచనా. చంద్రబాబు హయాంలో కూడా ఇటువంటి మీట్ జరిగింది. పార్టీ కార్యకర్తలకు కోట్లు వేసి నకిలీ ఒప్పందాలు చేసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. అప్పటికీ ఇప్పటికీ ఏమైనా పోలిక ఉన్నదా?

ఇంగ్లిష్ మీడియంలో చదువొద్దని అంబేడ్కర్ చెప్పారట. జగన్ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదట! పేద వర్గాల ఇంగ్లిష్ చదువుల మీద పెత్తందార్లు ఎంత ద్వేషం పెంచుకున్నారో ఈ అభూత కల్పనను చూస్తేనే అర్థమవుతుంది. ఇంగ్లిష్ మీడియంపై ఏ అంబేడ్కరిస్టుతోనైనా ఓ గంటసేపు మాట్లాడి ఉంటే ఎంతోకొంత జ్ఞానోదయమై ఉండేది. ప్రతిపక్షాలు, పత్రికలు ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి అని అంబేడ్కర్ చెబితే జగన్ ప్రభుత్వం వారిని రాచిరంపాన పెడుతున్నదట. అధికారంలో ఉన్న వారిని పచ్చి బూతులు తిట్టినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా, అసత్య ప్రచారాలకు తెగబడినా సరే కేసులు పెట్టొద్దని అంబేడ్కర్ ఎక్కడ చెప్పాడో మాత్రం ఆ పత్రిక చూపెట్టలేకపోయింది.

ఇటువంటి తలాతోకా లేని పాయింట్లతో కార్యక్రమాన్ని అభాసుపాలు చేయాలని ప్రయత్నించిన యెల్లో మీడియా గుండెలు గుభేల్ మనేలా, కళ్లలో గుంటూరు కారం మండేలా లక్షలాదిమంది పేద వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ జైత్రయాత్ర ఏప్రిల్‌లో ఎన్నికలు ముగిసేవరకే కాదు, ఆ తర్వాత కూడా కొనసాగనున్నది. 'తెలుగుదేశం' రాజకీయ కూటమి పెద్దలూ, యెల్లో మీడియా గద్దలూ అందరూ హైదరాబాద్‌లోనే ఉంటారు. ఎందుకైనా మంచిది. కౌంటింగ్ రోజున వారందరి ఇళ్ల ముందు అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచడం తెలంగాణ ప్రభుత్వం బాధ్యత. కడుపు మంట అదుపు తప్పితే ఏమౌతుందో ఏమో!

vardhelli1959@gmail.com

సత్యం... శాశ్వతం... మూడక్షరాల లెనిన్!

సందర్భం



డి. పాపారావు

'వ్లాదిమిర్ ఇల్యిచ్ ఉల్యనోవ్... లెనిన్... పోరాటమే జీవితం అయినవాడు... తుది శ్వాస విడిచాడు'– ఈ మాటలు 1924 జనవరి 21వ తేదీన, నేటికి సరిగ్గా 100 ఏళ్ల క్రితం నాటి లెనిన్ మరణం గురించి ఆయన జీవిత చరిత్ర రచయిత రాబర్ట్ సర్వీస్ పుస్తకంలోనివి. అలాగే అదే రచయిత మరో సందర్భంలో పేర్కొన్నట్లుగా '20వ శతాబ్ద రాజకీయ నేతలలో, అధికార స్థానాన్ని ఈషణ్మాత్రం కూడా తన సొంతం కోసం వాడుకోనివాడు' వ్లాదిమిర్ లెనిన్. మరణం నాటికి లెనిన్ వయస్సు కేవలం 53 సంవత్సరాలు.

1870 ఏప్రిల్ 22వ తేదీన రష్యాలోని సింబిర్స్క్ పట్టణంలో ఉన్నత విద్యా వంతులైన దంపతులకు మూడవ బిడ్డగా వ్లాదిమిర్ ఇల్యిచ్ ఉల్యనోవ్ జన్మించాడు. ఉద్యమ ప్రస్థానంలో 1901లో లెనిన్ అనే మారు పేరును ఆయన ఎంచుకున్నాడు. నల్లేరు మీద నడక వంటి లెనిన్ కుటుంబం జీవితంలో మొదటి దెబ్బ ఆయన పదిహేనవ ఏట తండ్రి మరణంతో తగిలింది. ఆ తర్వాత లెనిన్ పదిహేడవ ఏట తనకు రోల్ మోడల్‌గా భావించిన తన అన్న... జార్ చక్రవర్తిని హత్యచేసేందుకు ప్రయత్నించి విఫలమై ఉరికంబం ఎక్కాడు. ఈ తరుణంలోనే ఆయన మార్క్సిజం అధ్యయనం దిశగా అడుగులు వేశారు. న్యాయశాస్త్రం అభ్యసించి 1892–93 కాలంలో న్యాయవాదిగా ప్రధానంగా రైతాంగం, చేతి వృత్తుల వారి కేసులను ఆయన వాదించాడు.

1893 ఆగస్టులో ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరాన్ని చేరి, అక్కడ మార్క్సిస్ట్ అధ్యయన బృందాలలో చురుకైన పాత్ర పోషించనారంభించారు. ఆ సమయంలోనే కార్మికులకు కార్ల్ మార్క్స్ రచించిన 'పెట్టుబడి' గ్రంథంపై ఆయన అధ్యయన తరగతు లను నిర్వహించారు. ఈ మార్క్సిస్ట్ విప్లవ భావాల ప్రచార క్రమంలోనే ఆయనతో పాటు కొందరు నాయకులు కూడా 1895 డిసెంబర్‌లో అరెస్ట్ అయ్యారు. 15 నెలల జైలు జీవితం అనంతరం, లెనిన్‌ను 3 సంవత్సరాల సైబీరియా ప్రవాసానికి నాటి జార్ ప్రభుత్వం పంపింది. అక్కడే ఆయనతో జత కలిసిన కృపస్కయాను ఆయన వివాహం చేసుకున్నారు. కృపస్కయా ఆయనకు జీవితకాల సహచరి, కామ్రేడ్, కార్య దర్శిగా గొప్ప పాత్ర పోషించారు. సైబీరియా ప్రవాసం 1900 జనవరిలో ముగిసింది.

అయితే, రష్యాలో ఉండగా చట్టబద్ధంగా రాజకీయ కార్యకలాపాలు సాధ్యం కాదని నిర్ణయించుకొని లెనిన్ రష్యాను విడిచి జర్మనీలోని మ్యూనిక్ నగరాన్ని చేరుకున్నారు. ఈ ప్రవాస ప్రస్థాన క్రమంలో యూరోప్‌లోని అనేక నగరాలలో జీవించారు. తన తాత్విక గురువు ప్లెకనోవ్, సహచరుడు మార్టోవ్‌లతో కలిసి 'ఇస్క్రా' (నిప్పురవ్వ) అనే పత్రికను స్థాపించారు. ఒక ప్రచార సాధనంగా, పార్టీ నిర్మాణానికి కేంద్ర బిందువుగా పత్రికల పాత్రను గుర్తించిన లెనిన్ అటు తర్వాత అనేక పత్రికల స్థాపన, నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. అలాగే, ఆ యా పత్రికలలో పుంఖాను పుంఖాలుగా వ్యాసాలు రాశారు. అలాగే, తన అన్న అలెగ్జాండర్ మరణం అనంతరం ఆయన ఆశయాన్ని స్వీకరించి, తీవ్రవాద దాడుల ద్వారా ఆ ఆశయాన్ని సాధించలేమని గుర్తించి కార్మిక రాజ్య లక్ష్యసాధనకు ఏకైక మార్గంగా సంఘటిత పడ్డ కార్మిక జనాళి తాలూకు నిర్మాణానికి పూనుకున్నారు.

ప్రవాసంలో ఉంటూనే పత్రికలూ, రష్యాలోని పార్టీ నిర్మాణాల ద్వారా కార్మికవర్గంలోనూ, విస్తృత ప్రజానీకంలోనూ సోషలిస్ట్ భావజాల వ్యాప్తికి లెనిన్ కృషి చేశారు. ఈ క్రమంలోనే, మార్క్సిజం పట్ల, దాని సజీవ నిర్వచనం పట్ల వామపక్షవాదులలో ఉన్న అనేక తప్పుడు ధోరణులపై ఆయన నిరంతర పోరాటం చేశారు. మార్క్సిజం అనేది పోరాట కరదీపిక అనీ... అది కరుడుగట్టిన పిడివాదం కాదనీ ఆయన నిరంతరం బోధించారు. పార్టీలో అంతర్గత పోరాట క్రమంలో మెన్షివిక్ బృందంతో తెగదెంపులు చేసుకొని 1903లో 'బోల్షివిక్' పార్టీని ఏర్పరచారు.

అనంతరం 1905లో, రష్యా – జపాన్ యుద్ధంలో ఓటమి పాలైన రష్యాలో విప్లవ పోరాటం చెలరేగింది. దేశవ్యాప్త కార్మికుల సమ్మెలు, ఆర్థిక డిమాండ్ల స్థాయిని దాటి రాజకీయ పోరాటాలుగా మారాయి. అయితే, ఈ విప్లవాన్ని జార్ చక్రవర్తులు అణచివేయగలిగారు. కానీ, అంతిమంగా తమ ప్రజానీకానికి పాక్షిక ప్రజాతంత్ర హక్కులను ఇవ్వక చక్రవర్తికి తప్పలేదు. దీనిలో భాగంగానే పార్లమెంటరీ వేదికగా 'డ్యూమా' ఏర్పడింది. అలాగే, 1903లో మెన్షివిక్, బోల్షివిక్ పార్టీలుగా చీలిపోయిన సోషలిస్ట్ డెమోక్రాట్లు ఈ విప్లవ వైఫల్యం పట్ల ప్రతిస్పందించిన తీరూ... వారు దాని నుంచి తీసుకున్న పాఠాలు కూడా పూర్తిగా భిన్నమైనవి. ఈ విప్లవ



నేడు లెనిన్ శత వర్ధంతి

వైఫల్యానంతరం మెన్షివిక్‌లు మరింత ఆర్థికవాదం, సంస్కరణవాద దిశగా మరలారు. కాగా, ఈ విప్లవ పరాజయం కార్మిక వర్గం మరింత మిలిటెంట్ పోరాటాలకు మరలవలసిన అవసరాన్ని చెబుతోందని లెనిన్ నేతృత్వంలోని బోల్షివిక్‌లు నిర్ధారించుకున్నారు.

1914లో మొదలైన మొదటి ప్రపంచ యుద్ధం ఆరంభానికి ముందరే యూరప్‌లోని వివిధ దేశాల కమ్యూనిస్టులు యుద్ధం గనుక వస్తే, అది సామ్రాజ్యవాద దేశాలు, ప్రపంచంలోని మార్కెట్లను పంచుకొనేందుకు కొట్లాడుకొనేదిగానే ఉంటుంది గనుక ఆ యుద్ధాన్ని వ్యతిరేకించాలనీ... తమ తమ దేశాల సైనికులకు ఈ యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చేందుకు వారు తమ తమ దేశాల పెట్టుబడిదారుల పైకి తమ తుపాకులను తిప్పేలా పిలుపునివ్వాలనీ నిర్ణయించారు. అయితే, తీరా యుద్ధం మొదలయ్యాక అనేక దేశాల పార్టీలు జాతీయత, దేశభక్తి పేరిట తమ తమ దేశాల ప్రభుత్వాలను సమర్థించుకోసాగాయి. ఈ నేపథ్యంలో, ఒక్క లెనిన్ మాత్రమే సూత్రబద్ధ వైఖరి తీసుకొని ఈ యుద్ధంలో రష్యా ప్రవేశానికి వ్యతిరేకంగా నిలబడ్డారు. ఈ యుద్ధంలో రష్యా సైనికులు, కార్మికులు తమ ఆయుధాలను స్వదేశీ పెట్టుబడిదారులపైకి తిప్పాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదులు తమ తమ స్వప్రయోజనాల కోసం, మార్కెట్లను పంచుకోవడం కోసం కొట్లాడుకొనే ఈ యుద్ధంలో వివిధ దేశాల పేద కార్మికులూ, సైనికులూ పరస్పరం చంపుకోవడం కూడనిదని ఆయన ఉద్ఘోషించారు. కాగా, కడకు 1917 నాటికి ఈ యుద్ధ క్రమంలో తీవ్ర ప్రాణ నష్టానికి, కడగండ్లకు గురైన రష్యా సైనికులు, కార్మికులు యుద్ధం పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేయసాగారు. అలాగే, కాస్తంత సొంత భూమి కోసం తపన పడుతోన్న రష్యా రైతాంగం కూడా ఈ అసంతృప్తిలో భాగస్వామి అయ్యింది. దీని పర్యవసానమే 1917 ఫిబ్రవరి విప్లవం. అయితే, ఈ విప్లవ క్రమంలో అధికారంలోకి వచ్చిన మెన్షివిక్‌లు తదితరులు మెజారిటీ రష్యా ప్రజానీకం ఆకాంక్ష అయిన యుద్ధం నుంచి వైదొలగాలన్న దానిని గౌరవించలేదు. వారు ఆ యుద్ధంలో కొనసాగారు.

ఈ దశలోనే, స్విట్జర్లాండ్ నుంచి సీల్ వేసిన రైలు పెట్టెలో జర్మనీ గుండా రష్యాలో అడుగిడిన వ్లాదిమిర్ లెనిన్... 'కార్మికులకు రొట్టె, రైతుకు భూమి, సైనికుడికి శాంతి' నినాదంతో మరో విప్లవం దిశగా సాగాల్సిన అవసరాన్ని '1917 ఏప్రిల్ థీసిస్' ద్వారా రష్యా ప్రజల ముందు ఉంచారు. దీనితో అభద్రతకూ... ఆగ్రహానికి లోనైన మెన్షివిక్ ప్రభుత్వం లెనిన్‌ను అరెస్ట్ చేసేందుకు నిర్ణయించింది. పర్యవసానంగా మరికొద్ది కాలం పాటు రష్యా సరిహద్దులోని ఫిన్లాండ్‌లో ఒక కార్మికుడి ఇంట అజ్ఞాతంగా గడిపిన లెనిన్, అనంతరం అక్టోబర్ నాటికి విప్లవానికి బోల్షివిక్ పార్టీని సమాయత్తం చేశారు. ఈ మొత్తం క్రమంలో పార్టీలో అంతర్గతంగా కూడా వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. మొత్తంగా, 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ఆరంభం నుంచీ... 1917 అక్టోబర్ వరకూ ఆయన దాదాపు ఒంటరిగానే విప్లవ చోదక శక్తిగా... ప్రపంచ పీడిత జనాళి పథ నిర్దేశకుడిగా ముందు నడిచారు.

అక్టోబర్ విప్లవానంతరం, సోవియట్ సోషలిస్ట్ రాజ్యాన్ని కూల్చివేసేందుకు దాడి చేసిన పద్నాలుగు పెట్టుబడిదారీ దేశాల సైన్యాలనూ, వైట్‌గార్డుల రూపంలో అంతర్గత శత్రువులనూ తిప్పి కొట్టడంలోనూ... జర్మనీతో బ్రెస్ట్‌లిటోవ్స్క్ సంధి చేసుకోవడం వంటి విషయాలలో ట్రాట్‌స్కీ వంటి వారి అతివాద పోకడలను అదుపులో పెట్టడం లోనూ లెనిన్ పాత్ర అద్వితీయం. ఈ క్రమంలో ఆయన పైన జరిగిన తుపాకీ కాల్పుల హత్యాయత్నం, తీవ్రమైన పని ఒత్తిడి వంటివి ఆయన ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బ తీశాయి. 1917 విప్లవానంతరం 1922 వరకూ రష్యాలో అంతర్యుద్ధం జరిగింది.

1921లో ఆరోగ్య సమస్యలు బయటపడడం మొదలైన తర్వాత 1924 జనవరి 21 వరకు ఆయన స్థితి దిగజారుతూనే ఉంది. అయినా, చివరి క్షణం వరకూ లెనిన్ విప్లవాన్ని కంటికి రెప్పలా కాపాడుకొనేందుకు పెనుగులాడుతూనే ఉన్నారు. పక్షవాతంతో మంచం పట్టినా పట్టువిడవని దీక్షతో చివరి క్షణం వరకూ విప్లవ పురోగతి కోసం ఆయన తపన పడ్డారు. తాను ముందు ఊహించినట్లుగా రష్యా విప్లవాన్ని అనుసరించి జర్మనీ వంటి అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో విప్లవాలు జరగకపోవడంతో నాడు ప్రపంచ విప్లవ కేంద్రబిందువు, తూర్పు దిశగా కదిలిందని ఆయన సూత్రీకరించారు. పర్యవసానంగా చైనాలో విప్లవం జరిగే అవకాశాన్ని కూడా ఆయన ప్రతిపాదించారు.

పెట్టుబడిదారులు మార్క్సిజానికి కాలం చెల్లిపోయిందంటూ చేస్తున్న అసత్య ప్రచారాల ద్వారా మార్క్స్, లెనిన్‌లను పలచన చేయనారంభించారు. అయితే, అంతిమంగా ఈ మధ్యనే ప్రపంచ ప్రఖ్యాత పెట్టుబడిదారీ పత్రిక 'ఫైనాన్షియల్ టైమ్స్' నేటి యుగంలో లెనిన్ లేవనెత్తిన ప్రశ్నలకు ఇంకా సమకాలీనత ఉందంటూ వ్యాఖ్యానించడం వాస్తవాలకు అద్దం పడుతోంది. అయితే, అదే పత్రిక లెనిన్ లేవనెత్తిన ప్రశ్నలకు ఆయనే ఇచ్చిన జవాబు మాత్రం సరైనది కాదంటూ సన్నాయి నొక్కులు నొక్కడం ఆ పత్రిక తాలూకు అనివార్య అగత్యం. మూడు దశాబ్దాల క్రితం రచయిత అదృష్ట దీపక్ లెనిన్ గురించి చెప్పిన ఈ మాటలు నేడు మరింత వాస్తవం: 'అతీత గత అవస్థలను ఎరుగని అఖండ కాలం పేరు లెనిన్, హృదయ స్పందన వీనుల సోకే ప్రతీ ప్రదేశం పేరు లెనిన్...'

వ్యాసకర్త సామాజిక, ఆర్థిక రంగాల విశ్లేషకులు
మొబైల్: 98661 79615

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** శు.ఏకాదశి రా.9.12 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** రోహిణి తె.5.28 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి మృగశిర, **వర్జ్యం:** రా.9.33 నుండి 11.05 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.19 నుండి 5.07 వరకు, **అమృతఘడియలు:** ప.2.31 నుండి 4.03 వరకు; **రాహుకాలం:** సా.4.30 నుండి 6.00 వరకు, **యమగండం:** ప.12.00 నుండి 1.30 వరకు, **సూర్యోదయం:** 6.39, **సూర్యాస్తమయం:** 5.44.



2028 వరకు ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌గా 'టాటా గ్రూప్'

ప్రపంచ వ్యాప్త క్రికెట్ అభిమానుల్ని చూరగొన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను భారత దిగ్గజ సంస్థ 'టాటా' గ్రూప్ పొడిగించుకుంది. ఐదేళ్ల కాలానికి రూ.2500 కోట్ల భారీ మొత్తంతో కొత్తగా ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో ఈ సీజన్ నుంచి 2028 వరకు మళ్లీ టాటా ఐపీఎల్‌గా అలరించనుంది. టాటా సంస్థ గత రెండేళ్లుగా ఐపీఎల్‌తో కొనసాగుతోంది. 2022, 2023 సీజన్లలో టైటిల్ స్పాన్సర్‌గా ఉంది. తాజా ఒప్పందం విలువ ఐపీఎల్ టైటిల్ హక్కుల చరిత్రలోనే అత్యధిక మొత్తమని బీసీసీఐ తెలిపింది.



హైదరాబాద్ ఎఫ్‌సీపై శ్రీనిధి డెక్కన్ గెలుపు

జాతీయ క్లబ్ జట్ల మధ్య జరుగుతున్న కళింగ సూపర్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి డెక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) విజయంతో ముగించింది. భువనేశ్వర్‌లో జరిగిన గ్రూప్ 'ఎ' చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సీ 4–1తో హైదరాబాద్ ఎఫ్‌సీ జట్టుపై నెగ్గింది. శ్రీనిధి డెక్కన్ తరఫున సిసొకో, ఫిలో, లాల్‌రొమావియా, లూయిస్ ఒక్కో గోల్ చేశారు. హైదరాబాద్ జట్టుకు మకాన్ ఏకైక గోల్ అందించాడు.

యువ భారత్ బోణీ

- తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 84 పరుగులతో విజయం
- ఆదర్శ్, ఉదయ్ అర్ధ సెంచరీలు



బ్లూమ్‌ఫొంటెన్ (దక్షిణాఫ్రికా): డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు అండర్–19 వన్డే ప్రపంచకప్‌లో శుభారంభం చేసింది. మాజీ విజేత బంగ్లాదేశ్‌తో శనివారం జరిగిన గ్రూప్ 'ఎ' తొలి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 84 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 251 పరుగులు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఆదర్శ్ సింగ్ (76; 6 ఫోర్లు), కెప్టెన్ ఉదయ్ (64; 4 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేశారు. హైదరాబాద్ క్రికెటర్ అరవెల్లి అవినాశ్ రావు (17 బంతుల్లో 23; 1 ఫోర్, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. బంగ్లాదేశ్ బౌలర్ మారుఫ్ 43 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. 252 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 45.5 ఓవర్లలో 167 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. భారత బౌలర్లలో సౌమీ పాండే (4/24), ముషీర్ ఖాన్ (2/35) రాణించారు. గురువారం జరిగే తదుపరి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో భారత్ తలపడుతుంది. శనివారం జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ ఏడు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై, పాకిస్తాన్ 181 పరుగుల తేడాతో అఫ్గానిస్తాన్‌పై విజయం సాధించాయి. నేడు జరిగే మ్యాచ్‌ల్లో శ్రీలంకతో జింబాబ్వే; నేపాల్‌తో న్యూజిలాండ్ ఆడతాయి.

విడిపోయిన సానియా-షోయబ్

- చాలా రోజులుగా దూరం దూరం
- షోయబ్ మూడో పెళ్లితో బహిర్గతమైన విషయం

కరాచీ/న్యూఢిల్లీ: భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్‌ల 14 ఏళ్ల వివాహ బంధానికి విడాకుల కార్డు పడింది. ఇది జరిగి చాన్నాళ్లే అయినా... సోషల్ మీడియాలో వార్త చక్కర్లు కొడుతున్నా... ఇరు వర్గాల నుంచి అధికారికంగా 'అవును... కాదు' అనే మాట రాలేదు! ఎలాంటి స్పష్టత లేదు. కానీ షోయబ్ ముచ్చటగా మూడోసారి ఓ ఇంటివాడు కావడంతోనే ఇద్దరి వైవాహిక బంధం ముక్కలైనట్లు అధికారికంగా... ఆలస్యంగా తెలిసింది. పాకిస్తాన్ నటి సనా జావేద్‌ను పెళ్లి చేసుకున్న షోయబ్ తన 'ఎక్స్' (ట్విటర్) ఖాతాలో ఫొటోల్ని పంచుకున్నాడు. 41 ఏళ్ల ఈ పాక్ క్రికెటర్‌కు ఇది మూడో పెళ్లి. హైదరాబాదీ అమ్మాయి అయేషా సిద్ధిఖీకు తలాక్ ఇచ్చాకే సానియా మీర్జాను 2010 ఏప్రిల్ 12న హైదరాబాద్ వేదికగా షోయబ్ మాలిక్ రెండో వివాహం చేసుకున్నాడు. నటి సనా జావేద్‌కిమో ఇది రెండో పెళ్లి. ఆమె 2020లో పాకిస్తాన్ సినీ గాయకుడు, రచయిత ఉమైర్ జైస్వాల్‌ను వివాహమాడింది. అయితే వీరిద్దరి బంధం 2023లో ముగిసింది. తాజాగా సోషల్ మీడియా 'ఎక్స్'లో షోయబ్ మాలిక్–సనా జావేద్‌ల పెళ్లి ఫోటోలు వైరల్ కావడంతోనే బయటి ప్రపంచానికి సానియా–షోయబ్‌ల పెళ్లి పెటాకులైనట్లు తెలిసింది. అంతవరకు గుసగుసలే వినిపించేవి! ఇక ఈ విషయాన్ని టెన్నిస్ స్టార్ కుటుంబ వర్గాలు ధ్రువీకరించక తప్పలేదు. 'అవును... వాళ్లిద్దరు విడిపోయారు. ఇది 'తలాక్' కాదు... 'ఖులా' ప్రకారం వారి బంధం రద్దయింది. ఇంతకుమించి చెప్పడానికి మా దగ్గరేమీ లేదు' అని కుటుంబ వర్గాలు తెలిపాయి. గత ఏడాది అక్టోబర్‌లో తనయుడు ఇజ్‌హాన్ ఐదో పుట్టిన రోజు వేడుకలకు షోయబ్ హాజరయ్యాడు. అయితే ఈ వేడుకల ఫొటోలను షోయబ్, సానియా వేర్వేరుగా తమ సోషల్ మీడియా అకౌంట్లలో పంచుకున్నారు.





అప్పుడు నిశ్చితార్థం... ఇప్పుడు వివాహం!

37 ఏళ్ల సానియాకు తన ప్రొఫెషనల్ కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదురైనట్లే వ్యక్తిగత జీవితంలోనూ ఎదురయ్యాయి. ముందుగా కుటుంబ మిత్రులైన సొహ్రాబ్‌తో సానియాకు నిశ్చితార్థం కూడా ఘనంగానే జరిగింది. కానీ కొన్ని నెలల వ్యవధిలోనే పెళ్లిదాకా రాకుండానే ఆ బంధం ముగిసింది. అనంతరం పాకిస్తానీ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్‌ను వివాహమాడింది. వీరికి ఐదేళ్ల కుమారుడు ఇజ్‌హాన్ ఉన్నాడు. ప్రస్తుతం తల్లి సానియా దగ్గరే ఇజ్‌హాన్ పెరుగుతున్నాడు. తన 20 ఏళ్ల అంతర్జాతీయ టెన్నిస్ కెరీర్‌లో సానియా మొత్తం 43 డబుల్స్ టైటిళ్లు సాధించింది. ఇందులో మూడు మహిళల డబుల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్స్, మూడు మిక్స్‌డ్ డబుల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ ఉన్నాయి.

ఇది తలాక్ కాదు... ఖులా!

సరిగ్గా 14 ఏళ్ల క్రితం 2010 ఏప్రిల్ 12న టెన్నిస్ స్టార్ సానియా, పాకిస్తాన్ క్రికెట్ స్టార్ షోయబ్ మాలిక్ వివాహం అంగరంగ వైభవంగా హైదరాబాద్‌లోని ఓ స్టార్ హోటల్‌లో జరిగింది. ఈ బంధం 12 ఏళ్ల పాటు 2022 వరకు సజావుగానే సాగింది. ఇరువురు తమ కెరీర్‌ను కొనసాగిస్తూనే దుబాయ్‌లో కాపురం పెట్టారు. అన్యోన్యంగా సాగిన వీరి కాపురం రెండేళ్ల క్రితం బీటలు వారింది. కెరీర్‌కు రిటైర్మెంట్ పలికి వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయిస్తున్న సమయంలో పొరపొచ్చాలు రావడంతో సానియా మీర్జా నుంచే విడాకుల ప్రతిపాదన వచ్చింది. ఇస్లాం చట్ట ప్రకారం దీన్ని 'ఖులా' అంటారు. వివాహ బంధం నుంచి భార్య ఏకపక్షంగా విడిపోవాలనుకుంటే 'ఖులా'తో రద్దు చేసుకోవచ్చు. దీనికి భర్త నుంచి భరణం, ఇతరత్రా లాంఛనాలు పూర్తి చేయాల్సిన అవసరం ఉండదు. తలాక్ అనేది భర్త రద్దు చేసుకునే విడాకుల ప్రక్రియ. కొంతకాలంగా ఇద్దరు ఎడమొహం పెడమొహంగా ఉండటంతో 2022లోనే వివాహరద్దు తంతు వివాదాస్పదం కాకుండా జరిగిపోయిందని సమాచారం.

భారత షూటర్లకు మరో రెండు ఒలింపిక్ బెర్త్‌లు


రైజా


అనంత్

కువైట్ సిటీ: పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత షూటర్ల సంఖ్య 19కు చేరుకుంది. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయింగ్ షాట్‌గన్ టోర్నమెంట్‌లో మహిళల స్కీట్ విభాగంలో రైజా ధిల్లాన్... పురుషుల స్కీట్ విభాగంలో అనంత్ జీత్ సింగ్ నరూకా రజత పతకాలు సాధించారు. తద్వారా ఈ రెండు కేటగిరీల్లో భారత్‌కు రెండు ఒలింపిక్ బెర్త్‌లను ఖరారు చేశారు. ఫైనల్స్‌లో 19 ఏళ్ల రైజా 52 పాయింట్లు స్కోరు చేయగా... అనంత్ 56 పాయింట్లు సాధించాడు. ఈ రెండు బెర్త్‌లతో ఈసారి భారత షూటర్లు ఒలింపిక్స్‌లో అన్ని మెడల్ ఈవెంట్స్‌కు అర్హత సాధించడం జరిగింది.

ఎట్టకేలకు టైటాన్స్ గెలుపు

సాక్షి, హైదరాబాద్: ఈ సీజన్ ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ ఎట్టకేలకు రెండో విజయాన్ని సాధించి సొంత ప్రేక్షకుల్ని మురిపించింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ 49–32 స్కోరుతో యూపీ యోధాస్‌పై విజయం సాధించింది. కెప్టెన్ పవన్ సెహ్రావత్ (16 పాయింట్లు), ఓంకార్ (10) రాణించారు. అంతకుముందు జరిగిన తొలిపోరులో దబంగ్ ఢిల్లీ 39–33తో యు ముంబాపై నెగ్గింది.

స్వియాటెక్‌కు షాక్

- మూడో రౌండ్‌లోనే ఓడిన ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్
- చెక్ రిపబ్లిక్ టీనేజర్ నొస్కోవా సంచలన విజయం


స్వియాటెక్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో శనివారం పెను సంచలనం నమోదైంది. ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ ఇగా స్వియాటెక్ (పోలాండ్) మూడో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన 19 ఏళ్ల లిండా నొస్కోవా తన కెరీర్‌లోనే గొప్ప ప్రదర్శన చేసి నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ విజేత స్వియాటెక్‌ను బోల్తా కొట్టించింది. 2 గంటల 20 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 50వ ర్యాంకర్ నొస్కోవా 3–6, 6–3, 6–4తో స్వియాటెక్‌ను ఓడించి తన కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తొలి రౌండ్‌లో 2020 చాంపియన్ సోఫియా కెనిన్ (అమెరికా)పై, రెండో రౌండ్‌లో 2022 రన్నరప్ డానియెలా కొలిన్స్ (అమెరికా)పై గెలిచిన స్వియాటెక్‌కు ఈ మ్యాచ్‌లో నొస్కోవా నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. 10 ఏస్‌లు సంధించిన నొస్కోవా 35 విన్నర్స్ కొట్టి స్వియాటెక్ సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. ఇతర మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో మాజీ చాంపియన్ అజరెంకా (బెలారస్) 6–1, 7–5తో 11వ సీడ్ ఒస్టాపెంకో (లాత్వియా)పై, 12వ సీడ్ కిన్‌వెన్ జెంగ్ (చైనా) 6–4, 2–6, 7–6 (10/8)తో యఫాన్ వాంగ్ (చైనా)పై, 19వ సీడ్ స్వితోలినా (ఉక్రెయిన్) 6–2, 6–3తో గొలుబిక్ (స్విట్జర్లాండ్)పై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకున్నారు.

పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ అల్కరాజ్ (స్పెయిన్), మూడో సీడ్ మెద్వెదెవ్ (రష్యా), ఆరో సీడ్ జ్వెరెవ్ (జర్మనీ) ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. జున్‌చెన్ షాంగ్ (చైనా)తో జరిగిన మ్యాచ్‌లో అల్కరాజ్ తొలి రెండు సెట్‌లు గెలిచాక మూడో సెట్‌లో షాంగ్ గాయంతో వైదొలిగాడు. మెద్వెదెవ్ 6–3, 6–4, 6–3తో ఫెలిక్స్ (కెనడా)పై, జ్వెరెవ్ 6–2, 7–6 (7/4), 6–2తో మిచెల్‌సన్ (అమెరికా)పై గెలిచారు. 11వ సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే) 4–6, 7–6 (9/7), 4–6, 3–6తో కామెరాన్ నోరీ (బ్రిటన్) చేతిలో... 13వ సీడ్ దిమిత్రోవ్ (బల్గేరియా) 7–6 (7/3), 4–6, 2–6, 6–7 (6/8)తో నునో బోర్జెస్ (పోర్చుగల్) చేతిలో ఓడిపోయారు. పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో శ్రీరామ్ బాలాజీ (భారత్)–విక్టర్ (రొమేనియా) జోడీ 3–6, 3–6తో అరెవాలో (ఎల్‌సాల్వడార్)–పావిచ్ (క్రొయేషియా) జంట చేతిలో ఓటమి చవిచూసింది.

ఆంధ్ర జట్టుకు ఆధిక్యం

దిబ్రూగఢ్: అస్సాం జట్టుతో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర జట్టు 175 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఓవర్‌నైట్ స్కోరు 43/0తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన అస్సాం జట్టు 60.1 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌటైంది. ఆంధ్ర బౌలర్లు లలిత్ మోహన్ (3/27), గొలమరు మనీశ్ (3/21), నితీశ్ కుమార్ రెడ్డి (2/32) అస్సాం జట్టును కట్టడి చేశారు. 28 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం పొంది రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు ఆట ముగిసే సమయానికి 42 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 147 పరుగులు చేసింది. హనుమ విహారి (48 బ్యాటింగ్; 4 ఫోర్లు, 1 సిక్స్), రికీ భుయ్ (52 బ్యాటింగ్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నారు.

ట్యాన్... ట్యాన్

రంజాన్‌కు పెద్దోడు.. చిన్నోడు...


● టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్

రంజాన్‌కు థియేటర్స్‌కు వస్తున్నారు 'బడే మియా చోటే మియా' (పెద్దోడు.. చిన్నోడు). అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటిస్తున్న యాక్షన్ ఫిల్మ్ 'బడే మియా చోటే మియా'. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, సోనాక్షీ సిన్హా, మానుషీ చిల్లర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హిందీలో 'సుల్తాన్', 'టైగర్ జిందా హై' వంటి హిట్ సినిమాలను తీసిన దర్శకుడు అలీ అబ్బాస్ జాఫర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. స్కాట్లాండ్, యూఎస్, ఇండియా, లండన్ వంటి లొకేషన్స్‌లో కొంత భాగం చిత్రీకరణ జరిగింది. కాగా ఈ చిత్రం టీజర్‌ను ఈ నెల 24న విడుదల చేయనున్నట్లు, ఈ ఏడాది రంజాన్ సందర్భంగా సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించి, కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'ప్రపంచం అంతం అవుతుందన్నప్పుడు మా హీరోలు మాత్రం రైజ్ అవుతుంటారు' అనే క్యాప్షన్‌ని ఈ పోస్టర్‌కు జత చేశారు.

విజయ్‌కి జోడీ ఎవరు?

రణ్‌బీర్ కపూర్ 'యానిమల్' చిత్రంలోని జోయా పాత్రతో తెలుగు ప్రేక్షకులకూ దగ్గరయ్యారు హీరోయిన్ త్రిప్తి దిమ్రి. ఇప్పుడు ఈ బ్యూటీ టాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమైందని ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ స్పై థ్రిల్లర్ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మించనున్నారు. కాగా ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు ముందు శ్రీలీలను తీసుకున్నారు. కొన్ని కారణాలతో శ్రీలీల ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో, ఈ స్థానంలో రష్మికా మందన్నా హీరోయిన్‌గా నటిస్తారనే టాక్ వినిపించింది. తాజాగా త్రిప్తి దిమ్రి, రుక్మిణీ వసంత్‌ల పేర్లు తెరపైకి వచ్చాయి. మరి.. ఈ ఇద్దర్లో ఎవరు విజయ్ దేవరకొండతో జోడీ కడతారు? లేక మరో హీరోయిన్ ఎవరైనా ఈ అవకాశాన్ని దక్కించుకుంటారా? అనేది చూడాలి. ఈ సినిమా షూటింగ్‌ను మార్చిలో ప్రారంభించాలనుకుంటున్నారు. సో.. రెండు నెలల్లో కథానాయిక విషయంలో క్లారిటీ వచ్చేస్తుంది.



● రుక్మిణి వసంత్
● త్రిప్తి దిమ్రి

బ్లాక్ మేజిక్

కథ బొగ్గు గనుల్లో జరుగుతోంది.. అక్కడ పనిచేసేవాళ్లు ఎలా కనిపిస్తారు? ఫుల్ డార్క్‌గా.. కథ బంగారు గనుల్లో జరుగుతోంది.. కానీ తవ్వేవాళ్లు బంగారంలా మెరిసిపోరు.. కమలిపోయిన చర్మంతో ఉంటారు. ఇక మత్స్యకారులో... వాళ్లూ అంతే.. స్కిన్ ట్యాన్ అయిపోతుంది. ఇప్పుడు కొందరు హీరోలు ఇలా ఫుల్ బ్లాక్‌గా, ట్యాన్ అయిన స్కిన్‌తో కనిపిస్తున్నారు. పాత్రలకు తగ్గట్టు బ్లాక్ మేకప్ వేసుకుని, సిల్వర్ స్క్రీన్‌పై మేజిక్ చేయడానికి రెడీ అయ్యారు. ఆ హీరోలు చేస్తున్న చిత్రాల గురించి తెలుసుకుందాం.


● ప్రభాస్

● 'కటౌట్ చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి డూడ్' అంటూ 'మిర్చి' సినిమాలో ప్రభాస్ ఓ డైలాగ్ చెబుతారు. నిజమే.. ఆయన కటౌట్ చూస్తే అలానే అనిపిస్తుంది. 'బాహుబలి' సినిమా నుంచి వరుస పాన్ ఇండియా సినిమాలు చేస్తూ అభిమానులను అలరిస్తున్నారాయన. ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'సలార్: పార్ట్ 1– సీజ్‌ఫైర్' డిసెంబరు 22న విడుదలై హిట్‌గా నిలిచింది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో బొగ్గు గనుల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా బ్యాక్‌డ్రాప్ అంతా బ్లాక్‌గా ఉంటుంది. బొగ్గు గనుల్లో మెకానిక్ దేవ పాత్రలో ప్రభాస్ లుక్ కూడా బ్లాక్ షేడ్‌లో ఉంటుంది. రెండో భాగంలోనూ ప్రభాస్ ట్యాన్ లుక్‌లో కనిపిస్తారని ప్రత్యేకించి చెప్పక్కర్లేదు..


● నాగచైతన్య


● హ్యాండ్‌సమ్‌గా, పక్కింటి కుర్రాడిలా కనిపించే నాగచైతన్య 'తండేల్' సినిమా కోసం పక్కా మాస్ అవతారంలోకి మారిపోయారు. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో 'బన్నీ' వాసు నిర్మిస్తున్నారు. శ్రీకాకుళం మత్స్యకారుల జీవితం ఆధారంగా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో మత్స్యకారుని పాత్రలో నటిస్తున్నారు నాగచైతన్య. 2018లో జరిగిన వాస్తవ ఘటనలతో తెరకెక్కుతోంది.

● ప్రయోగాలు చేసే హీరోల్లో సూర్య ఒకరు. కమల్‌హాసన్ గత బ్లాక్ బస్టర్ మూవీ 'విక్రమ్' (2022)లో రోలెక్స్ పాత్రలో ట్యాన్ లుక్‌లో కనిపించారు సూర్య. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా క్లైమాక్స్‌లో ఈ పాత్ర వస్తుంది. రెండో భాగంలోనూ ఉంటుంది. సెకండ్ పార్ట్ చిత్రీకరణ ఇంకా ఆరంభం కాలేదు. అలాగే విడుదలకు సిద్ధమవుతున్న 'కంగువా' చిత్రంలో కొన్ని సన్నివేశాల్లో హీరో సూర్య ట్యాన్ లుక్‌లో కనిపిస్తారు.


● సూర్య

31లో కొత్తగా...

హీరో ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌ల క్రేజీ కాంబినేషన్‌లో 'ఎన్టీఆర్ 31' (వర్కింగ్ టైటిల్) సినిమా ప్రకటన వచ్చిన విషయం తెలిసిందే. ఈ కాంబినేషన్‌లో సినిమా అనగానే ఎలా ఉంటుందో? అనే ఆసక్తి ఇటు చిత్ర వర్గాల్లో అటు సినిమా లవర్స్‌లో నెలకొంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ లుక్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పూర్తి నలుపు రంగు మేకప్‌లో కనిపించారు. ప్రశాంత్ నీల్ గత చిత్రాలు 'కేజీఎఫ్, కేజీఎఫ్ 2, సలార్'ల తరహాలో ఎన్టీఆర్ 31 బ్లాక్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందని టాక్. ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర' సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు ఎన్టీఆర్. ఈ సినిమా మొదటి భాగం ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న 'ఎన్టీఆర్ 31' షూటింగ్ ఈ ఏడాదిలోనే ప్రారంభం కానుంది. మైత్రీ మూవీ మేకర్స్, నందమూరి తారక రామారావు ఆర్ట్స్ పతాకాలపై ఈ సినిమా రూపొందనుంది. ''ఎన్టీఆర్ ఇప్పటివరకు చేయని పాత్ర, కథతో 'ఎన్టీఆర్ 31' సినిమా చేయబోతున్నాను. ఇందులో మునుపెన్నడూ చూడని విధంగా ఎన్టీఆర్ కనిపిస్తారు'' అంటూ ప్రశాంత్ నీల్ ఆ మధ్య చెప్పిన సంగతి తెలిసిందే.


● ఎన్టీఆర్

గోల్డ్ ఫీల్డ్స్‌లో తంగలాన్

పాత్ర ఏదైనా అందులో పరకాయ ప్రవేశం చేస్తుంటారు విక్రమ్. దర్శకుడి విజన్ 100 శాతం అయితే విక్రమ్ 200 శాతం న్యాయం చేస్తారనడం అతిశయోక్తి కాదు. ఇప్పటికే ఎన్నో ప్రయోగాత్మక పాత్రల్లో నటించిన విక్రమ్ 'తంగలాన్' కోసం గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. పా. రంజిత్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 19వ శతాబ్దం బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ డ్రామాగా రూపొందింది. బ్రిటిష్ పరిపాలన కాలంలో కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ వద్ద ఆక్రమణదారులకు ఎదురెళ్లి పోరాడిన ఓ ఆదివాసి తెగ నేపథ్యంలో ఈ చిత్రకథ ఉంటుందట. ఇందులో విక్రమ్ ఆ తెగ నాయకుడిగా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన విక్రమ్ ఫస్ట్ లుక్ పూర్తి స్థాయి నలుపులో ఎంతో వైవిధ్యంగా ఉంది. మాళవికా మోహనన్, పార్వతి తిరువోతు, పశుపతి ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ సినిమాని తొలుత సంక్రాంతికి, ఆ తర్వాత రిపబ్లిక్ డే సందర్భంగా ఈ నెల 26న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఏప్రిల్‌లో రిలీజ్ చేయనున్నట్లు ఇటీవల పేర్కొన్నారు.


● విక్రమ్

భ్రమయుగంలో...

దాదాపు 50 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించారు మమ్ముట్టి. అయితే ఇప్పటివరకూ పోషించనటువంటి సరికొత్త పాత్రని 'భ్రమయుగం' సినిమాలో పోషిస్తున్నారాయన. రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో మమ్ముట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'భ్రమయుగం'. హారర్ థ్రిల్లర్ జోనర్‌లో కేరళలోని కొన్ని వందల ఏళ్ల క్రితం నాటి వాస్తవ ఘటనలతో ఈ చిత్రం రూపొందుతోంది. అక్కడి చీకటి యుగాల నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో మమ్ముట్టి పాత్ర పూర్తి నలుపు రంగులో ఉంటుంది. ఇటీవల విడుదలైన 'భ్రమయుగం' మలయాళ టీజర్ పూర్తిగా బ్లాక్ అండ్ వైట్‌లో ఉంది. ఆద్యంతం ఉత్కంఠతో సాగిన టీజర్‌లో సరికొత్త లుక్‌లో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు మమ్ముట్టి. రామచంద్ర చక్రవర్తి నిర్మిస్తున్న ఈ సినిమా మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.


● మమ్ముట్టి

గొర్రెల కాపరి

పృథ్వీరాజ్ సుకుమారన్ హ్యాండ్‌సమ్‌గా ఉంటారు. తన నటనతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన తొలిసారి 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమా కోసం పూర్తి స్థాయిలో నల్లటి మనిషిగా మారిపోయారు. బెన్యామిన్ రాసిన 'గోట్ డేస్' అనే నవల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ బ్లెస్సీ. హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలా పాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి సౌదీ అరేబియాకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథ ఆధారంగా వాస్తవ ఘటనలతో ఈ సినిమా రూపొందుతోంది. గొర్రెల కాపరి నజీబ్ పాత్రలో నటిస్తున్నారు పృథ్వీరాజ్. గుబురు గడ్డం, పొడవైన జుట్టుతో నలుపు రంగులో ఉన్న పృథ్వీరాజ్ లుక్ ఇటీవల విడుదలైంది. ఈ పాత్ర కోసం ఆయన బరువు తగ్గారు. పూర్తి స్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా మాదేనంటూ చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమా మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఏప్రిల్ 10న విడుదల కానుంది.


● పృథ్వీరాజ్